RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :134 శనివారం , ఆగుష్టు 30, 2025, పేజీలు -20 వెల :5/-

## లంబాడీ, సుగాలీ, బంజారాలు ఎస్టీలు కాదు

2లో

వారిని జాబితా నుంచి తొలగించాలని పిటీషన్

విచారణ చేపట్టిన సుప్రీం...కేంద్ర, రాష్ట్రాలకు నోటీసులు

## సుప్రీం జడ్జిలుగా జస్టిస్ అరాధే, జస్టిస్ పంచోలీలు

నూతన జడ్జిలతో ప్రమాణం చేయించిన చీఫ్ జస్టిస్



## రామసేతుపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసు

న్యూఢిల్లీ: రామసేతు ను జాతీయ వారసత్వ స్మారక చిహ్నం గా గుర్తించాలని కోరుతూ కేంద్ర మాజీ మంత్రి సుబ్రహ్మణ్య స్వామి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు కేంద్రానికి నోటీసులు జారీ చేసింది.



## తీరనున్న యూరియా కష్టాలు

ఫలించిన రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్29: యూరియా కోసం ఎదురు చూస్తోన్న రైతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు శుభవార్త చెప్పారు. యూరియా సరఫరా కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలిస్తున్నాయని.. ఇందులో భాగంగానే వచ్చే రెండు రోజుల్లో గద్వాల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లికి 21,325 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని తెలిపారు. 2025, సెప్టెంబర్ మొదటి వారంలోగా గంగవరం, దామ్ర, కరాయికల్ పోర్టుల నుంచి మరో 29,700 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని చెప్పారు. పోర్టుల నుంచి ఆదిలాబాద్, జడ్చర్ల, గద్వాల, వరంగల్, మిర్యాలగూడ, పందిళ్లపల్లి, సనత్ నగర్, గజ్వేల్ ప్రాంతాలకు యూరియా చేరుకుంటుందని.. అక్కడి నుంచి డిమాండ్ పరంగా జిల్లాలకు పంపిణీ చేస్తామని తెలిపారు.

గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షం కురిసిన విషయం తెలిసిందే. ఈ వర్షానికి రాష్ట్రంలోని చాలా జిల్లాలో తీవ్రంగా పంట దెబ్బతిన్నది. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రంలోగా పంట నష్టంపై సమగ్ర నివేదిక అందించాలని అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. బృందాలుగా ఏర్పడి జిల్లాలలో పర్యటించి, పంట నష్టం వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు వరద ప్రభావిత జిల్లా కలెక్టర్లతోమంత్రి తుమ్మల మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ఒత్తిడి వల్ల కేంద్ర ప్రభుత్వం యూరియాను సరఫరా చేసిందని పేర్కొన్నారు. యూరియా కొరతతో కొంతమంది రాజకీయలు చేశారని మండిపడ్డారు. యూరియాను త్వరలోనే అన్ని జిల్లాలకు సరఫరా చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా సాయంత్రం వరదల పంట నష్టంపై సమావేశం నిర్వహిస్తారని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.





## జిఎస్టీ రేట్ రేషనలైజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం

- రాష్ట్రాలు బలపడితేనే..దేశం పటిష్టంగా ఉంటుంది
- జిఎస్టీ నష్టాలకు కేంద్రమే ప్రత్యామ్నాయం చూడాలి

-తెలంగాణ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క డిమాండ్

న్యూఢిల్లీ,ఆగస్ట్29:రేట్ రేషనలైజేషన్ పేరుతో రాష్ట్రాలకు రెవెన్యూ తగ్గే ప్రమాదం ఉందని డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఫెడరల్ స్ఫూర్తితో కేంద్రం వ్యవహరించాలని అన్నారు. ఢిల్లీలో జరిగిన సమావేశంలో జిఎస్టి రేషనలైజేషన్ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు బాగేంటేనే.. దేశం బాగుంటుందని తెలియజేశారు. రేషనలైజేషన్ ను ఆహ్వానిస్తూనే రాష్ట్రాలకు జరిగే నష్టానికి..పరిహారం చెల్లించే మార్గాలను కేంద్రం ఆలోచించాలని కోరారు. సెప్టెంబర్ 3న మరోసారి ఢిల్లీలో 8 రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, జిఎస్టి కౌన్సిల్ సమావేశంలో తమ డిమాండ్లు లేవనెత్తాలని కేంద్రం నిర్ణయం తీసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు. జీఎస్టీ సంస్కరణలతో తెలంగాణ రాష్ట్రానికి రూ. 7వేల కోట్లు- నష్టం వస్తుందని అంచనా ఉన్నట్లు- మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దిల్లీలో జరిగిన 'జీఎస్టీ సంస్కరణలపై ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రాల సమావేశం'లో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ తరపున భట్టి విక్రమార్క హాజరుకాగా.. తమిళనాడు, కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఝార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరయ్యారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే నష్టానికి పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా మంత్రులు డిమాండ్ చేశారు. కొత్త జీఎస్టీ ప్రతిపాదనలతో మొత్తంగా రూ. 2లక్షల కోట్ల వరకు నష్టం వాటిల్లుతుందని అంచనా వేశారు. జీఎస్టీ కౌన్సిల్ భేటీలో తమ ప్రతిపాదనలు సమర్పిస్తామని చెప్పారు.

## మూసీనదికి పెరిగిన వరద

మంచిరేవ్ల వద్ద బ్రిడ్జిపై నుంచి ప్రవాహం

ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు మూసివేత

హైదరాబాద్,ఆగస్ట్29 : ఎగువ నుంచి జంట జలాశయాలకు భారీగా వరద వస్తున్నది. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలు పూర్తిస్థాయిలో నిండటంతో జలమండలి అధికారులు ఉస్మాన్‌సాగర్ 8 గేట్లు ఎత్తారు. మూసీ నదిలో వరద ఉధృతి పెరగడంతో మంచిరేవుల బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహిస్తున్నది. ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ.. నార్సింగి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు మూసివేసారు. - మిగతా2లో





## నేటినుంచి అసెంబ్లీ సమావేశాలు

స్వతంత్ర ఎమ్మెల్యేగా హాజరవుతున్నా: రాజాసింగ్

హైదరాబాద్,ఆగస్ట్29 : బిజెపికి రాజీనామా చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు తాను స్వతంత్ర ఎమ్మెల్యేగా హాజరవుతానని గోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ స్పష్టం చేశారు. - మిగతా2లో

## సిఎంను కలిసిన ఓవైసీ బ్రదర్స్

హైదరాబాద్,ఆగస్ట్29 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఓవైసీ,మర్కజీ మిలాద్ జులూస్ కమిటీ- సభ్యులు శుక్రవారం ఆయన నివాసంలో కలిశారు. మిలాదున్ నబీ సందర్భంగా పురాతన మసీదులు, దర్గాలను అలంకరించాలని, ఉచిత్ విద్యుత్ సరఫరా చేయాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 14 న రాష్ట్ర వ్యాప్తంగా ప్రదర్శనలకు అనుమతి ఇవ్వాలని కమిటీ సభ్యులు కోరారు.



## సిఎంను కలిసిన సందీప్ రెడ్డి వంగా

పదిలక్షల చెక్కు విరాళంగా అందచేత

హైదరాబాద్,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ):టాలీవుడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా రూ. 10 లక్షల విరాళాన్ని సీఎం సహాయనిధికి అందించారు. ఈ సందర్భంగా తన సొంత బ్యానర్ భద్రకాళి ప్రొడక్షన్స్ తరపున నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా, సందీప్ రెడ్డి వంగా పదిలక్షల చెక్కును సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. శనివారం జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి చెక్కుని అందించారు సందీప్ రెడ్డి వంగా. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా ఎడతెరుపు లేని భారీ వర్షాల కారణంగా ఎంతోమంది నష్టపోయారు.

## కాళేశ్వరం నివేదికలో చర్చకురావాలి

బీర్ల ఐలయ్య

హైదరాబాద్,ఆగస్ట్29 : కాళేశ్వరం కమిటి నివేదికను అసెంబ్లీలో పెడతామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. మాజీ సిఎం కెసిఆర్ అసెంబ్లీకి రావాలని, కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆరోపణలకు కెసిఆర్ సమాధానం చెప్పుకోవాలని అన్నారు. 2

## కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాం

అనుమతి కోరుతూ స్పీకర్‌కు

బిఆర్ఎస్ వినతిపత్రం 2

## హైదరాబాద్‌లో నిమజ్జన సందడి

ట్యాంక్‌బండ్‌పై ఆంక్షలు అమలు

హైదరాబాద్,ఆగస్ట్29 : హైదరాబాద్ మహానగరంలో గణేష్ నిమజ్జనాలు ప్రారంభం అయ్యాయి. శుక్రవారం ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో వినాయక నిమజ్జనాలు ప్రారంభమయ్యాయి. గణేష్ నిమజ్జనాల సందర్భంగా శుక్రవారం నుంచి సెప్టెంబర్ 5 వరకు ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాలను బట్టి ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా పీవీఎన్ఆర్ మార్గ్‌లలో మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి.ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు- చేశారు. సికింద్రాబాద్ నుంచి వచ్చే వాహనాలను కవాడిగూడ మీదుగా దారి మళ్లించారు. ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ స్టేడియం దగ్గర నిమజ్జనాల కోసం క్రేన్లను ఏర్పాటు చేశారు. - మిగతా2లో



జిల్లాలో వరదల్లో కృషి చేసిన సహాయక బృందాలు

## 775 మందిని కాపాడిన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ టీమ్‌లు

నిజామాబాద్,ఆగస్ట్29 : భారీ వర్షాలతో పలుచోట్ల చిక్కుకు పోయిన వారిని రెండు ఎన్డీఆర్ఎఫ్, ఆరు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కాపాడాయి. జిల్లాలో 14 ఆపరేషన్లు నిర్వహించి 775 మందిని కాపాడాయి. రాజంపేట మండల కేంద్రానికి చెందిన ఇప్పకాయల వినయ్‌కుమార్(28) ఇంటి గోడ కూలి మృతిచెందారు. అతను గుండారంపల్లె దవాఖానాలో వైద్యుడిగా పని చేస్తున్నారు. తన ఇంట్లోకి నీళ్లు రావడంతో.. రంధ్రం చేస్తుండగా గోడకూలి పైన పడటంతో అక్కడికక్కడే మృతిచెందారు. బీబీపేట జనగామ గ్రామానికి చెందిన కప్పెర రాజిరెడ్డి(60) బుధవారం సాయంత్రం ఎడ్లకట్టవాగులో గల్లంతయ్యారు. గురువారం ఆయన - మిగతా2లో



## హైడ్రాను అభినందించిన హైకోర్టు



హైదరాబాద్, ఆగస్టు 28 : పర్యావరణహితమైన నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్న హైడ్రాను హైకోర్టు గురువారం అభినందించింది. రహదారులపై రాకపోకలకు ఆటంకంగా నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించే విషయంలో హైడ్రా అవసరముందంటూ జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం వ్యాఖ్యానించింది. రోడ్డు ఆక్రమణపై రాంనగర్ మణెమ్మ వీధి రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ గతంలో జీహెచ్‌ఎంసీకి ఫిర్యాదు చేసింది. - మిగతా2లో

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మూసీనదికి పెరిగిన వరద

-మొదటిపేజీ తరువాయి

మూసీ నదిలో వరద ఉధృతి పెరగడంతో మంచిరేవుల బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహిస్తున్నది. అప్రమత్తమైన అధికారులు నార్సింగి వద్ద ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డును మూసివేశారు. సర్వీస్ రోడ్డు ఎంట్రీ-, ఎగ్జిట్‌ను మూసివేడంతో మంచిరేవుల-నార్సింగి మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో వాహనదారులు ఇతర మార్గాల ద్వారా వెళ్లాలని అధికారులు సూచించారు. ఉస్మాన్‌సాగర్ జలాశయానికి 900 క్యూసెక్కుల వరద వస్తున్నది. దీంతో ఎనిమిది గేట్లు- ఎత్తి 4,096 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఉస్మాన్‌సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1790 అడుగులు. ప్రస్తుతం 1789.45 అడుగుల వద్ద ఉన్నది. అదేవిధంగా హిమాయత్‌సాగర్ జలాశయానికి 800 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండటంతో 3 గేట్లు- ఎత్తి 2,300 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1763.50 అడుగులు. కాగా, ప్రస్తుతం 1762 అడుగులు నీటిమట్టం ఉన్నది.

# కాళేశ్వరం నివేదికలో చర్చకురావాలి: బీర్ల ఐలయ్య

హైదరాబాద్,ఆగస్ట్29 : కాళేశ్వరం కమిటీ నివేదికను అసెంబ్లీలో పెడతామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. మాజీ సిఎం కెసిఆర్ అసెంబ్లీకి రావాలని, కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆరోపణలకు కెసిఆర్ సమాధానం చెప్పుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఐలయ్య మీడియాతో మాట్లాడుతూ..కెసిఆర్ సభలో మాట్లాడతానంటే తమ సమయం కూడా ఇస్తామని, బిసి రిజర్వేషన్ల పెంపు కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలియజేశారు. మంచి పాలన అందిస్తున్నందుకు మమ్మల్ని తిడతారా? అని ఐలయ్య ప్రశ్నించారు.

## కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాం

హైదరాబాద్,ఆగస్ట్29 : అసెంబ్లీలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. నేటి నుంచి ప్రారంభమయ్యే శాసనసభ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్‌పాయింట్ ద్వారా వివరించే అవకాశాన్ని బీఆర్ఎస్ఎల్పీకి కల్పించాలని స్పీకర్‌కు వినతిపత్రం సమర్పించారు. స్పీకర్‌ను కలిసిన వారిలో అసెంబ్లీలో బీఆర్ఎస్ విప్ కేపీ వివేకానంద, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయ కార్యదర్శి ఎం రమేష్ కుమార్ రెడ్డి ఉన్నారు.

## జిల్లాలో వరదల్లో కృషి చేసిన సహాయక బృందాలు

-మొదటిపేజీ తరువాయి

మృతదేహాన్ని ఎన్‌డీఆర్ఎఫ్ బృందం వెలికితీశారు. దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామంలోని ఎడ్లకట్ట వాగులో ఓ వ్యక్తి గల్లంతయ్యారు. ఇదే వాగులో కారులో వెళ్తున్న తండ్రీకొడుకులు వరదలో చిక్కుకున్నారు. వారిని కాపాడటానికి ప్రయత్నిస్తుండగా మధ్యలోనే కొట్టుకుపోయారు. కొద్దిదూరం వెళ్లాక చెట్టును పట్టుకుని ప్రాణాలతో బయటపడ్డారు. జిల్లావ్యాప్తంగా 50కి పైగా పశువులు మృత్యువాతపడ్డాయి. కుండపోత వర్షాలతో నిర్మల్, ఆదిలాబాద్ జిల్లా కేంద్రాల్లోని పలు కాలనీలు ముంపునకు గురయ్యాయి. శ్రీరామసాగర్, స్వర్ణ ప్రాజెక్టుల నుంచి ఒకేసారి వరద నీరు దిగువకు వదలటంతో నిర్మల్ పట్టణంలోని జీఎన్ఆర్ కాలనీ, ఇందిరానగర్, బోయవాడ, నటరాజ్‌నగర్, భాగ్యనగర్, ప్రియదర్శినీ నగర్, శాంతినగర్ కాలనీల్లోకి భారీగా వరద వచ్చి చేరింది. ప్రధాన వాణిజ్య ప్రాంతమైన శివాజీచౌక్‌లో భారీగా నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలను పోలీసులు దారిమళ్లించారు.

# హైడ్రాను అభినందించిన హైకోర్టు

-మొదటిపేజీ తరువాయి

జీహెచ్ఎంసీ ..హైడ్రా సహకారాన్ని కోరడంతో జమిస్తాన్‌పూర్ రాంనగర్ క్రాస్‌రోడ్ వద్ద రోడ్డును ఆక్రమించి నిర్మించిన వాణిజ్య సముదాయాన్ని తొలగించింది. దీంతో రాంనగర్ ప్రధాన రహదారికి వెళ్లేందుకు ఆటంకం తొలిగిపోయింది. దీనిపై ఆ వాణిజ్య సముదాయం నిర్మాణదారు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణ సందర్భంగానే రహదారులపై ఆక్రమణలు తొలగించే విషయంలో హైడ్రా సేవలు అవసరమని ధర్మాసనం పేర్కొంది. ప్రజాప్రయోజనాలకు లోబడే ప్రైవేటు ప్రయోజనాలు ఉండాలని స్పష్టం చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

# కమిషన్ చెల్లింపులో నిర్లక్ష్యం

-1నుంచి ఆందోలన చేస్తామన్న రేషన్ డీలర్లు

హైదరాబాద్,ఆగస్ట్29 : రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లకు రావలసిన కమిషన్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రేషన్ డీలర్ల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఉచిత బియ్యం పథకాన్ని విజయవంతం చేసినట్లు- గొప్పలు చెప్పకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం డీలర్ల కమిషన్ డబ్బులు ఇవ్వడంతో తీవ్ర జాప్యం చేస్తోందని రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు ఆరోపించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని రేషన్ షాప్‌ల బంద్ నిర్వహిస్తున్నట్లు-, సెప్టెంబర్ 4వ తేదీన అసెంబ్లీ ముట్టడిస్తామని ఆయన గురువారం సివిల్ స్లపై భవన్ వద్ద ఆయన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు నెలల నుంచి డి రేషన్ డీలర్లకు కమిషన్ డబ్బులు, రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న గన్ని బ్యాగ్స్ డబ్బులు రావడంలేదన్నారు. దీంతో రేషన్ డీలర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆగస్టు 31వ తేదీ వరకు రేషన్ డీలర్లకు కమిషన్ డబ్బులు విడుదల చేయకుంటే సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి రేషన్ షాపులు మూసివేసి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు చేస్తామన్నారు. రెండో తేదీన ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా, మూడో తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. చివరకు సెప్టెంబర్ నాల్గొవ తేదీన రాష్ట్రంలోని రేషన్ డీలర్లతో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు, కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వంగరి నాగరాజు, మల్లికార్జున్ గౌడ్, వైకుంఠం, అజిజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీ, సుగాలీ, బంజారాలు ఎస్టీలు కాదు

న్యూఢిల్లీ,ఆగస్ట్29 : లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలోనుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు కాగా, దీనిపై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. కేంద్రం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చటంపై గతంలో తెలంగాణ హైకోర్టులో తెల్లం వెంకట్రావు పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ తెల్లం వెంకట్రావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.లంబాడీ, సుగాలీ, బంజారాలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మెరుగైన స్థానంలో ఉన్నారని పిటీషన్‌లో తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. వారిని ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల కోయ సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. శుక్రవారం జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు ధర్మాసనం కేంద్రం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఎస్టీ జాబితా నుంచి వారిని తొలగించాలని కోరుతూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, మాజీ ఎంపీ సోయం బాపురావు, మరికొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ల తరపున సుప్రీం కోర్టులో సీనియర్ అడ్వకేట్ అల్లంకి రమేష్ పిటిషన్ దాఖలు చేశారు. బంజారా, లంబాడాలు, సుగాళీలు గిరిజనులు కారని, 1976 వరకు ఉమ్మడి ఏపీలోని తెలంగాణ జిల్లాల్లో వారిని ఎస్టీలుగా పరిగణించలేదని, ఇతర రాష్ట్రాల నుంచి వారు తెలంగాణకు వచ్చి, అప్పటి నుంచి గిరిజనుల హక్కులను కొల్లగొడుతున్నారని పిటిషనర్లు తమ పిటిషన్ లో పేర్కొన్నారు. వాస్తవానికి మొదట బంజారా, లంబాడా, సుగాళీలు బిసి జాబితాలో ఉన్నారని కోర్టులో వేసిన పిటిషన్ లో తెలిపారు. పిటిషన్ విచారణ జరిపిన సుప్రీంకోర్టు జస్టిస్ జే కే మహేశ్వరి, జస్టిస్ బిష్ణోయ్ ధర్మాసనం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీ-సులు జారీ చేసింది. పూర్తి వివరాలతో రిజైండర్ దాఖలు చెయ్యాలని ఆదేశాలు జారీ చేసింది.

# సుప్రీం జడ్జిలుగా జస్టిస్ అరాధే, జస్టిస్ పంచోలీలు

న్యూఢిల్లీ,ఆగస్ట్29 : జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీలు సుప్రీంకోర్టు జడ్జీలుగా ప్రమాణస్వీకారం చేశారు. భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ శుక్రవారం వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఇద్దరు కొత్త జడ్జీల నియామకంతో కోర్టులో పూర్తి స్థాయి జడ్జీల సంఖ్య తిరిగి 34కి చేరుకుంది. 2025 నవంబర్ 23న సిజెఐ బి.ఆర్.గవాయ్ పదవీవిరమణ చేసే వరకు సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ విధులు నిర్వహించనుంది. అయితే జస్టిస్ పంచోలీని సుప్రీంకోర్టుకు ఎంపిక చేస్తూ కొలిజీయం తీసుకున్న నిర్ణయంపై ఆసభ్యుల్లో ఒకరైన జస్టిస్ బి.వి.నాగరత్న భిన్నాభిప్రాయం వ్యక్తం చేశారు. భారత హైకోర్టు జడ్జీల సీనియారిటీ- జాబితాలో జస్టిస్ పంచోలి 57వ స్థానంలో ఉన్నారని, ఆయనకంటే సీనియర్లుగా ఉన్న పలువురు ప్రతిభావంతులైన జడ్జీలు ఉన్నారని జస్టిస్ నాగరత్న పేర్కొన్నారు. జస్టిస్ పంచోలికి పదోన్నతి కల్పించాలన్న నిర్ణయం జ్యుడీషియల్ నిర్వహణకు ప్రతికూలంగా ఉందని, ఇది సుప్రీంకోర్టు కొలీజియం విశ్వసనీయతను ప్రమాదంలో పడేస్తుందని అన్నారు. 4:1 మెజారిటీ-తో కొలీజియం ఆగస్ట్ 25న జస్టిస్ అరాధేతో పాటు- జస్టిస్ పంచోలిని సిఫారసు చేసింది. సుప్రీంకోర్టుకు వారి నియామకాన్ని 48 గంటల్లోనే, ఆగస్ట్ 27న ప్రకటించారు. జస్టిస్ పంచోలీ 1968, మే 28న అహ్మదాబాద్‌లో జన్మించారు. 2016 జూన్‌లో గుజరాత్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2023 జులైలో ఆయన పాట్నా హైకోర్టుకు బదిలీ కాగా 2025 జులై 21న పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. జస్టిస్ అరాధే 1964లో జన్మించారు. 2009 డిసెంబర్‌లో మధ్యప్రదేశ్ అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2011 ఫిబ్రవరిలో హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2016లో జమ్మూకాశ్మీర్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2018లో మే నుండి ఆగస్ట్ వరకు మూడు నెలల పాటు- దాని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. జస్టిస్ అరాధే కర్ణాటక హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2022 అక్టోబర్ వరకు దాని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. 2023 జులైలో తెలంగాణ ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు అనంతరం 2025 జనవరి 21న బాంబే హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల జాబితాలో జస్టిస్ అరాధే మూడవ స్థానంలో ఉన్నారు. జస్టిస్ పంచోలి 19వ స్థానంలో ఉన్నారు.

# రామసేతుపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసు

న్యూఢిల్లీ: రామసేతు ను జాతీయ వారసత్వ స్మారక చిహ్నం గా గుర్తించాలని కోరుతూ కేంద్ర మాజీ మంత్రి సుబ్రహ్మణ్య స్వామి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. దీనిపై నాలుగు వారాల్లోగా స్పందన తెలియజేయాలని న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం ఆదేశించింది.రామసేతుకు సకాలంలో జాతీయ స్మారక చిహ్నం హెూదా కల్పించాలని కోరుతూ తన రిప్రజెంటేషన్ 2023 నుంచి ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉందని, మేలో మరోసారి కోరినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని స్వామి తన పిటిషన్‌లో తెలిపారు. రామసేతును దుర్వినియోగం చేయడం, రూపుమార్చకుండా పరిరక్షించాల్సి బాధ్యత ప్రభుత్వానికి ఉందని స్వామి తరపున హాజరైన న్యాయవాది విభా మఖిజా అన్నారు. రామసేత ప్రదేశం పలువురు నమ్మకాలతో ముడిపడి ఉందని వాదించారు. పురాతన కట్టడాలు, ఆర్కియాలజికల్ సైట్స్ అండ్ రిమైన్స్ యాక్ట్ 1958 ప్రకారం రామసేతను నేషనల్ మాన్యుమెంట్‌గా ప్రకటించాలని తాను దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రభుత్వ సమాధానం కోరుతూ 2023లో కోర్టు ఆదేశాలిచ్చిందని స్వామి కోర్టు దృష్టికి తెచ్చారు. ఆ తర్వాత తాను 2023, 2025లో ప్రభుత్వానికి రెండు రిప్రజెంటేషన్లు పంపినప్పటికీ ఈ అంశం విచారణకు రాలేదని చెప్పారు. సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియాను ఈ పిటిషన్‌లో చేర్చాలని కోరారు. తద్వారా రామసేతుకు సకాలంలో జాతీయ స్మారక చిహ్నం హెూదా కల్పించాలని కోర్టుకు విన్నవించారు.

# నేటినుంచి అసెంబ్లీ సమావేశాలు

-మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీ సమావేశాలకు తాను స్వతంత్ర ఎమ్మెల్యేగా హాజరవుతానని గోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ స్పష్టం చేశారు. తాను ప్రస్తుతం ఇండిపెండెంట్ ఎమ్మెల్యేనని ఆయన తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో మాట్లాడుతూ.. ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా తనకు ఇప్పుడు స్వేచ్ఛ ఎక్కువ ఉందన్నారు. ఒకప్పుడు అసెంబ్లీలో ఏం మాట్లాడాలన్నా పార్టీ అగ్రనాయకత్వం నుంచి ఆదేశాలు రావాల్సి ఉండేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసే సమయం వరకు సభలో మాట్లాడే అవకాశాన్ని పార్టీ ఇచ్చేది కాదని పేర్కొన్నారు. కానీ సభలో తనకు మాట్లాడే అవకాశం ఇస్తే వివిధ అంశాలు లేవనెత్తుతానన్నారు. తనలాగే బీజేపీలో చాలా మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. దీనికి తాజా ఉదాహరణ చేవెళ్ల ఎంపీ వ్యవహారమేనని తెలిపారు. వారిలాగే చాలా మంది పదవులు పోతాయని పార్టీలో జరుగుతున్న ఇబ్బందులపై నోరు విప్పడం లేదన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్నా.. వాటిని కొంతమంది సర్వనాశనం చేశారంటూ బీజేపీలోని పలువురు నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఇప్పటివరకూ ఢిల్లీలోని బీజేపీ నేతల నుంచి తనకు ఎలాంటి ఆదేశాలు రాలేదన్నారు. ఒకవేళ వస్తే ఇక్కడ నెలకున్న ఇబ్బందులను వారికి వివరించిన తర్వాతే మళ్లీ ఆ పార్టీలోకి వెళ్తానని స్పష్టం చేశారు. లేకుంటే చచ్చినా.. మళ్లీ ఆ పార్టీలోకి వెళ్లనని ఆయన కరాకండిగా చెప్పారు. ఇక పార్టీలోని పలువురు ఎంపీలు తమ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఒక్క ఎమ్మెల్యేను సైతం గెలిపించలేకపోయారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు, బీసీ బిల్లులపై అసెంబ్లీ సమావేశాలు అనేది కేవలం ప్రజల నుంచి దృష్టి మరల్చడానికి మాత్రమేనని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల నుంచి ముస్లింలను తీసేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంశాన్ని దమ్ముంటే సీబీఐకి అప్పచాలంటూ రేవంత్ సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సవాల్ విసిరారు.

# హైదరాబాద్‌లో నిమజ్జన సందడి

-మొదటి పేజీ తరువాయి: నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జన ఊరేగింపునకు సీసీ కెమెరాలు, డ్రోన్లు, కోడ్ స్కిక్కర్లతో పర్యవేక్షిస్తున్నారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా శుక్రవారం నుంచి హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు- పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు సెప్టెంబర్ 5వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 3:00 గంటల నుంచి అర్ధరాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని వెల్లడించారు. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ఎ÷-లాజా, పీవీఎన్ఆర్ మార్గ్ వద్ద వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు- చేశామన్నారు. ఈ నేపథ్యంలో సెయిలింగ్ క్లబ్ జంక్షన్, వీవీ విగ్రహం, తెలుగు తల్లి జంక్షన్, డీబీఆర్ మిల్స్, కవాడిగూడ ఎక్స్ రోడ్డు, నల్లగుట్ట బ్రిడ్జ్, బుద్ధ భవన్ వద్ద ట్రాఫిక్‌ను మళ్లిస్తామని వివరించారు. అలాగే అప్పర్ ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డు మార్గాల్లో అవసరాన్ని బట్టి ఆంక్షలు అమలు చేస్తామన్నారు. లిబర్టీ, ఖైరతాబాద్, సికింద్రాబాద్, పంజాగుట్ట వైపు వచ్చే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు కీలక సూచన చేశారు. అలాగే కవాడిగూడ, బేగంపేట్, మినిస్టర్ రోడ్, తెలుగు తల్లిలపై ఓవర్ మీదుగా ట్రాఫిక్ మళ్లిస్తామని చెప్పారు. వినాయక చవితి సందర్భంగా పండగను దేశవ్యాప్తంగా ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈ మేరకు హైదరాబాద్ నగరవ్యాప్తంగా ప్రతి గల్లీలో భారీగా వినాయకుని విగ్రహాలు ఏర్పాటు- చేశారు. ఈ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం నేటి నుంచి ప్రారంభం కానుంది. ఇవి సెప్టెంబర్ 5వ తేదీతో ముగియనున్నాయి. అందుకోసం ప్రభుత్వం ఏర్పాట్లు- చేసింది. ఇక ఈ నిమజ్జనం నేపథ్యంలో నగరంలో పోలీసులు భద్రతతోపాటు- నిఘాను పటిష్టం చేశారు. ఈ నిమజ్జనానికి తరలివచ్చే ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు- చేశారు.

# జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్

-పోలీసుల చొరవతో మెల్లగా కదిలిన వాహనాలు

-కిలోమీటర్ల మేర నిలిచి పోయిన వేలాది వాహనాలు

కామారెడ్డి,ఆగస్ట్29 : భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లాలోని 44వ నంబరు జాతీయ రహదారి పై భారీగా ట్రాఫిక్ జామ్ శుక్రవారం కూడా కొనసాగింది. పోలీసులు రంగంలోకి దిగి వాహనాలు మెల్లగా కదిలేలా చర్యలు చేపట్టారు. రోడ్డు కోతకు గురికావడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న వాహనాలు నెమ్మదిగా కదిలాయి. సుమారు గంటకు పైగా ఈ పరిస్థితి నెలకొంది. సదాశివనగర్ మండలం నుంచి భిక్కనూర్ టోల్‌గేట్ వరకు సుమారు 15 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. బుధవారం, గురువారం కురిసిన వర్షాలకు టెక్రియాల్, సారంపల్లి వద్ద బ్రిడ్జి కోతకు గురైంది. మరోచోట రోడ్డు కొట్టుకుపోయింది. ఈ నేపథ్యంలోనే బుధవారం నుంచి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. గురువారం రాత్రి కూడా వాహనాలు పెద్దఎత్తున నిలిచిపోవడంతో పరిస్థితిని ఎస్పీ రాజేశ్ చంద్ర పర్యవేక్షించారు. ట్రాఫిక్ జామ్ సమస్యలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. త్వరగా రహదారులకు మరమ్మతులు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలావుంటే కామారెడ్డి జిల్లాను భారీ వర్షం కకావికలం చేసింది. దీనినుంచ ఇప్పట్లో తేరుకునేలా లేదు. కామారెడ్డి పట్టణంతోపాటు రాజంపేట, భిక్కనూరు, దోమకొండ మండలాల్లో జనజీవనం స్తంభించింది. రాజంపేట మండలంలోని ఆర్గొండ గ్రామంలో 24 గంటల్లో అత్యధికంగా 44 సెం.మీ. వర్షపాతం నమోదైంది. మరికొన్ని మండలాల్లో 20 సెం.మీ. మేర వర్షం కురిసింది. కామారెడ్డి పట్టణంలోని పెద్దచెరువు అలుగు ఉధృతంగా ప్రవహించడంతో హైదరాబాద్‌కు వెళ్లే మార్గంలోని పైవంతెన మీది నుంచి నీరు ప్రవహించింది. సిరిసిల్ల మార్గంతోపాటు- నిజాంసాగర్ మార్గంలోనూ రోడ్లు ధ్వంసమవడంతో పట్టణానికి మూడు వైపులా రాకపోకలకు ఆటంకం కలిగింది. పెద్దచెరువు అలుగుతో కిందనున్న జీఆర్ కాలనీలో ఇళ్లలోకి నీళ్లు చేరాయి. పదుల సంఖ్యలో కార్లు, ద్విచక్రవాహనాలు కొట్టుకుపోయాయి. భిక్కనూరు- తలమడ్ల స్టేషన్ల మధ్యలో రామేశ్వరపల్లి గ్రామశివారులో వరద ఉధృతికి రైల్వేకట్ట తెగింది. రైల్వేట్రాక్ కింద కంకర, మట్టి కొట్టుకుపోయాయి. దీంతో నిజామాబాద్-హైదరాబాద్ మార్గంలో రైళ్లు నిలిచాయి. జాతీయ రహదారి 44పై భిక్కనూరు టోల్‌గేట్ వద్ద ఎడ్లకట్ట వాగు ప్రవాహం చేరడంతో పాక్షికంగా రోడ్డు దెబ్బతింది. భిక్కనూరు వద్ద రహదారిపై 20 కి.మీ.కు పైగా వాహనాలు గంటల తరబడి నిలిచాయి. అధికారులు వారికి ఆహారంతోపాటు- తాగునీరు సమకూర్చారు. కామారెడ్డి మండలం క్యాసంపల్లి వద్ద నిజామాబాద్ వెళ్లే మార్గంలో గురువారం జాతీయ రహదారి కుంగిపోయింది. టేక్రియాల్ వద్ద పెద్దచెరువు ప్రవాహంతో ఒకవైపు మొత్తం జాతీయ రహదారి కుంగింది. జిల్లావ్యాప్తంగా 130 రోడ్లు ధ్వంసమయ్యాయి. నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం హొన్నాజీపేట, వాడి గ్రామాల్లో చెరువు కట్టలు తెగడంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం గ్రామ ప్రజలను వరద నీరు చుట్టు-ముట్టింది. రెంజల్ మండలంలోని కందకుర్తి గోదావరి ఒడ్డున ఉన్న ఆశ్రమంలోకి నీరు చేరడంతో సాధువుల్ని, పశువుల్ని రక్షించేందుకు రెస్క్యూ సిబ్బంది శ్రమిస్తున్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# చేనులు చెరువులా యే... రైతుల బతుకు బారమాయే







-దిక్కుతోచని స్థితిలో రైతన్నలు
-పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితి.
-పలు గ్రామాల రైతుల ఆవేదన.

సంగారెడ్డి ఆగస్టు 29, (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి జిల్లాలో రైతుల పరిస్థితి దిక్కుతోచని స్థితిలో మారింది అప్పు చెప్పు చేసి తమకున్నంత కాస్త భూమిలో వరి, లేదా పత్తి పంటలు సాగు చేసినప్పటికీ జూన్ జూలై మాసాల్లో వర్షాలు లేక వర్షాల కోసం ఎన్నో పూజలు చేసినప్పటికీ అయినా సకాలంలో వర్షాలు పడలేవు అప్పట్లో సాగు చేసిన పంటలు రెండు ముఖం పట్టాయి, దీనితో రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు. జూలై చివరి మాసం నుండి నేటి వరకు భారీ వర్షాలు కురవడంతో షేర్లు చెరువుల వినిపిస్తున్న పొలాలు సముద్రంలో కనిపిస్తున్నాయి ఏమిటని అడుగుతే చెప్పే నాధుడే లేరు రైతుల పరిస్థితి ఏమిటంటే పంట చేతికచే సమయానికి వర్షాలు పడడంతో ప్రాజెక్టులన్ని నిండుకుండలా మారడమే కాకుండా చిన్నచిన్న కుంటలు కూడా నిండి గండ్లు పడి కొట్టుకపోయిన పరిస్థితులు పంట పొలాల పని. వ్యవసాయానికి చెరువులన్నీ నిండిన ప్రస్తుతం ఉన్న పరిస్థితులు భారీ వర్షాలు కురవడంతో తమ పంట పొలాలు పూర్తిగా నీటిలో మునిగిపోయి దీంతో తమకు తీవ్ర నష్టం వాటిలిందని పలు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. నీట మునిగిన పంటకు ప్రభుత్వం గుర్తించి తమకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు. లేనియెడల పంటల సాగు కోసం వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తెచ్చి పంటలు సాగు చేశామని తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో నన్ను భయం రైతుల్లో నెలకొంది. కావున రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల ప్రత్యేక సదా వహించి పంటలు నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని పలు గ్రామాల రైతుల కోరుతున్నారు. "ప్రభుత్వ అధికారులు మాత్రం సంగారెడ్డి జిల్లాలో గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా సంగారెడ్డి జిల్లాలో సుమారు 3.257 ఎకరాల పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ముఖ్యంగా పత్తి, మొక్కజొన్న, పెసర, మినుము, మరి పంటలు ఎక్కువగా దెబ్బతిన్నాయని అధికారులు తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలో క్షేత్రస్థాయిలో పరిశీలించి ఈ నష్టాల వివరాలను ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం నష్టాలకు కట్టుబడి ఉంది కాబట్టి రైతులను ఆదుకునే స్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయి గనుక పంట నష్టపరిహారాన్ని అందించేందుకు వీలుంటుందని పంట నష్ట పరిహారం నివేదిక త్వరలో క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టాలను వివరిస్తామని ఆ యొక్క నష్టాల వివరాలు నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని పేర్కొన్నారు. ఇక రైతుల పరిస్థితి ఏమిటంటే ఎవరి పేర్లను రాస్తారు అనేది చాలామందిలో అనుమానం వ్యక్తం అవుతుంది. పాలనలో జరుగుతున్నటువంటి అవకతవకలను బట్టి ఏ రైతుకు ఎలాంటి భరోసా లేకుండా పోయిందని రైతులు దిగులు చెందుతున్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం వచ్చేలా చూడాలని ప్రభుత్వానికి ప్రజలు కోరుచున్నారు.

## సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ

-ఆగస్టు 30 లోపు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల పై అభ్యంతరాలు అందించాలి
-గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి ఆగష్టు 29 ( తెలంగాణ పత్రిక )

సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా అప్ డేట్ చేయడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని 263 గ్రామ పంచాయతీల పరిధిలోని 2432 వార్డులలో 4,04,209 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ఆగస్టు 28న విడుదల చేయడం



జరిగిందన్నారు.జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఈ జాబితా పరిశీలించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 30 లోపు తెలియజేయాలని , ఆగస్టు 31 లోపు వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. ప్రతి మండలం పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు 2432 డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ఎంపీడీవో ఆగస్టు 28న తయారు చేశారని, వీటిపై అభ్యంతరాలను ఆగస్టు 30 లోపు ఎంపిడిఓ కార్యాలయంలోఅందించాలన్నారు. సెప్టెంబర్ 2న తుది పోలింగ్ కేంద్రాల జాబితా తయారు చేయడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి వల్లనే పార్టీలో చేరుతున్నమ్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఆగష్టు 29 :-

సోనాల మండలం లోని దేవుళ్ళు నాయక్ తండ గ్రామానికి చెందిన పలువురుని ఏఐసీసీ విచార్ విభాగ్ రాష్ట్ర కోఆర్డినేటర్ తుల అరుణ్ ఆ గ్రామానికి చెందిన రాథోడ్ చంద్రకాంత్ రాథోడ్ సురేష్ రాథోడ్ దిలీప్ రాథోడ్ కృష్ణ రాథోడ్ లక్ష్మణ్ రాథోడ్ ప్రకాష్ ఆడే చరణ్ సింగ్ రాథోడ్ గజానంద్ లక్ష్మణ్ మోహితే కృష్ణం శుభం చౌహాన్ రాజు నరేష్ చంద్రశేఖర్ రాథోడ్ సేవాలాల్ రాథోడ్ ప్రశాంత్ రాథోడ్ జాలం సింగ్ రాథోడ్ భారత్ రాథోడ్ మోతిలాల్ రాథోడ్ విలాస్ లకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పార్టీ, రైతుల పార్టీ, సమస్త సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది అని ముఖ్యంగా గత





పది ఏళ్లలో రేషన్ కార్డు ఇవ్వకుండా బి ఆర్ ఎస్ మోసం చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించడం, అదేవిధంగా గత పది ఏళ్లలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వకుండా మోసం చేసింది బి ఆర్ ఎస్ కానీ ఇందిరమ్మ రాజ్యం వచ్చాక ప్రతి ఊర్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, అదేవిధంగా సన్న బియ్యం తో పెద్దోడితో సమానంగా పేదోడు కూడా ఆత్మగౌరవంతో బ్రతుకుతున్నాడని వీటన్నింటిని చూసి పార్టీలోకి చేరుతున్నామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గాజుల పోతన్న, సోనాల పట్టణ అధ్యక్షులు చెట్లపల్లి అనిల్, పిఎసిఎస్ డైరెక్టర్, పోశెట్టి, ఆత్మ డైరెక్టర్ ముండే శ్రీధర్, జ్ఞానేశ్వర్, మాధవరావు పటేల్, అమృత్ రావ్, మహబూబ్, చెట్ల పెల్లి సుధీర్, గంగాధర్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఇన్చార్జి మంత్రి ఆదేశానుసారం దెబ్బతిన్న ముంపు గ్రామాలను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఆగష్టు 29:-

అదిలాబాద్ జిల్లా బోథ్ మండలం చుట్టుపక్క గ్రామాలలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వరద బాధిత గ్రామాలను సందర్శించి ప్రజలు అధైర్యపడవద్దని మీ వెంట ప్రభుత్వం ఉందని ప్రకృతి వైపరీత్యం వల్ల విపరీతమైన వర్షం కురవడం వల్ల వరదలు రావడం జరిగిందని మరలా ఇలాంటి వరదలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఇన్చార్జ్ మంత్రి గారి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు బోథ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అడేగజెండర్ అన్న ఆదేశానుసారం సందర్శించిన వారు బోథ్ బ్లాక్ ఆత్మ కమిటీ చైర్మన్ జి రాజు యాదవ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి యూసుఫ్ మరియు భోజన్న యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా గణపతి పూజలు

(తెలంగాణ పత్రిక రేగోడు ఆగస్టు29)

మండల కేంద్రమైన రేగోడు లోని శ్రీ బసవ గణేష్ మండపం వద్ద ప్రతిష్ఠించిన వినాయకునికి ఘనంగా పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ హాజరయ్యారు, అదేవిధంగా దుర్గమ్మ ఆలయం వద్ద ప్రతిష్ఠించిన వినాయకునికి ఎం ఆర్ సి కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ సిద్ధప్ప సౌజన్య ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రేగోడు గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్, కండక్టర్ శేఖర్, రిపోర్టర్ చంద్రమోహన్, నిఖిల్, వివేక్, విశాల్, వినయ్ కుమార్, మహేష్ నాయకులు హనుమంతు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న కర్ణాటక మంత్రి

-స్వాగతం పలికిన ఎఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్



ఆగస్టు,29 గద్వాల్/అల్లంపూర్ (తెలంగాణ పత్రిక)

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ కర్ణాటక రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి వర్యులు NS. బోసురాజు వారి సతీమణితో కలిసి జోగులాంబ గద్వాల జిల్లా లోని శ్రీ శ్రీ బాల బ్రహ్మేశ్వర జోగులాంబ అమ్మవారి నీ దర్శించుకోవడం జరిగింది.వారికి స్వాగతం పలికిన ఎఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ ,మహాలక్ష్మీ దంపతులు,అనంతరం వారిరువురు కలిసి శ్రీ. జోగులాంబ అమ్మవారి దేవాలయం ప్రత్యేక పూజలు మరియు చండీ హోమన్నీ నిర్వహించడం జరిగింది.మంత్రికి మరియు సంపత్ కుమార్.కి దేవాలయ అర్చకులు పూర్ణ కుంబంతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించడం జరిగింది.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డితో కలిసి దేవాలయ విశిష్టత ,అభివృద్ధి తదితర అంశాలు చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమం లో వీరు వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప,వైస్ చైర్మన్ కుమార్,దేవాలయ కమిటీ సభ్యులు ,మార్కెట్ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## చిన్నారి మృతి పట్ల తీవ్ర దిగ్బ్రాంతి వ్యక్తం చేసిన మట్టా దయానంద్



సత్తుపల్లి, ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి మండలం పాకలగూడెం గ్రామం లో రాత్రి పూట ఇంటిలో కింద నిద్ర పోతు ఉండగా గౌర గోపి, నాగ మౌనిక కుమార్తె లోహిత (5) కు పాము కాటు వెయ్యగా చిన్నారి మృతి చెందటంతో పాటు తల్లి నాగ మౌనిక ను కూడా పాము కాటు వెయ్యటం తో తల్లి కూడా వైద్యం చెయ్యటం జరిగింది. వారు ఆరోగ్యం గా కోలుకోవటం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం పాకలగూడెం గ్రామం లో వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కలుసుకొని పరామర్శించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, సీనియర్ నాయకులు దొడ్డా శ్రీను, గ్రామస్తులు సుభాని, బాషా, తానీషా, అప్పారావు, శ్రీను, మల్లేశ్వరరావు, మురళి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## ఫోర్జరీ పత్రాలతో ఓటు హక్కును మార్పిడి చేసిన 4 గురు వ్యక్తుల అరెస్టు

-ఫోర్జరీకి సహకరించిన ఆర్ఐ రిమాండ్.
-ఇచ్చోడ సిఐ బండారి రాజు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఆగష్టు 29 :-



ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ మండలం లో ని స్థానిక పోలీస్ స్టేషన్ లో కథం వనిత ,కదం సుభాష్, భార్యాభర్తలు అడిగామా బి గ్రామం నుండి వారి ప్రమేయం లేకుండా వారి యొక్క ఓట్లు ఇచ్చోడా గ్రామానికి బదిలీ అయ్యాయి అని మండల తహసిల్దార్ సత్యనారాయణరావు దరఖాస్తు మేరకు ఇచ్చోడా పోలీస్ స్టేషన్లో ఫోర్జరీ సెక్షన్ కింద కేసు నమోదు చేయబడింది. అయితే విచారణ భాగంగా ఈ నెల 27 తారీకు బుధవారంరోజున నిందితులను పట్టుకొని విచారించగా వారు కదం విశాల్, సిందే అచ్యుత్, కదం ధనరాజ్ నకిలీ రెసిడెన్షియల్ సర్టిఫికెట్ తయారుచేసి ఎలక్ట్రోరల్ పోర్టల్ లో ఫారం -8 లో అప్లయ్ చేసి రెవెన్యూ అధికారుల సహాయంతో ఓటు హక్కు అడగాం - బి గ్రామం నుండి ఇచ్చోడ గ్రామం కు మార్చడం జరిగింది. ఇందుకు సహకరించిన ఆర్.ఐ ఇచ్చోడ హుస్సేన్ ను కూడా నిందితుడుగా చేర్చడం జరిగింది . ప్రాథమిక విచారణ అనంతరం కదం విశాల్, సిందే అచ్యుత్, కదం ధనరాజ్, హుస్సేన్ లను రిమాండ్ కు తరలించడం జరిగినది. ఇంకా దర్యాప్తు కొనసాగుతున్నది విచారణ అనంతరం పూర్తి వివరాలు తెలపడం జరుగుతున్నాయి అని ఇచ్చోడ సీఐ బి రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ నాయకులు

(తెలంగాణ పత్రిక రేగోడు ఆగస్టు 29)



మండలంలోని మర్పల్లి గ్రామానికి చెందిన బండి జనార్ధన్ కుమారుడు హరికృష్ణ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు, ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కూతురు త్రిషమ్మ ఆర్థిక సాయం ను మృతుని కుటుంబానికి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా మృతుని కుటుంబానికి అందజేశారు, ఈ కార్యక్రమంలో వట్టిపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ భద్రారెడ్డి, నాయకులు సంగమేశ్వర్, బోయిని అంజయ్య, బండి హనుమాన్లు, గోపాల్, కమ్మరి కుమార్, రమణ, నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆన్లైన్ మోసాలపై అవగాహన సదస్సు



పెద్దపల్లి జిల్లా,ఆర్సిఆగస్టు 29 (తెలంగాణ పత్రిక)

రామగుండం సి.పి ఆదేశాల మేరకు,పెద్దపల్లి కేంద్రంలోని, రంగంపల్లి లో గల మైనారిటీ స్కూల్ విద్యార్థులకు షీ.టీం. అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ.టీం. మెంబర్ స్నేహలత శుక్రవారం మాట్లాడుతూ,మహిళల భద్రత ఆన్లైన్ మోసాలపై యాంటీ డ్రగ్స్,గుడ్ టచ్,బ్యాడ్ టచ్,ఎవరైనా చెడుగా మాట్లాడిన,ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని,వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ.టీం.నిరంతరంగా ఉంచడం జరుగుతుందని ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని,అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక,సురేష్,హెడ్ మాస్టర్ భాగ్యలక్ష్మి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువజన సంఘం అంగరంగ వైభవంగా గణేష్ నవరాత్రోత్సవాలు

కోదాడ : ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక )



కోదాడ మండలం గుడిబండ గ్రామంలోని గ్రామీణ యువజన సంఘం ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ వారు గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టించి ఏర్పాటు చేసినటువంటి గణేష్ నవరాత్రుల సందర్భంగా గణేశునికి ప్రత్యేక పూజలను నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామీణ యువజన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గణేశుని ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రఫీ, సురేష్, ఉదయ్, మోషన్, అమీర్, సాయి, సుమంత్, ప్రశాంత్, విక్రమ్ తదితరులు పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తరలింపు నిలిపివేయాలి



పెద్దపల్లి జిల్లా,ఆర్సి ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక)

పాలకుర్తి మండలం కన్నాల శివారు సర్వే నెంబర్ 493,494 లో సూర సంతోష్,మరికొందరు వ్యక్తులు అక్రమంగా మట్టి తరలింపు నిలిపివేయాలని కన్నాల,జిడినగర్ గ్రామాల ప్రజలు అధికారులను కోరారు.ఈ మేరకు పాలకుర్తి తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశామని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు. జెసిబిలు,ప్రోక్లెయిన్ లతో ఎలాంటి అనుమతులు లేకుండా,ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించకుండా పెద్ద ఎత్తున మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో మైనింగ్,రెవెన్యూ అధికారులు వచ్చి విచారణ జరిపారని అక్రమంగా మట్టి తరలింపు లెక్క తేల్చి జరిమానా వసూల్ చేయాలని గ్రామస్తులు కోరారు.సర్వే నెంబర్ 493,494, 497లో మట్టి తరలించడానికి అనుమతులు ఇవ్వవద్దని పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ద్వారా ప్రకటనలో అధికారులను కోరారు.

# అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం

-1కోటి 59 లక్షలతో డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

-రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్.

పెద్దపల్లి,ఆర్సి ఆగష్టు 28 ( తెలంగాణ పత్రిక )





అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ అన్నారు.శుక్రవారం గోదావరిఖనిలోని నూతన 47, 58 డివిజన్ లో 1 కోటి 59 లక్షల ట్రాన్స్పర్ డ్యూటీ నిధులతో రమేష్ నగర్,ఎన్.టీ.ఆర్.నగర్, కాకతీయ నగర్,గణేష్ నగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ చేయుటకు మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే శంకుస్థాపన ఎంఎస్.రాజ్ ఠాగూర్ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క ఐ.టి.శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో అభివృద్ధి పనులు,300 కోట్ల రూపాయలతో రామగుండం నియోజవర్గంలో సిసి రోడ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ త్రాగునీరు అభివృద్ధి పనులను చేయడం జరుగుతుందని.రామగుండంలో 800 విద్యుత్ పవర్ ప్లాంట్ ను త్వరలో ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో లబ్ధిదారులకు 4,687 కొత్త తెల్ల రేషన్ కార్డు పంపిణి చేశారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ దాదాపు 7 కోట్ల 50 లక్షలు ఇప్పటివరకు ఇవ్వడం జరిగిందని.ప్రజా ప్రభుత్వంలో ప్రతి నిరుపేద ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ప్రజల ప్రతి అవసరాన్ని తీర్చడమే ద్యేయంగా ముందుకెళ్తున్నామని సీ.ఎం.రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి,సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందించేలా చూస్తానని అన్నారు.ప్రజా ప్రతినిధులు,అధికారులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రజా ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు.మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు సోషల్ మీడియా డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రెండు వాహనాలలో స్క్రాప్ తరలింపు



-టౌన్ షిప్ భవనాలకు ఉపయోగించే ఇనుముగా గుర్తింపు.

-వలపన్ని పట్టుకున్న సీఐఎస్ఎఫ్ అధికారులు.

-ముగ్గురు నిందితుల గుర్తింపు.

-తదుపరి చర్యలకు ఎన్టిపిసి అధికారులకు అప్పగింత.

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 29 ( తెలంగాణ పత్రిక )






గురువారం ఎన్ టి పి సి టౌన్ షిప్ నుండి ట్రాక్టర్ల ద్వారా స్క్రాప్ మెటీరియల్ తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు సిఐఎస్ఎఫ్ విజిలెన్స్ అధికారులు నిందితులను వలపని పట్టుకున్నారు.వారు తెలిపిన వివరాలప్రకారం గురువారం రాత్రి సుమారు 18:30 గంటల ప్రాంతంలో, ఎన్ టి పి సి టౌన్షిప్ నుండి ట్రాక్టర్ల ద్వారా స్క్రాప్ మెటీరియల్ల ముగ్గురు వ్యక్తులు తరలిస్తున్నారని సిఐఎస్ఎఫ్ విజిలెన్స్ అధికారులకు విశ్వసినీయ సమాచారం అందింది. వెంటనే రంగంలోకి దిగిన అధికారులు పదినిమిషాల్లోపే సుమారు 18:40 గంటల ప్రాంతంలో ఎన్ టి పి సి టౌన్షిప్ ప్రధాన ద్వారం సమీపంలో 03 సీఐడబ్ల్యూ సిబ్బందితో అక్రమార్కులపై దాడి చేయడానికి ఆ ప్రాంతానికి చేరుకొని. సుమారు 20:45 గంటల ప్రాంతంలో, ఎన్ టి పి సి టౌన్షిప్లో భవన నిర్మాణానికి ఉపయోగించే ఇనుప పదార్థాలను అన్లోడ్ చేయడానికి ఎన్ఎస్పై ఆర్ ఎస్టీపీస్ ప్లాంట్ నుండి వచ్చిన AP W 2445 / AT V 3790 నెంబర్ లు కలిగిన ఒక ట్రాక్టర్ AP 15 AY 7800 నెంబర్ కలిగిన ఒక హైడ్రా వాహనం, ట్రాక్టర్ గుర్తించారు. ట్రాక్టర్ ట్రాలీ కింద హైడ్రా వాహనం లోపల సుమారు 170 కిలోల ఇనుప స్క్రాప్ మెటీరియల్లను దాచిపెట్టినట్లు అధికారులకు తెలిసింది. దొంగతనం చేసిన స్క్రాప్ ను ఎన్ టి పి సి టౌన్షిప్ ప్రధాన ద్వారం పక్కన ఉన్న స్క్రాప్ దుకాణంలో విక్రయించాలనే ఉద్దేశ్యంతో నిందితులు ఉన్నారని అధికారులు గ్రహించారు. ట్రాక్టర్ , హైడ్రా స్క్రాప్ దుకాణం వద్దకు వచ్చి నిందితులు అన్లోడ్ చేయడానికి ప్రయత్నించిన వెంటనే, అప్పటికే వచ్చి పక్కనే పొదల చాటున మాటు వేసి ఉన్న సిబ్బంది దొంగిలించబడిన సామాగ్రితో పాటు ముగ్గురిని రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. ఎ. సతీష్ (పాస్ నం. 59732) – ట్రాక్టర్ డ్రైవర్, ఎలిని ఇంజనీరింగ్ వర్క్స్, మిస్టర్ గుడ్డు కుమార్ సింగ్ (పాస్ నం. 858206) – హైడ్రా డ్రైవర్ మిస్టర్ కబీర్ అన్సారీ (పాస్ నం. 913318) – క్రేన్ ఆపరేటర్, న్యూ టెక్ ఇంజనీరింగ్కు విభాగానికి చెందిన వారిగా గుర్తించారు. ఉద్దేశపూర్వకంగానే దొంగతనం చేయాలనే ఉద్దేశంతో టౌన్షిప్ నుండి స్క్రాప్ వస్తువులను లోడ్ చేశారని అధికారుల విచారణలో వెల్లడైంది. ముగ్గురు నిందితులతోపాటు, రెండు వాహనాలు స్వాధీనం చేసుకున్న సామాగ్రిని తదుపరి చర్యల కోసం ఎన్టిపిసి నిర్వహణ అధికారులకు అప్పగించినట్లు సిఐఎస్ఎఫ్ అధికారులు ఒక పత్రిక ప్రకటనలో వెల్లడించారు.

# వినాయక ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

-పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ

పెద్దపల్లి,ప్రతినిధి ఆగష్టు 29 (తెలంగాణ పత్రిక ):



వినాయక చవితి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ ప్రజలకు సూచించారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ ఉత్సవాలు కుల మతాలకు అతీతంగా సమైక్యత భావంతో పోటీ తత్వం లేకుండా శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ఇతరులకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తిస్తే ఎంతటివారినైనా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా రోడ్లమీద కాకుండా పక్కకు ఏర్పాటు చేసుకోవాలని కోరారు, ఉత్సవాలు అనేవి అందరూ ఆనందంగా జరుపునేలా చేయాలే గాని ఇబ్బందులు కల్గించరాదన్నారు. విగ్రహాలు ఎత్తుగా ఉన్నప్పుడు విద్యుత్? తీగల వద్ద షార్ట్? సర్క్యూట్? కాకుండా తగిన ఏర్పాటు చేసుకోవాలన్నారు.దప్రతి మండప నిర్వాకులు విధిగా పోలీస్? పర్మిషన్? తీసుకోవాలని కోరారు. మండపాలు, ఊరేగింపులు, ఇతర కార్యక్రమాలలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మండపాలలో మంచి నాణ్యత గల, జాయింట్లు లేని విద్యుత్ వైర్లను మాత్రమే వాడాలని ఏసీపీ తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విగ్రహం దగ్గర ఆవులను ఆకర్షించే ఆహార పదార్థాలను పెట్టవద్దని, అలా చేయడం వల్ల విగ్రహం పడిపోయి మత సామరస్యానికి భంగం కలిగే అవకాశం ఉందని హెచ్చరించారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం,బిగ్గరగా సంగీతం, ముఖ్యంగా డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. గుండె జబ్బులు, అధిక రక్తపోటు ఉన్నవారికి ఇబ్బందులు కలగకుండా ఈ నిబంధనలు పాటించాలని కోరారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే, ఇతర మతాలను కించపరిచే విదంగా ఎవరైనా పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాగి అసభ్యకరమైన నృత్యాలు చేయడంవల్ల చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. మండపం వద్ద ఎల్లప్పుడూ కనీసం ముగ్గురు భద్రతా సిబ్బంది ఉండాలని, పాటలు, ప్రసంగాలు కేవలం భక్తితో కూడి ఉండాలని, రాజకీయ, సామాజిక ఉద్రిక్తతలకు దారితీయకూడదని సూచించారు. ఊరేగింపు సమయంలో ఇతరులపై రంగులు విసిరేయవద్దని, ఇది హెరీలీ పండుగ కాదని గుర్తు చేశారు. హెచ్చరించారు.మండప నిర్వకులు సైతం పూర్తి స్థాయిలో అధికారులకు సహకరించాలని కోరారు ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ సూచించారు వరదలు వచ్చిన రోడ్లు లేదా లోతట్టు వంతెనలను దాటేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ రిస్క్ తీసుకోవద్దని మిడ్ మానేరు డ్యామ్ గేట్లు తెరిచే అవకాశం ఉన్నందున, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేకంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రుల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 29:



గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ న్యూ శ్రీనవాస కాలనీ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్ హాజరయ్యారు. అనంతరం అన్నప్రసాద వితరణ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ శ్రీనివాస కాలనీ సభ్యులు మహేష్ యాదవ్, ప్రకాష్, వెంకన్న, వెంకటేశ్వర, వెంకటరామరాజు, రామ్ మోహన్ రావు, మధు, రామకృష్ణారెడ్డి, కరీం, స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## సంగారెడ్డి అంబేద్కర్ గ్రౌండ్లో నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు

సంగారెడ్డి ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

జాతీయ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ క్రీడ వేడుకలకు, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య, ముఖ్యఅతిథిగా హాజరై ఆకి క్రీడలను ప్రారంభించారు. రఘునందన్ రావు మాట్లాడుతూ హాకీక్రీడలు అంటే యువతకు మెరుగైన క్రీడా అని తెలియజేశారు. అని ఆటల్లో కెల్లా హాకీ అనేది ఒక రకమైన క్రీడా దానిలో పాల్గొనడం ఆకి నేర్చుకోవడం అనేది వెన్నతో పెట్టిన బుద్ధి లాంటిదని ఆయన తెలిపారు. క్రీడా పోటీలు ఎందుకు పెడతారు అంటే ఒకరి మీద ఒకరు గెలిసి క్రీడలను మంచిగా ఆడుతూ పాడుతూ నేర్చుకోవడం పిల్లలతో పాటు మానసిక ఉల్లాసం ప్రశాంతత ఉంటుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలు



మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో ప్రావీణ్యం చెంది ఉండాలని ఆమె సూచించారు. అభివృద్ధి చెందుతున్నటువంటి దేశాలలో క్రీడలు అంటే కబడ్డీ వాలీబాల్, హాకీలాంటి క్రీడలను నేర్చుకోవడం విద్యార్థులకు మంచి అలవాటు ఉంటుందని ఆమె తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా క్రీడల అధికారి కాసిం బేగ్, ఎస్ టి ఎస్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, మరియు పలు క్రీడ సంఘాల నాయకులు పాల్గొన్నారు. నీ పోటీలు క్రీడా స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించబడ్డాయని తెలిపారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

-పొత్కపల్లి ఎస్ ఐ దీకొండ రమేష్

పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 29 ( తెలంగాణ పత్రిక )

వర్షాలు, వరదల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మిడ్ మానేరు, ఎగువ ప్రాంతాల నుంచి లోయర్ మానేరుకు భారీగా వరద నీరు వస్తున్నదని. శుక్రవారం ఉదయం లోయర్ మానేరు డ్యాం కరీంనగర్ గేట్లు తెరుస్తున్నామని కరీంనగర్ ఇరిగేషన్ సర్కిల్ నంబర్ 2 సూపరిండెంట్ ఇంజనీర్ రమేష్ తెలిపారన్నారు. లోయర్ మానేరు డ్యామ్ ఎగువ ప్రాంతాలలో గత రెండు రోజులగా కురుస్తున్న భారీ వర్షాలకు మిడ్ మానేర్ రిజర్వాయర్ నుంచి వస్తున్న వరద డ్యామ్ లోకి వచ్చి చేరుతుందని ప్రాజెక్టు నీటి మట్టం క్రమంగా పెరుగుతున్నదని. దీంతో స్పిల్వే వరద గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలే అవకాశం ఉన్నందన ప్రాజెక్టు దిగువన ఉన్న ఓదెల మండలంలోని మానేరు నది పరివాహక గ్రామాలైన గుంపుల, ఇందుర్తి, బాయమ్మపల్లి, రూప్



నారాయణపేట, పోత్కపల్లి, మడక, కనగర్తి, కేశవాపూర్, గుండ్లపల్లి గ్రామాల ప్రజలు, రైతులు, రైతు కూలీలు, పశువుల కాపరులు, చేపలు పట్టేవారు, లోతట్టు ప్రాంతాల వారు మానేరునదిని దాటే ప్రయత్నం చేయవద్దని దిగువ ప్రాంతాల ప్రజలు విస్తారంగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఓదెల మండలం లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షానికి తడిసిన విద్యుత్ స్తంభాలను, గోడలను తాకరాదని, శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో నివసించవద్దని సూచించారు. పిడుగులు పడుతున్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లో చెట్ల కింద ఉండవద్దని, సెల్ఫోన్లను ఉపయోగించవద్దన్నారు. రైతులు, బావులు, బోర్లవద్ద కరెంట్ పెట్టే ముందు తడిసిన స్టార్టర్ బాక్సు లను, ఫ్యూజ్ బాక్సులను చేతులతో ముటుకోవద్దన్నారు. వర్షానికి రోడ్లు కొట్టుకు పోయి, గుంతలు ఏర్పడి, అందులో నీరు నిల్వఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురై ప్రాణనష్టం జరగవచ్చన్నారు. వర్షాలకు కల్వర్టు, చిన్నచిన్న బ్రిడ్జిల వద్ద నీరు ప్రవహిస్తున్నపుడు వాహనాలలో దాటడానికి సాహసం చేయవద్దన్నారు రైతులు, ప్రజలు మానేరు నదిని దాటే ప్రయత్నం చేయకూడదని మానేరు పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండలంలో ఎలాంటి ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ కోరారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు కొలుకుల జైహింద్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 29:

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ గణేష్ మండపం వద్ద స్థానిక కమిటీ సభ్యులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి యువజన నాయకులు కొలుకుల జైహింద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్నదానంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వితరణ చేశారు. ఉత్సవాల్లో భాగంగా జరిగే ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సానుభూతి, సహకారం పెంపొందించడంలో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లా వెంకటరెడ్డి, గణేష్, వీరస్వామి, గణేష్ పటేల్, వీరాచారి, విట్టల్ ముదిరాజ్, బ్రహ్మాచారి, మైలారం రాజు, హనుమంతు, తిరుపతి రావు, శివకుమార్





తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కష్టపడి చదివితే మంచి ఫలితాలు

-వందేమాతర ఫౌండేషన్,సుమధుర ఫౌండేషన్ ప్రతినిధులు..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నేడు వందేమాతర ఫౌండేషన్, మరియు సుమధుర ఫౌండేషన్, సంయుక్తంగా పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి శత శాతం ఫలితాలు సాధించాలని విద్యార్థులను ప్రేరేపించారు. 100% ఫలితాల సాధనే లక్ష్యంగా ఈ సంవత్సరం కష్టపడి బాగా చదవాలని విద్యార్థులకు సూచించారు. అలాగే సుమధుర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మదన్ మోహన్ పుట్టినరోజు




సందర్భంగా విద్యార్థులకు పెన్నులను కానుకగా అందించారు. మరియు ఈ సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారాంతపు పరీక్షలను పెట్టి విద్యార్థుల ప్రతిభకు పదును పెట్టేందుకు సెప్టెంబర్ ఫస్ట్ నుండి ప్రత్యేకంగా వాలంటర్ ను పెట్టి తరగతులు నిర్వహిస్తామని నూరు శాతం ఫలితాలే మా లక్ష్యం అని ఫౌండేషన్ మేనేజర్ శశాంక్ ఈ సందర్భంగా తెలియజేశారు... ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి సి హెచ్ వెంకటరమణ మాట్లాడుతూ కష్టపడి చదివితే చేయూతనిచ్చే దాతలు చాలామంది ఉన్నారని, ఈ అవకాశాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకున్నప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత,నరసింహ,గోపాల్,నారాయణ గౌడ్, పాండు,మన్సూర్,ప్రభావతి,మహేష్, ప్రసన్న,రాజశ్రీ ,మరియు విద్యార్థులు ఉన్నారు.

## రాత్రి సమయంలో "చీకటి రాజ్యం"

-మూడు నెలల నుంచి వీధి దీపాలు లేక ఇబ్బంది పడుతున్నా కాలనీవాసులు

-చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న గ్రామపంచాయతీ అధికారులు

వాంకిడి, 29 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్, లక్ష్మీ నగర్ కాలనీల్లో వీధి దీపాలు లేక రాత్రి వేళలో బయటకు వెళ్లడానికి జంకుతున్నారు. . కాలనీల్లో గత మూడు నెలలుగా వీధి దీపాలు వెలగక కాలనీ వాసులు రాత్రి సమయంలో బయటకు వెళ్ళడానికి కూడా భయం గా ఉన్నదని పలు మార్లు సమస్యను గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టి కి తీసుకు వెళ్ళిన ఆయన కళ్ళకు గంతలు కట్టినట్టు వ్యవహరిస్తున్నారని కాలనీ వాసులు అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని రాత్రి వేళల్లో వీధి దీపాలు అన్ని కాలనీల్లో వీధి దీపాలు చమక్కున మెరుస్తున్నాయి గాని మా కాలనీలో మాత్రం అంధకారము నెలకుంటుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీలో కొత్త వీధి దీపాలు కొనడానికి నగదు లేదా? ఉన్నా అమర్చడం లేదా? అని కాలనీ వాసులు కార్యదర్శిని ప్రశ్నిస్తున్నారు! ఇకనైనా గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి కాలనీల్లో వెంటనే వీధి దీపాలను అమర్చాలని



కాలనీవాసులు కోరు కుంటున్నారు.

## ప్రమాదవశాత్తు"వానారం" మృతి

పెద్దపల్లి జిల్లా,ఆర్సి ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక)



సుల్తానాబాద్ పట్టణంలో ప్రమాదవశాత్తు ఒక వానరం మృతిచెందగా విషయం తెలుసుకున్న స్థానిక శ్రీధర్మశాస్త్ర గోశాల వ్యవస్థాపక అధ్యక్షుడు బండారి సూర్య సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ టి.రమేష్ కువిషయం తెలుపగా తక్షణమే స్పందించి వెంటనే మున్సిపల్ సిబ్బందిని పంపించడం తో హిందూ సాంప్రదాయ ప్రకారం అంతక్రియ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొన్నం మధు,చిట్టవేణి సదయ్య పాల్గొన్నారు. సూర్యను పలువురు స్థానికులు అభినందించారు.

## TGTWURJC పాఠశాలలో మెడికల్ క్యాంపు

-సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, డయోరియా, చికెన్ గునియా విద్యార్థులను తప్పక ఉండాలి

-వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఆగష్టు 29 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ మండలం లొని స్థానికలో ప్రభుత్వం బాలుర పాఠశాల లో శనివారం పీహెచ్ డాక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో 37 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది మరియు 7 మంది విద్యార్థుల రక్త నమూనాలు సేకరించడం జరిగింది. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, డయోరియా, చికెన్ గునియా లాంటి వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో డా, కిరణ్ కుమార్ ఏం ఓ, ప్రశాంత్ ఎమ్మెలప్స్, రాథోడ్ కైలాష్, ( హెల్త్ అసిస్టెంట్), మరియు స్రవంతి ఏఎన్ఎం ఆశా కార్యకర్త మరియు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయున్నీ సన్మానించిన కళాకారులు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఆగష్టు 29 :-

ఇచ్చోడ మండలంలోనీ దుబార్ పేట్ గ్రామానికి చెందిన కళాకారులు ఉత్తమ ఉపాధ్యాయుడు నైతం జైతు ను ఘనంగా సత్కరించడం జరిగింది.... ఈ సందర్భంగా కళాకారులు కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ..... ఉత్తమ ఉపాధ్యాయులు నైతం జైతు గారు తన



20 ఏళ్ల సర్వీసులో కొన్ని వందల మంది విద్యార్థులను తీర్చిదిద్దుతూ వారికి ఉన్నత విద్యను అందిస్తూ ఆదివాసి సమాజం పట్ల వారి ఆచారాలపై పరిశోధన చేస్తూ తన జాతిలోని సంస్కృతి సాంప్రదాయాల పట్ల సంపూర్ణ అనుభవంతో అందరినీ చైతన్య పరచడం అభినందనీయం అని గురువారంరోజు ఇంద్రవెల్లి మండలంలోని మర్కా గూడా గ్రామంలోనీ ప్రైమరీ స్కూల్లో హెచ్ఎం గా ప్రమోషన్ పొందినందుకుగాను శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగిందని అన్నారు.

## ఘనంగా యువ సామ్రాట్ అక్కినేని జన్మదిన వేడుకలు



హుజురాబాద్ ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక)

యువ సామ్రాట్ అక్కినేని నాగార్జున 66వ జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్లో డాన్ రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ స్వీట్లు పంపిణీ చేశారు, యువ సామ్రాట్ అక్కినేని నాగార్జునకు వీరాభిమాని అయిన డాన్ రమేష్ మాట్లాడుతూ.. సినిమా ఇండస్ట్రీలో నూతన డైరెక్టర్లను ప్రోత్సహించడంలో అక్కినేని నాగార్జున ముందు ఉంటాడని అలాగే రానున్న రోజుల్లో మంచి సినిమాల్లో నటిస్తూ గొప్ప పేరు ప్రతిష్టలు పొందాలని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాల్లో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్జున ఫ్యాన్స్ డాన్ రమేష్, వి6 అంజి, అన్నపూర్ణ థియేటర్ మేనేజర్ తాటిపల్లి సునీల్ కుమార్, ఎ ఎల్కపల్లి రాజేష్, రామంచ శ్రీకాంత్, పొన్నగంటి సురేష్, కుమార్, ప్రశాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయిన ఇండ్లను పరిశీలించిన మాజీమంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 29



జగిత్యాల పట్టణంలోని 29 వ వార్డులో రెండు ఇండ్లు అర్ధరాత్రి 2 గంటలకు షార్ట్ సర్క్యూట్ తో కాలి పోవడంతో విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇంటి యజమానులను పరామర్శించారు. నిత్యావసర వస్తువుల కోసం ఆర్థిక సహాయం అందించారు. రెవెన్యూ అధికారులతో మాట్లాడి అర్ధరాత్రి సంఘటన జరిగిన ఇప్పటికీ సందర్శించలేదు అన్నారు. వెంటనే సందర్శించి ఇండ్ల రిపోర్ట్ ఇవ్వాలని విద్యుత్ శాఖ,రెవెన్యూ అధికారులకు సూచించారు. ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయంతో పాటు కలెక్టర్ తో మాట్లాడి ఇల్లు మంజూరు చేయిస్తానని తెలిపారు జీవన్ రెడ్డి. వారి వెంట మాజీ కౌన్సిలర్స్ దుర్గయ్య,రమేష్ రావు,నక్క జీవన్ కాంగ్రెస్ నాయకులు నీలం పెద్దులు, నాంచారి రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## భక్తిశ్రద్ధలతో మహిళలు గణపతికి కుంకుమ పూజలు

**-నవరాత్రుల వేడుకలు.**

**-అన్నదానం పుణ్యకార్యం భక్తులకు గోపి రెడ్డి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం**



కోదాడ : ఆగస్టు 29. (తెలంగాణ పత్రిక )

కోదాడ పట్టణ గోపిరెడ్డి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి గణపతి నవరాత్రుల సందర్భంగా శుక్రవారం సామూహిక కుంకుమార్చన పూజ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజలలో పాల్గొన్న మహిళ భక్తులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ వారు మాట్లాడుతూ. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని కుంకుమార్చన పూజను విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు గణేష్ ఉత్సవ కమిటీ వారు ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. శుక్రవారం పూజా కార్యక్రమంలో రావెళ్ల కృష్ణారావు మాలతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు రెడ్డి మల్ల వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు రావెళ్ల కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి బాడిషా రామారావు, కమిటీ సభ్యులు ఎర్రసాని మహేష్ రెడ్డి పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి అంబురి వెంకటరెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం వెంకట్ రెడ్డి, గాయం బ్రహ్మానంద రెడ్డి, పింగళి వెంకటేశ్వర్ రెడ్డి, యర్ర సాని వెంకటరెడ్డి, పరిపూర్ణ చారి తదితరులు భక్తులు పెద్దలు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి నిరుపేదల పాలిట వరం

**-ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 29



జగిత్యాల పట్టణ పొన్నాల గార్డెన్స్ లో జగిత్యాల అర్బన్ మండలం, జగిత్యాల పట్టణానికి చెందిన 64 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 16 లక్షల 82 వేల 200 రూపాయల విలువగల చెక్కులను 89 మందికి, కళ్యాణ లక్ష్మీ షాది ముభారక్ పథకం ద్వారా మంజూరైన 89 లక్షల రూపాయల విలువగల చెక్కులను,జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 52 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 16 లక్షలు 43 మందికి, కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 43 లక్షల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్,ఎమ్మార్వో రామ్మోహన్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ జడ్పీటీసీ లు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,మాజీ కౌన్సిలర్ లు, పట్టణ నాయకులు,యూత్ నాయకులు,మహిళలు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ద

## వరంగల్ దేశాయిపేటకు కలెక్టర్ డాక్టర్ సత్య శారద, పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ విచ్చేశారు.



( తెలంగాణ పత్రిక ఆగస్టు 29 హనుమకొండ రిపోర్టర్ )

వరంగల్ నగరంలోని దేశాయి పేటలోని చిన్న వడ్డేపల్లి చెరువును వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డీసీపీలు రాయల ప్రభాకర్, షేక్ సలీమా, వరంగల్ సబ్ డివిజన్ ఎస్పి శుభం ప్రకాష్ తో కలిసి సందర్శించారు.. ఈ సందర్శనలో భాగంగా రానున్న గణేష్ నిమజ్జనం కోసం చెరువు వద్ద జరగనున్న ఏర్పాట్లను వారు పర్యవేక్షించారు..

## విద్యార్థుల మనోవికాసానికి క్రీడలు దోహదం ప్రభాకర్ రావు

కూకట్‌పల్లి ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక):




విద్యార్థుల మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని బాపూజీ హైస్కూల్ కరస్పాండెంట్ నవ్వ ప్రభాకర్ రావు అన్నారు. వెంకటేశ్వరనగర్ లోని బాపూజీ హైస్కూల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన క్రీడల దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభాకర్ రావు మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తిని కనబరచాలన్నారు. బాలలకు క్రీడలపై ఉన్న ఆసక్తిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించి వారిని ప్రోత్సహించి దేశ విదేశాల్లో పథకాలు సాధించేలా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాపూజీ హైస్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది, పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**-జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.**

ధర్మపురి మండలం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 29



జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.ఈ సందర్భంగా కలెక్టర్ సామాజిక ఆరోగ్య కేంద్రం ల్యాబ్ లో జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలను,స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు.ఫార్మసీ విభాగంలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు.రోగులకు కావలసిన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యులను ఆదేశించారు.ఆసుపత్రిలో ఎంత మంది ఇన్,ఔట్ పేషెంట్ వస్తున్నారో ఆరా తీశారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఔట్ పేషంట్ లలో వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని.రోగి లక్షణాలు రికార్డు చేయాలి ముందస్తుగా వ్యాధి నిర్ధారణ జరిగితే మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఆసుపత్రి సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని,సమయ పాలన పాటించాలని అన్నారు.ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ ఎంపీడీవో, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్,ఆర్ఎంఓ డాక్టర్ రామకృష్ణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లారీ యజమానులకు అండగా ఉంటా

**-వరద నీటిలో మునిగిన లారీ యార్డును పరిశీలించిన.. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.**

పెద్దపల్లి జిల్లా,ఆర్సి ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక)



గోదావరిఖని పట్టణ శివారులోని గోదావరి నది సమీపంలో గల రామగుండం లారీ యజమానుల సంక్షేమ సంఘం యార్డును ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ కాంగ్రెస్ నేతలతో కలిసి శుక్రవారం పరిశీలించారు.గోదావరి నది పక్కన ఉండడం వల్ల వర్షం వచ్చినప్పుడల్లా యార్డులో నీరు చేరుతున్నదని లారీ యజమానులు ఎమ్మెల్యేకు వివరించారు.ఈసారి కూడా ఉదయం నుంచి భారీగా వరద నీరు యార్డులోకి చేరి రెండు లారీలు నీటమునిగినట్లు తెలిపారు.అప్రమత్తమైన యజమానులు వాటిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,లారీ యజమానులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఎవరికైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే నా దృష్టికి తీసుకురావాలని సూచించారు.తదుపరి ఆయన లారీ అసోసియేషన్ కార్యాలయం, యార్డును పరిశీలించి,లారీ యజమానులు,డ్రైవర్లతో సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి,లారీ యజమానులు,డ్రైవర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి కొట్నక భీం రావు వర్ధంతి

వాంకిడి,ఆగస్టు 29 తెలంగాణ పత్రిక:-



మాజీ మంత్రి , ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ తండ్రి కొట్నక భీంరావు 23వ వర్ధంతిని వాంకిడి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో ఆ పార్టీ మండల అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి అజయ్ కుమార్ అధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అజయ్ కుమార్ మాట్లాడుతూ... కొట్నక భీం రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజనుల ప్రతినిధిగా రెండుసార్లు గిరిజన సంక్షేమ శాఖ మాత్యులుగా పనిచేసిన జీవితాంతం నిడంబర జీవితాన్ని గడపారని, నిస్వార్థ సేవ తో ఆయన నేటితరం నాయకులకు ఆదర్శమని అన్నారు.రెండు సార్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన మారుమూల ప్రాంతానికి చెందిన మొదటి గిరిజన వ్యక్తి అని, మాజీ మంత్రి కొట్నక భీంరావు ఆదర్శంగా తీసుకొని చాలామంది గిరిజనులు నాయకులుగా ఎదిగారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ జబోరె పెంటు, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సీనియర్ నాయకులు వనపర్తి సదాశివ్, కుర్ర బ్రహ్మయ్య, మారుతి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిత్రన్ పాఠ్ పూజ తో దుఃఖాలు తొలిగిపోతాయి: బంతే భరద్వాజ్

వాంకిడి, ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక):-

బౌద్ధులు తమ గృహాలలో పరిత్రన్ పాఠ్ పూజ నిర్వహించడం వలన దుఃఖాలు తొలగిపోయి సుఖ శాంతులు విరజిల్లుతాయని బౌద్ధ గురువు భంతే భరద్వాజ్ ప్రబోధించారు.గురువారం వాంకిడి మండల కేంద్రంలోని కే.బీ.నగర్ కాలనీలో నిర్వహించిన ప్రవచన కార్యక్రమంలో పాల్గొని ప్రబోధించారు. వర్షవాస్ ప్రారంభమై 50 రోజులు పూర్తి అవుతున్నా సందర్భంగా ఆయన ఈ ప్రవచనం చేశారు.బౌద్ధులకు ఆషాఢ మాసం నుండి అశ్విని మాసం వరకు మూడు నెలల కాలం చాలా పవిత్రమైన రోజులని ఈ రోజుల్లో ప్రతి బౌద్ధులు తమ గృహాలలో బుద్ధ పూజ,ధమ్మ పూజ,సంఘ పూజ తోపాటు పరిత్రన్ పాఠ్ పూజ నిర్వహించడం వలన విజ్ఞానం ఉత్పన్నం అవుతుందని బోధించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత దేశంలోని అణగారిన ప్రజలకు1956 అక్టోబర్ 14న బౌద్ధ దమ్మ దీక్ష ఇచ్చారని దాంతో బాబాసాహెబ్ అనుయువులు బౌద్ధం లోకి మారి సుఖమయ జీవనం కల్గి ఉన్నారని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు. జిల్లాలోని బుద్ధ విహార్ లల్లో నిర్వహించే బౌద్ధ ప్రవచనం కార్యక్రమానికి అధిక సంఖ్యలో అందరు తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా మండల గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, అంబేద్కర్ యువజన సంఘం సంయుక్త కార్యదర్శి రోషన్ ఉప్రే,బౌద్ధ సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే రాజేశ్వర్ ఉప్రే , ఉపాసకులు పాండుజి జాడే, దేవాజీ మహాత్మే,రమేష్ , రాజేంద్ర ప్రసాద్, శ్రీధర్,శివరాం, బయనాబాయి, లక్ష్మీ బాయి, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు 10,11, వార్డుకాలనీవాసులు

సంగారెడ్డి ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



సంగారెడ్డి పట్టణంలోని 10, 11వ వార్డు కాలనీలో వినాయకుడి గణేష్ మండపం వద్ద స్థానిక కమిటీ సభ్యులు అందరూ నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి యువజన నాయకులు అందరూ కలిసికట్టుగా హాజరయ్యారు. ఈ యొక్క మంటపంలో అనేక పూజా కార్యక్రమాలు చేసుకుని కాలనీవాసులందరూ కలిసి ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్న ప్రసాదం వితరణ చేశారు. ఉత్సవాల్లో భాగంగా జరిగే ఇలాంటి సేవ కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సానుభూతి, సహకారం పెంపొందించడంలో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ యువజన సంఘం కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు



## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా వైద్య అధికారి డాక్టర్ రవికుమార్**

చారకొండ:



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జూపల్లిలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి డ్రైవ్ డే లో భాగంగా గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో శుక్రవారం డ్రైవ్ డే దినాన్ని పాటించాలని చెప్పారు. నిలువ నీటిలో దోమల లార్వాలు ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని చెప్పారు . ముఖ్యంగా ప్రస్తుత సీజన్ లో డెంగ్యూ, మలేరియా తదితర విష జ్వరాలు ప్రబలించే అవకాశం ఉందని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చిన్న పిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని అన్నారు. ఆయన వెంట మండల వైద్యాధికారి డాక్టర్ మంజు భార్గవి , హెచ్ ఈ ఓ %చీణుం% చారి, ప్రియాంక, డివిజనల్ అధికారులు శ్రీనివాసులు, పర్వతాలు , గౌరీ పంచాయతి కార్యదర్శి శ్రావణ్, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## నర్మాల మానేరులో గల్లంతైన వ్యక్తి ఆచూకీ కనిపెట్టేందుకు ప్రత్యేక సెర్చింగ్ ఆపరేషన్ టీం

-ఐదు శాఖల అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 29

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు వద్ద వాగును దాటుతున్న క్రమంలో గల్లంతైన వ్యక్తి ఆచూకీ కనిపెట్టేందుకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ప్రత్యేక ప్రత్యేక సెర్చింగ్ ఆపరేషన్ టీంను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయిదఎగువ మానేరు వద్ద వాగును దాటుతున్న క్రమంలో గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన పంపుకాడి నాగయ్య బుధవారం గల్లంతు అయ్యారు ఆయన ఆచూకీ కనిపెట్టేందుకు రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్, నీటి పారుదల, మత్స్య శాఖ అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్





సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేశారు ఎగువ మానేరు ప్రవహించే మండలాల్లోని చెక్ డ్యాంలు, బ్రిడ్జిలు, కల్వర్టులు ఇతర ప్రాంతాల్లో తనిఖీలు చేయాలని సూచించారు నర్మాల నుంచి



గంభీరావుపేట వరకు, గంభీరావుపేట నుంచి మల్లారెడ్డిపేట వరకు, మల్లారెడ్డిపేట నుంచి ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ వరకు, వెంకటాపూర్ నుంచి సిరిసిల్ల వరకు, సిరిసిల్ల నుంచి మధ్య మానేరు రిజర్వాయర్ వరకు వెతకాలని ఒక్కో ప్రాంతానికి ఐదుగురితో కలిపి ప్రత్యేక టీంను ఏర్పాటు చేశారు ఈ టీమ్ సభ్యులు వెంటనే తమ విధి నిర్వహణను మొదలు పెట్టాలని ఆదేశించారు.

# గిడుగు వెంకట రామమూర్తి జయంతి

-తెలుగు వ్యావహారిక భాషా దినోత్సవం
-ధ్యాన్ చంద్ జయంతి - క్రీడా దినోత్సవం
-ఇచ్చోడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆచి శ్రీనివాస

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఆగస్టు 29 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ మండలం లోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గిడుగు వెంకట రామమూర్తి జయంతిని తెలుగు వ్యావహారిక భాషా దినోత్సవంగా, అలాగే హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతిని క్రీడా దినోత్సవంగా ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఆచి శ్రీనివాస



మాట్లాడుతూ...సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని, విజ్ఞానం ను తరతరాలుకు అందించడంలో భాషా శక్తివంతమైన సాధనమని, గిడుగు వారు మూడు దశబ్దాల పాటు వ్యావహారిక తెలుగు భాషా ఉద్యమం కోసం విశేష కృషి చేశారని తెలిపారు, మన భాషను గౌరవించడం, ప్రేమించడం, నిత్యవాడుకలో నిలుపుకోవడం మనందరి బాధ్యత అని, తరాల తరబడి తెలుగు వైభవాన్ని వెలుగిద్దామని పిలుపునిచ్చారు. అలాగే, ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా, "ప్రతిరోజూ ఒక గంటపాటు మైదానంలో గడపడం ద్వారా క్రీడాస్ఫూర్తి, శారీరక దృఢత్వం పెంపొందుతాయి" అని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు విభాగం నుండి టి. నర్సయ్య, క్రీడా విభాగం నుండి జె. అనిత సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సరస్వతి, డాక్టర్ మురళి, విజయ్ కుమార్, డాక్టర్ మధు, తిరుపతి, ప్రభాత్ కుమార్, దయాకర్, బాలకృష్ణ, సుభాష్, విజయలక్ష్మి తదితర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షానికి దెబ్బ తిన్న పంటలు రోడ్లు బ్రిడ్జీలను పరిశీలించిన మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్ బ్యూరో, ఆగస్టు 29, (తెలంగాణ పత్రిక)

గత రెండు మూడు రోజులుగా నిజామాబాద్ జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల రోడ్లు, బ్రిడ్జిలు ధ్వంసం అయ్యాయి.. అలాగే వేల ఎకరాల పంట కూడా నష్టపోవడం జరిగింది. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గంలోని మోతె, భీంగల్, బడా భీంగల్ గ్రామాలలో వరదకు దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జి నష్టపోయిన పంటలను సంబంధిత అధికారులు నాయకులతో కలిసి పరిశీలించారు మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి. బాల్కొండ నియోజకవర్గంలో కప్పల వాగు, పెద్దవాగు ఉధృతంగా ప్రవహించాయి.. ఎగువన నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో పలు చెరువులు తెగటంతో కప్పల వాగుకు వరద ఉధృతి ఎక్కువగా రావడం జరిగింది. దీనివల్ల పెద్ద మొత్తంలో బాల్కొండ నియోజకవర్గంలో పంట దెబ్బతింది. ప్రాథమిక లెక్కల ప్రకారం 1162 ఎకరాల్లో వరి 95 ఎకరాల్లో మక్క, 35 ఎకరాల్లో సోయా పంట దదెబ్బతిన్నాయని వ్యవసాయ అధికారులు చెప్పారు. కానీ ఏ గ్రామానికి వెళ్లినా రైతులు తమ పంట నష్టపోయిందని అంటున్నారు. కావున మరొక్కసారి పంట నష్టంపై క్షేత్ర స్థాయిలో పూర్తి వివరాలు తీసుకొని ప్రభుత్వానికి నివేదించాలని వ్యవసాయ అధికారులకు బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి సూచించారు. నష్టపోయిన వరి పంటకు, మొక్కజొన్న, సోయా పంటకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం





ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేల్పూర్ రామన్న పేట దారిలో కల్వర్టు, రోడ్ లు దెబ్బతిన్నాయి. వేల్పూర్ మోతె మధ్యలో ఉన్న రోడ్ కల్వర్టు పూర్తి గా శిథిలావస్థకు చేరింది. మళ్ళీ ప్రభుత్వానికి కల్వర్టు నిర్మాణానికి అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపించాలి అని అధికారులను ఆదేశించారు.. ఆర్మూర్ భీంగల్ మార్గంలో కప్పలవాగు పై ఉన్న హై లెవల్ బ్రిడ్జ్ వరద ఉధృతికి ఒక బిట్ గడర్ పక్కకు జరిగింది. దీని నష్ట అంచనాలు త్వరగా వేసి ప్రభుత్వానికి నివేదించాలి అని ఎస్.ఈ గారికి సూచించారు. భీంగల్ బడా భీంగల్ రోడ్డు పూర్తి స్థాయిలో దెబ్బ తినడంతో తాత్కాలిక మరమ్మత్తులు చేయాలని రోడ్డు పునరుద్ధరించడానికి అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపాలని ఎమ్మెల్యే అన్నారు. అలాగే కమ్మర్పల్లి ఉప్లూర్ రోడ్ కోతకు గురి అయ్యింది తాత్కాలిక మరమ్మత్తులు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో భారీ వర్షాల వల్ల ఆర్.అండ్ బి పంచాయతి రాజ్ ఇరిగేషన్ శాఖలో జరిగిన నష్టాలను అంచనా వేసి ప్రభుత్వానికి పంపినట్లైతే తాను కూడా సంబంధిత మంత్రులకు నష్టం పై నివేదించి పనులు త్వరగా పూర్తి అయ్యేలా కృషి చేస్తానన్నారు. కప్పల వాగు వరద ఉధృతికి మోతె గ్రామనికి చెందిన నర్సారెడ్డి మహేష్ రైతుల మొక్కజొన్న పంట 5 ఎకరాల్లో పూర్తిగా దెబ్బ తినడంతో వ్యవసాయ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు. పంట నష్టాన్ని ప్రభుత్వానికి నివేదించాలని అధికారులను ఆదేశించారు. ఇంకా రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని సమాచారం ఉంది కావున ప్రజలు ఎవరు కూడా నదులు, వాగులు, చెరువులు, కుంటల వద్దకు వెళ్లవద్దని ఎమ్మెల్యే ప్రజలను కోరారు.. చిన్న పిల్లలను,ప్రజలను కరెంట్ స్థంబాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరు ఎన్ని చెప్పిన ఇలాంటి సమయంలో ప్రజలే స్వీయ నియంత్రణ పాటించాలని కోరారు..

## పోతారం చెరువు రహదారి అర్ధాంతరంగా నిలిచిపోయిన పనులు - ప్రజలు నరకయాతనలో

కొడిమ్యాల, ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక):

చొప్పదండి నియోజకవర్గానికి చెందిన పోతారం చెరువు రహదారి సమస్యపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మైక్ దొరికితే గాంధీభవన్‌లో ఘోషణలు చేసే చొప్పదండి ఎమ్మెల్యే,ఈ ప్రాధాన్యత గల సమస్యపై మాత్రం మౌనం వహిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు.కరీంనగర్ నుంచి కొడిమ్యాల, గోవిందారం, కోరుట్ల వైపు వెళ్లే ప్రధాన రహదారి గత ఏడాది మట్టితో నింపి తాత్కాలికంగా నిర్వర్తించబడింది. అయితే ఇటీవల వర్షాలతో మట్టి



కొట్టుకుపోవడంతో రహదారి పూర్తిగా దెబ్బతిని, గత 10 రోజులుగా వాహన రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో స్థానిక గ్రామాల ప్రజలు నరకయాతనకు గురవుతున్నారు.ఈ నేపథ్యంలో ఇప్పటికైనా శాశ్వత పరిష్కారం చూపించకపోతే, రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా సడకు బంద్ చేపట్టాల్సి వస్తుందని రైతు ఐక్య వేదిక అధ్యక్షులు ఏలేటి నర్సింహా రెడ్డి హెచ్చరించారు.ప్రజల గోడులు పాలకుల చెవిలో పడకపోవడం విచారకరం అని పేర్కొన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని తక్షణమే రహదారి అభివృద్ధి పనులు చేపట్టాలని రైతు ఐక్య వేదిక డిమాండ్ చేసింది.

## కోరుట్ల- కరీంనగర్ వయా కొడిమ్యాల- గోవిందారం

బస్సు సేవలు పునరుద్ధరించాలని ప్రజల విజ్ఞప్తి

కొడిమ్యాల, ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక):

కొడిమ్యాల, మండల ప్రాంతాల ప్రజలు గోవిందారం ప్రాంతాల ప్రజలకు పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందని కొడిమ్యాల తాజా మాజీ సర్పంచ్ ఏలేటి మమత నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కోరుట్ల ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేసి, వయా కొడిమ్యాల వెళ్లే కోరుట్ల-కరీంనగర్ బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని కోరారు.కొద్ది కాలంగా ఈ మార్గంలో బస్సు రవాణా నిలిచిపోయి ఉండటంతో ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారని వినతిలో పేర్కొన్నారు. బస్సు సేవలు లేక ప్రజలు ప్రత్యామ్నాయ రవాణా సౌకర్యాలు వెదుకుతూ అధిక ఖర్చుతో నడుచుకుంటూ జీవనాధారాలు కొనసాగిస్తున్నారని వెల్లడించారు.ఈ మేరకు కొడిమ్యాల మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన తాజా మాజీ సర్పంచ్ ఏలేటి మమత - నర్సింహా రెడ్డి వినతి పత్రాన్ని డిపో మేనేజర్‌కు అందజేశారు. ప్రజల సౌకర్యార్థం తక్షణమే ఈ మార్గంలో బస్సు సర్వీసులను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.



## గణపతి నవరాత్రుల సందర్భంగా కోడిమ్యాల వివేకానంద నగర్ లో మహిళలు ఘనంగా కుంకుమ పూజలు



కోడిమ్యాల, ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక):

వివేకానంద నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కోడిమ్యాల పట్టణంలో జరుగుతున్న గణపతి నవరాత్రుల సందర్భంగా శుక్రవారం రోజున మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళ భక్తులకు కమిటీ సభ్యులు పూజా సామాగ్రి పంపిణీ చేశారు.అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మహిళలకు గణేష్ ఉత్సవ కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది.కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ, నవరాత్రుల సందర్భంగా ఆదివారం రోజు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.పూజా కార్యక్రమం అనంతరం చొప్పదండి ఎమ్మెల్యే సత్యం గణనాథుని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద నగర్ యూత్ గణేష్ మండపం నిర్వాహకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నారాయణ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు వివేకానంద నగర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన ఘాట్ ను పరిశీలించిన మట్టా దయానంద్



సత్తుపల్లి, ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి మండలం బేతుపల్లి చెరువులో గణేష్ నవరాత్రులు అనంతరం గణేష్ నిమజ్జన కార్యక్రమం కోసం ముందుగానే ప్రజలు సంరక్షణ నార్థం, బ్రైపల్లి ఘాట్ వద్ద ప్రస్తుత పరిస్థితులు శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ స్వయంగా పరిశీలించి అనంతరం అలుగు ను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, సీనియర్ నాయకులు దొడ్డా శ్రీను, అప్పారావు, సాయిలు, జయరాజు, సుభాని, శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మేజర్ ధ్యాన్ చంద్ జన్మదిన వేడుకలు



పెద్దపల్లి జిల్లా,ఆర్సి ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక)

సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో హాకీ పితామహుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదిన వేడుకలు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు జిల్లా యువజన క్రీడా శాఖ వారి ఆధ్వర్యంలో స్థానిక ఖేలో ఇండియా ఖో-ఖో సెంటర్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ అక్కపాక సురేష్ మాట్లాడుతూ,1928, 1932,1936 సంవత్సరంలలో జరిగిన ఒలంపిక్స్ క్రీడలలో తన కెప్టెన్ షిప్ లో అద్భుతమైన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి హాకీలో వరుసగా మూడుసార్లు బంగారు పతకాలు అందించారు.ఆగస్టు 29న ధ్యాన్ చంద్ జన్మదినాన్ని భారత ప్రభుత్వం జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహిస్తుందని అన్నారు.మహనీయుల ఆశయాలు కోసం అందరూ పాటుపడాలని కొనియాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దారుఢ్యనికీ ఎంతగానో దోహదపడతాయని తెలంగాణలోనే క్రీడాకారులు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ప్రాతినిధ్యం వహించి క్రీడా నైపుణ్యంతో ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దారని అన్నారు.ఈ సమావేశంలో స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమిరిశెట్టి తిరుపతి, ఖేలో ఇండియా ఖో- ఖో కోచ్, అంతర్జాతీయ బంగారు పతాక గ్రహీత గెల్లు మధుకర్ యాదవ్, సీనియర్ జర్నలిస్టులు సామల హరికృష్ణ ,కొమురవెల్లి భాస్కర్, ఫిజికల్ డైరెక్టర్లు తాండ్ర ప్రణయ్, ఎస్.కె ఇక్బాల్,బి. సత్యనారాయణ,రాజేష్ సీనియర్ క్రీడాకారులు అమిరిశెట్టి రాకేష్, సిద్ధ తిరుపతి,ఎల్లే రాజు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాష దినోత్సవం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 29

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో తెలుగు విభాగ అధ్యాపకులు ఇ.భార్గవి యం.దీపిక ఆధ్వర్యంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం. ప్రభాకర్ అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రభాకర్ మాట్లాడుతూ, తెలుగు కవి మరియు వ్యవహారిక భాషోద్యమ పితామహుడు "గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు"162 జయంతిని పురస్కరించుకుని కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని జరపుకోవడం అభినందనీయమని అన్నారు. గిడుగు రామ్మూర్తి తెలుగు భాషను ప్రోత్సహించడానికి ఆయన తన జీవితాంతం అవిశ్రాంతంగా కృషి చేశారని,తెలుగు భాష గొప్పతనాన్ని,చరిత్ర సంస్కృతి గురించి, భాష యొక్క అర్థాన్ని, పరమార్ధాన్ని తెలుసుకోవడంలో తెలుగు ఎంతగానో ఉపయోగపడుతుందని హితవు పలికారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు తెలుగు విభాగ అధిపతులను అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓ పాక ధర్మపురి,ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ వి.వాణి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్. వై.ఆంజనేయులు, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్. శ్రావణ్, డాక్టర్.ఆది విష్ణు, డాక్టర్. కె.వి.భిక్షమయ్య, ఎ.మనోహర్,బి.శ్రీనివాస్, మహేష్,కృష్ణ ప్రసాద్, శైలజ, జగన్నాథం, రవిందర్, రమ్య,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితర అధ్యాపక, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నిబంధనలు పాటించని స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలి.

## మాదిగ స్టూడెంట్ ఫోరం జిల్లా అధ్యక్షులు

– వడ్లకొండ సంజయ్ మాదిగ

మంచిర్యాల జిల్లా, తెలంగాణ పత్రిక, (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) ఆగష్టు 29:



నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న మంచిర్యాల పట్టణంలోని జన్మభూమి నగర్ లో గల పల్లవి మోడల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని మాదిగ స్టూడెంట్స్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ సంజయ్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వడ్లకొండ సంజయ్ మాదిగ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి పల్లవి మోడల్ స్కూల్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని అదేవిధంగా జీవో ఎంఎస్ నెంబర్ వన్ ప్రకారం ఎలాంటి కనీస సౌకర్యాలు లేకుండా కమర్షియల్ బిల్డింగ్లలో విద్యాబోధన చేస్తూ అట్టి పాఠశాల భవనము లో కింద గదులలో పాఠశాల తరగతులు నడిపిస్తూ పైన అంతస్తులో ఫ్యామిలు రెంటుకు ఉంటున్నారు. ఈ పాఠశాలకు ఎలాంటి ఫైర్ సేఫ్టీ ఆట స్థలం లేకుండా, సెట్ బ్యాక్ లేకుండా వారికి ఇష్టం వచ్చినట్టుగా పాఠశాలను నడిపిస్తున్నారు. పేరుకు మాత్రమే పత్రాలు,ఎలాంటి సౌకర్యాలు లేవు తక్షణమే పల్లవి మోడల్ స్కూల్ పైన చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారులను కోరుతున్నాం అన్నారు. లేనియెడల మాదిగ స్టూడెంట్ ఫోరం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలియచేసారు.

## ఖాళీగా ఉన్నా సీట్లకు స్పాట్ అడ్మిషన్లు

ప్రిన్సిపల్ ఏ శ్రీలత

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 29





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట లోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఇంటర్ మొదటి సంవత్సరం లో ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశం పొందడానికి సోమవారం రోజున స్పాట్ అడ్మిషన్స్ సౌకర్యం కల్పించబడుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ ఏ. శ్రీలత తెలిపారు ఆసక్తి గల వారు సోమవారం రోజు పాఠశాలలో సంప్రదించి స్పాట్ అడ్మిషన్స్ పొందవచ్చని తెలుపుతూ ఇట్టి అవకాశాన్ని మండలం లోని అన్ని గ్రామాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

## పార్లమెంటులో రైతుల సమస్యలపై గలమెత్తిన ఎంపీ వంశీకృష్ణ

పెద్దపల్లి జిల్లా,ఆర్సిఆగస్టు 29 (తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఇటీవల పార్లమెంటులో రైతుల సమస్యలపై గళం వినిపిస్తూ,ముఖ్యంగా యూరియా కొరతను ప్రస్తావించి కేంద్రాన్ని నిలదీసి,పెద్దపల్లి పార్లిమెంట్ రైతులకు యూరియా సరఫరా అందేలా చేశారు.పార్లమెంట్ సమావేశాలు ముగిసిన అనంతరం ఎంపీ వంశీకృష్ణ తొలిసారి పెద్దపల్లికి విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు శుక్రవారం ఘన స్వాగతం పలికారు.జేజేలతో ఆహ్వానించిన కార్యకర్తలు,రైతు సమస్యల కోసం అహర్నిశలు పోరాడుతున్నందుకు ఎంపీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు."రైతు సమస్యల కోసం మీరు చేసిన పోరాటం మా గర్వకారణం"అని కార్యకర్తలు భావోద్వేగంగా పేర్కొన్నారు.ఎంపీ కార్యకర్తలకు ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలుపుతూ,ఎల్లప్పుడూ రైతు పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్ష కిట్లు







– పేదల పక్షపాతిగా రాష్ట్రంలో ప్రజాపాలన

– కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కాటమయ్య కిట్ల పంపిణీలో మంత్రి పొంగులేటి

(తెలంగాణ పత్రిక ఆగస్టు 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

కూసుమంచి : ప్రమాదాల నివారణ కోసం కాటమయ్య రక్షక కిట్లను గీత కార్మికులు తప్పనిసరిగా వినియోగించాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి 80 మంది లబ్ధిదారులకు శుక్రవారం కాటమయ్య కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... కల్లుగీత కార్మికులకు పూర్తి స్థాయిలో కాటమయ్య రక్షక కిట్లను అందించే దిశగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా కుల వృత్తులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల, కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కిట్ల పంపిణీ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఈత చెట్లు ఎక్కే సమయంలో కార్మికులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా సాంకేతికంగా, శాస్త్రీయంగా కాటమయ్య రక్షక కిట్లను తయారుచేయడం జరిగిందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు భరోసా కల్పించామని అన్నారు. రైతులకు మద్దతుగా 21 వేల కోట్లతో 2 లక్షల వరకు పంట రుణమాఫీ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ, క్వింటా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిన రేషన్ కార్డు సమస్యలను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కరించి 7 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. పేదలకు అండగా ఉండే మన ప్రభుత్వం మొదటి విడత నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని అన్నారు. రాబోయే రోజులలో ప్రతి ఒక్క అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. గీత కార్మికుల సమస్యల తొలగించేందుకు ప్రభుత్వం భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి, కూసుమంచి మండల తహసీల్దార్ రవి కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపద సమయంలో కేటీఆర్ రాజకీయాలు మాట్లాడటం సిగ్గుచేటు

-కేటీఆర్ మాటలపై కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం

గంబీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 29





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, బీసి అదికార ప్రతినిధి పర్శ హన్మండ్లు హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతు గురువారం రోజున నర్మాల సంఘటనలో మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కేటీఆర్ మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండించారు అధిక వర్షాలు కురవడంతో అప్పర్ మనేరు పొంగిపొర్లి ప్రధాన రహదారులు పూర్తిగా మూసుకుపోయాయి ఆ మధ్యలో చిక్కుకున్న ఐదుగురు రైతులు తీవ్ర ఇబ్బందులు ఉంటే ఇక్కడి శాసనసభ సభ్యుడిగా ఉండి సంఘటన జరిగి దాదాపు 36 గంటలు గడిచిన అటువైపు కన్నెత్తి చూడని కేటీఆర్ ఆలస్యంగా వచ్చి రాజకీయ విషయాలు ప్రస్తావించడం సిగ్గుచేటు అన్నారు ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ వెను వెంటనే స్పందించి హెలిక్యాప్టర్ తెప్పించి మధ్యలో చిక్కుక పోయిన ఐదుగురు రైతులను రక్షించి తన కాన్వాయిలో ఆస్పత్రికి తీసుకెళ్లి దగ్గరుండి చికిత్స చేయించి వారి స్వగ్రామమైన నర్మాల గ్రామంలో గల ఇంటిలో వదిలేసి యోగక్షేమాలు తెలుసుకొని అలాగే నది ప్రవాహంలో కొట్టుకపోయిన నాగయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి కాంగ్రెస్ పార్టీ పూర్తి అండదండగా ఉంటుందని భరోసా కల్పించారు, స్థానిక ఎమ్మెల్యే మాత్రం అందరూ శోకసముద్రంలో ఉండగా కేటీఆర్ మాత్రం రాజకీయం ప్రస్తావించడం సిగ్గుచేటు అన్నారు కామారెడ్డి సిద్దిపేట మధ్యలో గల లింగన్నపేట గంభీరావుపేట వంతెన గత ప్రభుత్వం బి.ఆర్.ఎస్ కేటీఆర్ అద్వార్యంలోనే కూల్చివేశారన్న సంగతి మీకు తెలియదా అని ఘాటుగా ప్రశ్నించారు 10 సంవత్సరాల మీ ప్రభుత్వ హయాంలో బ్రిడ్జి నిర్మించకపోవడం దురదృష్టకరం అన్నారు నర్మల అప్పర్ మానేరు డ్యాం కు మీరు చేసిన ఘన కార్యమేందో తెలుపుతారా అంటు మండిపడ్డారు, సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అయి ఉండి ఇంతవరకు గంభీరావుపేటకు మీరు చేసిన అభివృద్ధి శూన్యమని వ్యాఖ్యానించారు అభివృద్ధి పేరిట గత పదిహేళ్లుగా ఈ రాష్ట్ర ప్రజలను వంచించి మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదేనన్నారు, రాష్ట్ర ప్రయోజనాల కంటే కేటీఆర్ కు వచ్చే కమిషన్ లే ముఖ్యమని భావించిన నీచమైన ఆలోచన పరులు కేటీఆర్ అని వ్యాఖ్యానించారు ఇకనైనా ప్రజలతో మమేకమై ప్రజల యోగ క్షేమాలు తెలుసుకొని ఇక్కడి అభివృద్ధి కోసం పనిచేయలన్నారు, లేదని మొండిగా ప్రవర్తిస్తే ఈ ప్రాంత వాసులు ఎక్కడికక్కడ అడ్డుకొని కేటీఆర్ ను నిలదీస్తారని ప్రజలు మిమ్ములను గ్రామాలలో తిరుగనివ్వరని ఘాటుగా విమర్శించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, డైరెక్టర్ ఎడ బోయిన ప్రభాకర్, రాజనర్సు పార్టీ సోషల్ మీడియా శంకర్, పార్టీ సీనియర్ నాయకులు లచ్చయ్య, బంగ్లా రాజు గౌడ్, ప్రవీణ్, రాజశేఖర్ నాంపల్లి, నర్సయ్య, రామచంద్రారెడ్డి, ప్రసాద్ రావు మల్లయ్య యాదవ్, ప్రసాద్, మహేష్ ప్రవీణ్ ,బాబు, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు బిల్లుల పైన విచారణ చేపట్టాలి

-రూ. 3 కోట్ల పనికి ...40నుండి 50 లక్షలు తేడా

ముధోల్,29ఆగస్టు(తెలంగాణ పత్రిక)



ఉపాధి హామీ సీసీ రోడ్ల తప్పుడు బిల్లులను చేసిన బాధ్యులపైన కఠినమైన చర్యలను తీసు కోవాలని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ ఎజాజోద్దీన్,మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్, కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ముధోల్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద పూర్తిచేసిన సీసీరోడ్ల బిల్లులపై అవకతవకలు జరగడంతో విజిలెన్స్ విచారణను చేపట్టాలన్నారు.గత మార్చ్ వరకు సీసీ రోడ్డు, డ్రైనేజీల నిర్మాణానికి సుమారు రూ.3 కోట్లను మం జూరు చేసిందన్నారు. దీంట్లో సుమారు 40 నుండి 50 లక్షల వరకు అవినీతి అవకతవకలు చోటు చేస్తుకొన్నట్లు ఆధారాలతో ఆరోపించారు.ఒకే గ్రామం లో సీసీ రోడ్లకు క్యూబిక్ మీటర్ రూ.6096నుండి 7060 పంచా యతీ రాజ్ ఇంజనీరింగ్ అధికా రులు ఎంబీలో రికార్డు చేయడం జరిగిందన్నారు.260 క్యూబిక్ మీటర్ల పనులు కాగా రూ.600 చొప్పున రూ. 156000 తేడా జరిగిందని ఆధారాలతో చూపించారు.దీంతో ఎంబిలో వ్యత్యాసం చేయడం వల్ల కాంట్రాక్టర్ కు లాభం చేకూరుతుందన్నారు. అధికారులు ఇష్టానుసారంగా రేట్లను పెంచడం సరికాదన్నారు. తప్పుడు బిల్లులపై విచారణ చేపట్టి సీసీ రోడ్డు డ్రైనేజీల బిల్లులను చెల్లించవద్దని ప్రభుత్వాన్ని కోరారు. తప్పుడు బిల్లులు చేసిన అధికారులను శాశ్వతంగా ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. బిల్లుల వ్యత్యాసంపై జిల్లా కలెక్టర్,పంచాయతీ కమి షనర్ దృష్టికి తీసుకెళ్తామని వారు పేర్కొన్నారు.ముధోల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి హయాంలో ముధోల్ మండలా న్ని అభివృద్ధి చేశానని సురేందర్ రెడ్డి తెలిపారు. గత 7 సంవ త్సరాలు పిఏసిఎస్ చైర్మన్ గా, మా తల్లి సరోజన రెడ్డి జడ్పిటి సిగా పనిచేశారన్నారు. 10 సం వత్సరాల కాలంలో ఎలాంటి అవినీతి చేయలేదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ లు రాంరెడ్డి,రాజేందర్ రెడ్డి, సాయినాథ్, సయ్యద్ ఖాలిద్,నాయకులు రవిందర్ రెడ్డి,సమీ, నరేష్,బషిర్, కిష్ట య్య,మైసాజీ, గౌతమ్,విఠల్ రేడ్డి , ప్రవీణ్ రెడ్డి,రాజారెడ్డి,ది గంబర్, వంశీ, సుధాకర్,నాగేష్ పటేల్ తో పాటుతదితరులు పాల్గొన్నారు.

### పాత పాల్వంచ గణేష్ మండపంలో వైభవంగా కుంకుమార్చన - పూజల్లో పాల్గొన్న

రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండల కేంద్రంలోని. పాత పాల్వంచ గడియ కట్టలోని గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వైభవంగా సామూహిక లలితా సహస్ర కుంకుమార్చన పూజలు నిర్వహించారు. పూజారి కందాళ సింహాద్రి ఆనంద కుమారాచార్యులు, మహిళలచే కుంకుమ పూజ చేయించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఉత్సవ కమిటీ సభ్యులు బర్ల అన్వేష్, కొండపల్లి నాగరాజు, రొండ్ల శంకర్ రెడ్డి, బట్ట సాగర్, మాడి శెట్టి జయంత్, బట్ట మణికంఠ, బూతం జగన్, గూడపాటి ప్రవీణ్, కట్టా శ్రీను, పిల్లల బాలాజీ, కమిటీ సభ్యులు, ఏరియా పెద్దలు, మహిళా భక్తులు,పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర

-జిల్లా కలెక్టర్.పి ప్రావిణ్య
-విద్యార్థులు దారి తప్పకుండా క్రమశిక్షణతో ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది

సంగారెడ్డి ఆగస్ట్ 29 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

చౌటకూర్ బస్తీ దావఖాన , ఆకస్మిక తనిఖీ సంగారెడ్డి జిల్లా చౌటుకూరు మండలం లో జరిగిన భావి సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన చౌటకూర్ లో కలెక్టర్ ఆకస్మిక పర్యటన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చోటాకూర్ లోని బస్తీ దావఖాన,అంగన్వాడి కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. మండల కేంద్రమైన చోటాకూర్ లోని బస్తీ దవాఖాన ద్వారా రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఆసుపత్రిలో మందుల లభ్యత, జ్వర చికిత్స రికార్డులను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. దావఖాన ద్వారా రోగులకు మెరుగైన వైద్య చికిత్స లందించాలని , సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామ పంచాయతీల సిబ్బందితో కలిసి అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం ను కలెక్టర్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల ఆరోగ్యం, బరువు విరువరాలను



కలెక్టర్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా. గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారం నాణ్యతను పరిశీలించారు . భోజనం చేస్తున్న చిన్నారులను చూసి కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం చోటాకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు . పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాల లభ్యత, డిజిటల్ బోధన విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. బావి భారత్ నిర్మాణం తరగతి గదుల్లోనే అవుతుందన్న బాపూజీ కలలను నిజం చేయాలని సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేని కలెక్టర్



అన్నారు. ఉపాధ్యాయులు తమ విద్యార్థులలో క్రమశిక్షణను పెంపొందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో జరుగుతున్న డిజిటల్ బోధన విధానాన్ని ఉపాధ్యాయులు విద్యార్థుల పై అమలు చేస్తున్న ముఖ గుర్తింపు హాజరు విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యా,వైద్య రంగాల్లో నాణ్యమైన సేవలు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ,పంచాయతీరాజ్ అధికారులు , వైద్యాధికారులు , ఉపాధ్యాయులు,శిశు సంక్షేమాధికారులు ,తదితరులు పాల్గొన్నారు .

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలి

-బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామ్ రెడ్డి



దేవరుప్పుల, ఆగస్టు 29 ( తెలంగాణ పత్రిక):

స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలని బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పల్ల సుందర్ రామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం దేవరుప్పుల మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మమాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా రూపాకల్పనలో ప్రభుత్వం అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని, పార్టీ నాయకులు ఓటర్ లిస్ట్ తో గ్రామంలో ఇంటి ఇంటికి తిరిగి ఓటు హక్కు ఉందో లేదో అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలన్నారు. కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ ఇంచార్జి లు, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ లో జంపన ప్రతాప్ ప్రత్యేక పూజలు

సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్29తెలంగాణ పత్రిక

:గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జంట నగరాల్లో ప్రసిద్ధి చెందిన సికింద్రాబాద్ లోని గణేష్ టెంపుల్ ను కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ చైర్మన్ అరవింద్ యాదవ్,ఆలయ కమిటీ సభ్యులు జంపన ప్రతాప్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అరుణ్ యాదవ్,ప్రభుగుప్తా,అశోక్ ముదిరాజ్,వర ప్రసాద్,ఆలయ కమిటీ సభ్యులు,ముకేశ్ యాదవ్,క్రాంతి,ఇతర కమిటీ సభ్యులు తదితరు పాల్గొన్నారు..

రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని దర్శించుకున్న పలువురు..



న్యూ బోయినపల్లి ప్రభుత్వ బాలుర పాఠశాల సమీపంలోని విద్యా గణపతి ఆలయం ఆవరణలో రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర మండపాన్ని కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు,యాదవ సంఘం



సభ్యులు,మర్రి రాంరెడ్డి,పరిసర కాలనీ వాసులు పలువురు సందర్శించి విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసారు.ఈ కార్యక్రమం లో అరుణ్ యాదవ్,రాజేష్ యాదవ్,మాల్యాద్రి, రాముగౌడ్,నరేందర్ రెడ్డి,చంద్రశేఖర్,శశిధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

## సాదాబైనామాపై హైకోర్టు స్టే ఎత్తివేయడంతో రైతు కళ్ళల్లో ఆనందం, హర్షాతిరేకాలు

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.సాదాబైనామాపై హైకోర్టు విధించిన స్టేను ఎత్తివేయడంతో రైతుల్లో హర్షాతిరేకాలు, కళ్ళల్లో ఆనందం వ్యక్తం అయిందని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. పాల్వంచ మండల రెవిన్యూ అధికారి కార్యాలయంలో శుక్రవారం,కొత్వాల,తో పాటు కాంగ్రెస్ నాయకులు,తహసీల్దార్ దారా ప్రసాద్,తో సాదా బైనామా విధానాలపై చర్చించారు. ఈ సందర్బంగా,కొత్వాల మాట్లాడుతూ రెవిన్యూ వ్యవస్థలో బి.ఆర్.ఎస్, ప్రభుత్వం చేపట్టిన ధరణి పోర్టల్ తో రాష్ట్ర రైతులందరూ అనేక భూ సమస్యలతో ఎన్నో ఇబ్బందులకు గురి అయ్యారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధరణి రద్దు చేసి, భూభారతి చట్టం తీసుకువచ్చిందనీ, రైతు సదస్సులు ఏర్పాటు చేసి, వారినుండి దరఖాస్తులు సేకరించిందన్నారు. సాదాబైనామాతో త్వరలో రైతుసమస్యలు తీరనున్నాయనీ, భూసమస్యలకు పరిష్కారం లభించనున్నదన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ సహకార శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,కు, కాంగ్రెస్ మంత్రి వర్గానికి తెలంగాణా రాష్ట్ర రైతుల పక్షాన,కొత్వాల, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఆర్.ఐ నళిన్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలె జానకి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఎల్. డి. ఎం. కో ఆర్డినేటర్ బద్ది కిషోర్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, దారా చిరంజీవి కలగట్ల నాగిరెడ్డి, ఉండేటి శాంతివర్ధన్ అలెక్స్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకోవాలి



-పోలీస్ స్టేషన్ నందు రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి.
-పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ త్వరితగతిన బాధితులకు న్యాయం చేయాలి.
-విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలి
-కోర్టు డ్యూటీ అధికారి విధులను పూర్తిగా పర్యవేక్షించాలి.
-మండల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ ప్రతిరోజు నిర్వహించాలి.
-రాత్రి సమయాలలో ఫింగర్ ప్రింట్ పరికరం ద్వారా తనిఖీలు నిర్వహించాలి.
-బైండోవర్లు చేస్తూ నేర నియంత్రణ చర్యలు చేపట్టాలి.
-సిరికొండ పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఆగస్టు 29 :-

గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో సంబంధాలను మెరుగుపరుచుకుంటూ ఎలాంటి సమాచారాన్నైనా క్షణాల వ్యవధిలో తెలుసుకొని శాంతిభద్రత సమస్యలు తలెత్తకుండా, రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. ఈరోజు సిరికొండ పోలీస్ స్టేషన్ ను



పరిశీలించిన జిల్లా ఎస్పీ సిబ్బందిని ఉద్దేశించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ పాల్గొనడం జరిగింది. మొదటగా పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి పరిశుభ్రతతో పోలీస్ స్టేషన్ నిర్వహణను ఉంచుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఉన్న వాహనాల కేసుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తూ పోలీసుల పట్ల గౌరవాన్ని పెంపొందించే విధంగా విధులను నిర్వర్తించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న ప్రతి ఒక్క రికార్డును పరిశీలించి ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. ముఖ్యంగా చోరీ కేసుల నందు దర్యాప్తు వేగవంతం చేసి, దొంగలను పట్టుకుని బాధితులకు తగు న్యాయం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నూతన పోలీస్ స్టేషన్ కావున సిబ్బంది అందరితో సరైన క్రమంలో విధులను నిర్వర్తిస్తూ ఎలాంటి జాప్యం లేకుండా నిర్వహణ సక్రమంగా ఉండాలని ఆదేశించారు. కోర్టు డ్యూటీ అధికారి తో ప్రతివారం సమావేశం ఏర్పాటు చేసి కోర్టులలో స్టేషన్ కేసుల దర్యాప్తు



వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని కేసుల నందు శిక్షలు పడే విధంగా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్ నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. రానున్న లోక్ అదాలత్ నందు పెండింగ్ లో ఉన్న పేటీకేసులను పూర్తి చేసే విధంగా కృషి చేయాలన్నారు. రాత్రి సమయాలలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఫింగర్ ప్రింట్ పరికరం ద్వారా తనిఖీలు నిర్వహించాలని దొంగతనాలను, నేరాలను అరికట్టడానికి ఈ చర్యలు కీలకంగా వ్యవహరిస్తాయి అన్నారు. వీలైనంతవరకు సిబ్బందికి వారాంతపు సెలవులు కేటాయించేలా సిబ్బంది విధులు సరిచేయాలన్నారు. ముఖ్యంగా మండల పరిధిలో నేరాలకు ప్రోత్సాహం అయ్యే విధంగా ఉండేటువంటి గుడుంబా తయారీ ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా ఉండాలని అవసరమైతే బైండోవర్ నిర్వహిస్తూ కట్టడి చేయాలని సూచించారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ బాధితుల పట్ల అవగాహన కల్పిస్తూ, సీఈఐఆర్ ను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడా సీఐ బండారి రాజు, సిరికొండ ఎస్ఐ ఎస్ పూజ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కౌసల్య దేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భాధితులకు చేయూత

భిక్నూర్, ఆగస్ట్ 29 ( తెలంగాణ పత్రిక )



కౌసల్య దేవి ఫౌండేషన్ సహకారంతో బి ఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సార్ ఆశీస్సులతో గత రెండు రోజుల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భిక్నూర్ పాత హరిజన వాడలో పెంకుటిల్లులోకి నీరు వచ్చి చేరడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఈ విషయం తెలుసుకున్న పెద్ద బచ్చుగారి జ్ఞాన ప్రకాష్ రెడ్డి తన సొంత ఖర్చుతో ప్రతి ఇంటికి రైన్ ప్రూఫ్ టాపర్లు పంపిణీ చేశారు.. దీనిలో భాగంగా మాజీ సర్పంచ్ తునికి వేణు. బోండ్ల రామచంద్రం,టెంపుల్ చైర్మన్ అందే మహేందర్ రెడ్డి. బి ఆర్ఎస్ నాయకులు డప్పు రవి, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ఉన్నారు.ప్రజలు బి ఆర్ఎస్ పార్టీకి తోడుగా ఉంటామని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# తమ్మర సిపిఐ గ్రామశాఖ ఆధ్వర్యంలో సురవరం కు ఘన నివాళులు.



కోదాడ: ఆగస్టు 29 ( తెలంగాణ పత్రిక )

సీపీఐ జాతీయ నాయకుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం నిరుపేదలకు, బహుజనులకు, భారత కమ్యూనిస్ట్ పార్టీకి తీరని లోటని కమ్యూనిస్టు పార్టీ కోదాడ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని తమ్మర బండ పాలెం లో కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్వర్గీయ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమంతరావు పాల్గొని సురవరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి రాజకీయాల నుంచి జాతీయ రాజ కీయాల వరకు తన చివరి శ్వాస వ రకు రాజీపడని నిరాడంబర జీవి తం , తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారని గుర్తు చేశారు ఏఐఎస్ఎఫ్ నుంచి కమ్యూనిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసినా, ఏనాడూ అహంకారం,అహంభావం తన దరిదాపుల్లోకి రానయకుండా సామాన్య జీవితం గడిపిన గొప్ప నాయకుడు అని కొనియాడారు తమ్మర గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బొల్లు ప్రసాదు, ఏఐటియుసి ప్రాంతీయ నాయకులు పోతురాజు సత్యనారాయణ ,సిపిఐ సీనియర్ నాయకులు గొట్టిముక్కల కోటి నారాయణ , కమతం పుల్లయ్య, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు కొండ కోటేశ్వరరావు, నిడికొండ రామకృష్ణ, సిపిఐ నాయకులు పసుపులేటి గోవిందరావు, బత్తినేని శ్రీనివాసరావు, రాయపూడి కాటమరాజు, గోసు దిబ్బయ్య, మల్లారెడ్డి గూడెం బాబు, తదితరులు పాల్గొన్నారు.

# కిషోర్ గణేష్ వద్ద ప్రత్యేక పూజలు



ముధోల్,29ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండలం కేంద్రంలోని కోలిగల్లీ లో యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన కిషోర్ గణేష్ ప్రతిరోజు భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజ లను చేసే మొక్కులను తీర్చుకుంటు న్నారు. శుక్రవారం వేదపండితులు శివ చరణ్ స్వామి ఆధ్వర్యంలో వినా య కునికి వేద మంత్రోచ్చారణల తో పూజలను నిర్వహింపజేసి హారతి కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భం గా హారతులతో మహిళలు సామూ హికంగా విఘ్నేశ్వరునికి పూజలను చేసి మొక్కులను చెల్లించుకున్నా రు. దీంతో కాలనీకి చెందిన ఉపాధ్యా యులు గుడ్లోల్ల దేవేందర్ గణపయ్య కు కుటుంబ సమేతంగా హారతి కార్యక్రమంలో పాల్గొని పూజలను చేసిన అనంతరం అన్నదాన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. ప్రతిరోజు కిషోర్ గణేష్ వద్ద సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలను యూత్ సభ్యులు ఏర్పాటు చేస్తున్నారు.

# సీఎం సహాయనిది చెక్కు అందజేత

-తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా



శివంపేట/తెలంగాణ పత్రిక 29

శివంపేట మండలం బిజిలిపూర్ గ్రామానికి చెందిన మొండి నర్సింలు ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి సహకారంతో తాజా మాజీ జెడ్పిటిసి పుబ్బ మహేష్ గుప్తా సహకారంతో బాధితుడికి 51000 వేల రూపాయలు సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్ద గల లక్ష్మీ నరసయ్య,, ఫాజిల్ దొడ్ల అశోక్ ముయ్యడి సింహం, తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం అయ్యగారు సస్పెన్షన్ అన్యాయం

సస్పెన్షన్ ఎత్తివేయాలని ఈవో ని నిలదీసిన స్థానిక ప్రజలు.

ట్రస్టు చైర్మన్,కమిటీ సభ్యుల వివరణ దేవాదాయ శాఖ అధికారులు తీసుకొకపోడం కొసమెరుపు.

మణుగూరు ఆగష్టు 29, తెలంగాణ పత్రిక.





మణుగూరు కు చెందిన శ్రీ నీలకంఠేశ్వర స్వామీ దేవస్థానం అర్చకుల సస్పెన్షన్ పై పలు సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. మండలంలోని శ్రీ నీలకంఠేశ్వర స్వామీ దేవస్థానం లో ప్రధాన అర్చకుడిని సస్పెండ్ చేసిన దేవాదాయ శాఖక అధికారులపై స్థానిక ప్రజలు, శివ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత 30 ఏళ్లుగా ప్రధాన అర్చకుడిగా సేవలు అందిస్తున్న అయ్యగారు పై, తాగుబోతు ముద్ర వేయడమే కాకుండా , ఆలయం లో మద్యం బాటిళ్లు కనబడినట్లు ఆరోపణలు చేసి ఈవో సస్పెన్షన్ ఆదేశాలు జారీ చేయడం తో, గ్రామస్తులు, కమిటీ సభ్యులు, భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధికారిపై మండిపడుతూ విచారణ లేకుండా సస్పెన్షన్ ఆదేశాలు ఎలా జారీ చేస్తారని హెచ్చరిస్తూ, అయ్యగారి పై సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరుతూ ఈవోని నిలదీయడం తో,తానేలాంటి ఎంక్వయిరీ చేయలేదని ఆయన ఒప్పుకున్నట్టు గ్రామస్థులు తెలిపారు. అంతేకాకుండా కమిటీ చైర్మన్, సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం గమనార్హం అని పేర్కొన్నారు.గ్రామస్థుల మాటల్లో,ఇప్పటివరకు అయ్యగారు త్రాగి పూజలు నిర్వహించినట్లు ఎప్పుడూ చూడలేదని అన్నారు. ఘటన వెనక పెద్ద కుట్ర దాగి ఉందని స్థానిక ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కమిటీ చైర్మన్ కూడా స్పందిస్తూ, "ఇది ఒక ఉద్దేశపూర్వక ప్రణాళిక. త్వరలోనే నిజాన్ని బయట పెడతాం" అని తెలిపారు. దేవాదాయ శాఖ అధికారి వీడియోలు బయటకు ఎలా వెళ్లాయని అడిగితే, సమాధానం చెప్పకుండా దాటవేయడం తో స్తానికులకు, శివాలయం ట్రస్టు సభ్యులకు మరింత అనుమానాలకు దారి తీస్తోంది.ఏటువంటి ఆధారాలు లేకుండా అర్చకుడిని సస్పెండ్ చేయడం అన్యాయం" అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుమాస్తా, వాచ్మెన్ ఈ కుట్రకు కారణమని ఆరోపిస్తూ, తక్షణమే నిజానిజాలు వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు. లేదంటే రానున్న రోజుల్లో ఆందోళనలు తీవ్ర తరం చేస్తామని శివాలయం గ్రామ ప్రజలు అదికారులనుభేచ్చరించారు.

# సాయిరాం యూత్ గణేష్ ఉత్సవ సమితి 50 వ వార్షికోత్సవ వేడుకలు

- ఘనంగా కుంకుమ పూజ కార్యక్రమం

-సామూహిక అన్న ప్రసాద భోజన కార్యక్రమం

భీమారం ఆగస్టు 29 తెలంగాణ పత్రిక



భీమారం మండల కేంద్రం లోని రావి చెట్టు కాలనీ లో సాయిరాం యూత్ గణేష్ ఉత్సవ సమితి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న 50 వ గణేష్ నవరాత్రి వార్షికోత్సవ మహోత్సవ వేడుకలలో భాగంగా శు క్రవారం రోజు కుంకుమ పూజ కార్యక్రమం మరియు సామూహిక అన్న ప్రసాద భోజన కార్యక్రమాలు నిర్వహించారు. ఇవాళ్ళ 50 సంవత్సరాల వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషం గా ఉందనీ కమిటీ సభ్యులు తెలిపారు. గణేష ని వేడుకలు ప్రారంభం అయినా 50 సంవత్సరాలు గా నిరంతరాయంగా నవరాత్రి ఉత్సవాలు జరపడం సంతోషంగా ఉందనీ స్వామి వారికి ప్రతి రోజు ప్రత్యేక పూజ, భజన కార్యక్రమాలు, రుద్రాభీషేకం, పుష్పాభీషేకం వంటి పూజ కార్యక్రమాలు నిర్వహించినున్నట్లు సాయిరాం యూత్ ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు. యూత్ ఒక తరం నుండి మరోక తరానీకి భాద్యత గా ఈ ఉత్సవాలు ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుతున్నట్లు సాయిరాం యూత్ ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు. భీమారం మండల ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో , పాడి పంటలతో వర్ధిల్లాలనీ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో సాయిరాం యూత్ ఉత్సవ సమితి సభ్యులు,భక్తులు,గ్రామ ప్రజలు, కాలనీ వాసులు అదీక సంఖ్య లో పాల్గొన్నారు.

# చల్లూరు లో సంబరాలు.. ఏసీబీ వలలో చిక్కిన గ్రామ కార్యదర్శి నాగరాజు

-రూ 20,000 లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన కార్యదర్శి.

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 30 ( తెలంగాణ పత్రిక)





వీణవంక మండలం చల్లూరు గ్రామ కార్యదర్శి కుంభం నాగరాజు, ఇంటి పర్మిషన్ కోసం రూ 20,000 లంచం తీసుకుంటుండగా గురువారం ఏసిబి అధికారులు పట్టుకున్నారు. చల్లూరు గ్రామంలో ఎసిబి అధికారులు, లంచగొండి అధికారిని పట్టుకోగానే, గ్రామస్తులు ఆనందం వ్యక్తపరుస్తూ, టపాసులు కాల్చారు. ఏసీబీ డిఎస్పి అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ.. బాధితుల నుంచి ఇంటి పర్మిషన్ కొరకై, 20వేల రూపాయలను తీసుకుంటుండగా, గ్రామ కార్యదర్శి ఐన కుంభం నాగరాజును రెడ్ హ్యాండ్ గా పట్టుకోవడం జరిగిందన్నారు. అధికారులు ఎవరైనా, లంచం అడిగినట్లయితే, వెంటనే 1064 నంబరుకు డయల్ చేయండి అని, మీకు ఎల్లప్పుడూ మేము అందుబాటులో ఉంటామన్నారు. ప్రతి అధికారి ప్రజలు చెల్లించే సుంకములతో జీతాలు తీసుకుంటున్నామని, నీతి నిజాయితీగా ప్రజలకు సేవలు అందించాలన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామంలో గ్రామ కార్యదర్శి ఆగడాలు రోజురోజుకు శృతి మించాయని, ప్రతి చిన్న పనికి పెద్ద పనికి పైసలే, కావాలంటూ గ్రామ ప్రజలను మానసికంగా హింసించారని, దాదాపుగా కోటి రూపాయల వరకు వసూలు చేసి ఉంటారని, గ్రామాల అభివృద్ధిలో గ్రామ కార్యదర్శి పాత్ర కీలకమని, నీతి నిజాయితీగా ఉండే అధికారి రావాలని కోరుతున్నారు.

# "తెలుగు భాషా దినోత్సవం ప్రాథమిక పాఠశాల రాయికోడులో ఘనంగా నిర్వహించారు

సంగారెడ్డి ఆగస్టు 29(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......



సంగారెడ్డి జిల్లా రైకోడ్ మండలంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో తెలుగు భాష దినోత్సవం ఏర్పాటు చేసుకున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కీలకపాత్ర పోషిస్తారని తెలపడం జరిగినది. విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా ఉపాధ్యాయులు కీలకంగా ఉంటారని అలాంటప్పుడు భావి సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారు, మండల కేంద్రమైన రైకోడ్ లో చోటుచేసుకున్నటువంటి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కీలకమని తెలుపగా, పాఠశాలలో పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాల బాధ్యతలు ఉన్నటువంటి భావితరాలకు ఉపాధ్యాయులేనని బాపూజీ కలలను నిజం చేయాలని సమాజ నిర్మాణాలు ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని తరగతి గదిలోనే విద్యార్థులు ప్రజాస్వామ్యంలోకి వస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు తమ విద్యార్థులలో క్రమశిక్షణ పెంపొందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల అన్నారు ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న డిజిటల్ బోధన కూడా విధానాన్ని ఉపాధ్యాయులు అమలు చేస్తున్న గుర్తింపు హాజరు విధానాన్ని తెలపడం కూడా నైపుణ్యాన్ని పెంపొందించడం అని వారు గ్రహించాలని తెలిపారు. ఇలాంటి అప్పుడు ఉపాధ్యాయులు అందరూ హాజరై విద్యార్థులకు తెలుగు భాష నందు జరుపుకోవడం జరిగినది. పొట్టి శ్రీరాములు తెలిపినటువంటి భాషలందు వేల తెలుగు భాష లెస్స అనే పదాన్ని గుర్తు చేసుకుంటూ తెలుగు భాష దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సల్మా, తస్లీమా, యాదవ్ శోభ, శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం తో పాటు దేహదారుఢ్యం పెంపొందుతుంది

ప్రిన్సిపల్ సి. హెచ్ మంగ

లక్షెట్టిపేట, ఆగస్టు 29 తెలంగాణ పత్రిక :






క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు దేహదారుఢ్యం పెంపొందుతుందని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ మంగ అన్నారు. శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని గత రెండు రోజులుగా నిర్వహించిన ఇంట్రా మ్యూరల్ అథ్లెటిక్ పోటీలు గురువారంతో ముగిసాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మంగ మాట్లాడుతూ ధ్యాన్ చంద్ హాకీ ఆటలో తన ప్రతిభను చాటి ఒలింపిక్స్ లో మన దేశానికి బంగారు పథకాలను సాధించి పెట్టాడని కొనియాడరు. క్రీడాకారులు అంతా గ్రామీణ స్థాయి నుండి వచ్చిన వారే అన్నారు. విద్యతో పాటు మీరు కూడా క్రీడల్లో రాణించి దేశానికి ప్రాతినిత్యం వహించేలా కష్టపడాలని సూచించారు. అనంతరం అత్తిలిటీ పోటీలలో గెలుపొందినక్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఏటీపీ తిరుమల్, డి డబ్ల్యూ వాణి, పీడీ నాంపల్లి, పిఈటీ రాజేష్, ఉపాధ్యాయసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# పాయం ప్రజా నాయకుడు

-అభివృద్ధి లో దూసుకుపోతున్న పినపాక నియోజక వర్గం.

-శరవేగంతో ఇందిరమ్మ ఇల్లకు శంకుస్థాపనలు..

-సంతోషం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు.

మణుగూరు ఆగష్టు 29, తెలంగాణ పత్రిక.

గతం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో నిరు పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి,ప్రతి ఇంటికి అరవై వేల రూపాయలు నిర్మాణం కోసం అందించిన విషయం అందరికీ తెలిసిందే. ఇప్పటికీ ఆనాటి ఇందిరమ్మ ఇల్లు ప్రతి గ్రామంలో మనకు దర్శనమిస్తూనే ఉంటాయి. అయితే కొత్తగా ఆనాడు టి అర్ ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని చెప్పి నిర్మాణం చేపట్టింది. అయితే పూర్తయిన ఇండ్లను పేద ప్రజలకు అందించకుండా, శిథిలావస్థకు చేరే విధంగా డబల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్లక్ష్యం చేసి వాటిని గాలికి వదిలేసారు. పాడుబడ్డ డబల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో తాత్కాలికంగా శుభ్రం చేసుకుని ప్రస్తుతం వలస వచ్చిన ఆదివాసీలు, గిరిజనేతరులు అందులో చేరి జీవనం కొనసాగిస్తున్నారు. గత కాలంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి గద్దెనెక్కి, తీరా పేదలకు ఇచ్చిన మాట నిలబెట్టు్కోలేక పోయింది. కనీసం నిర్మాణం జరిగిన ఇళ్లను పేదలకు పంచక పోవడం తో ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించి గత ఎన్నికల్లో ఓటు ద్వార ప్రభుత్వాన్ని గద్ద దింపింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ పేదలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు చేరవేసి తద్వారా నలభై సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీ పథకాలను అమలు చేయడంలో నియోజకవర్గ ఎమ్మెల్యేలు మంత్రులు నిర్విరామ కృషి తో ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను పరిష్కరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ విధివిధానాలను మరింత పటిష్టత పరుస్తూ రాబోయే రోజుల్లో మరొసారి కాంగ్రెస్ పార్టీ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే దిశగా పయనిస్తోంది. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గం లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కృత నిశ్చయంతో ప్రభుత్వ పథకాలను ప్రజలకు అమలు జరిపిస్తూ విజయపథంలో దూసుకుపోతున్నారని చెప్పుకోవచ్చు.



ప్రతి విషయంలోనూ తానే స్వయంగా దగ్గరుండి గ్యారెంటీ పథకాల అమలును సమీక్షిస్తున్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా సర్వేలు నిర్వహిస్తూ అసలు సిసలైన ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తూ, ఇండ్ల నిర్మాణం కు శంకుస్థాపనలు చేయడం కూడా మనం చూస్తూనే ఉన్నాం. ప్రజల అభీష్టం మేరకు రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి ప్రజల కిచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ పథకాలు క్రమం తప్పకుండా అమలు చేస్తూ మాట నిలుపు కుంటున్నారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి గ్రామం లో ఎమ్మెల్యే కలియ తిరుగుతూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చేయడంలో భాగంగా అక్కడక్కడ కుంటుపడి ఉన్న రోడ్లు, డ్రైనేజీ కాలువలు శుభ్రత ల పర్యవేక్షణ చేస్తూవెను వెంటనే సంబంధిత అధికారులతో అక్కడి లోటుపాట్లను సరి చేస్తున్న ఎమ్మెల్యే తీరుపై ప్రతి ఒక్కరు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా సింగరేణి మల్లె పల్లి ఓసి విస్తరణలో భాగంగా పర్యావరణం భూ సేకరణ గురించి స్థానిక ప్రజల అభిప్రాయ సేకరణ కోసం సింగరేణి యాజమాన్యం భారీ ఎత్తున సభా ఏర్పాటు చేసింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భూ నిర్వాసితుల గురించి మాట్లాడుతూ గత సంవత్సరం మల్లెపెల్లి గ్రామంలో సింగరేణి ఓపెన్ కాస్ట్ బొగ్గు బావి నిర్మాణం కోసం ప్రజల భూములను తీసుకొని భూ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే గతంలో భూములు ఇండ్లు కోల్పయిన నిర్వాసితులకు ఆర్ అండ్ ర్ ప్యాకేజీ అందించినట్లు ప్రస్తుతం కాకుండా, మరింత మెరుగైన ప్యాకేజీ అందించే విధంగా అధికారులు ఆలోచించాలని సూచించారు.



ముప్పై నలభై సంవత్సరాలుగా ఇక్కడే జీవనం కొనసాగిస్తూ, కాయకష్టం చేసుకుంటూ పంటలు పండించుకొని కుటుంబాలను పోషించుకుంటున్నటువంటి ప్రజల యొక్క భూములను ఓపెన్ కాస్ట్ మరింత భూ విస్తరణ లో భాగంగా 850 ఎకరాలు కావలసి కావలసి వస్తున్నప్పటికీ, రైతుల భూములకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించే విషయంలో ప్రజాభిప్రాయం తీసుకోవడం సంతోషకరమని అన్నారు. కన్నతల్లి లాంటి ఊరు, కట్టుకున్న ఇండ్లు, చెట్లు పొలాలను విడిచి వెళ్లాల్సి వస్తుంది కాబట్టి భూ నిర్వాసితులైన రైతులకు మెరుగైన ప్యాకేజీ ఎకరాకు కనీసం 30 లక్షల రూపాయలు చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా సింగరేణి బొగ్గు గనుల తవ్వకాల బ్లాస్టింగ్ దుమ్ముతో పొల్యూషన్, పర్యావరనం పాడైపోయి కాలుష్యం వల్ల చిన్న సన్నకారులు రైతులు చిరు వ్యాపారస్తులకు ఊపిరితిత్తుల జబ్బులు ఆస్తమా లాంటి వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారికి సింగరేణి హాస్పిటల్ లో మెరుగైన వైద్య చికిత్స లు అందించే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేగా ఉండి అధికారులను, ప్రజల యొక్క సమస్యలపై గొంతెత్తి ప్రసంగించడం భూ నిర్వాసితులు, ప్రజలు రైతులు హర్ష ద్వనాలతో అభినందనలు తెలిపారు. ఉదయం నుండి రాత్రి పది గంటల వరకు నియోజకవర్గ ప్రతి మండల గ్రామ స్థాయిలో సమీక్షలు జరుపుతూ అధికారులను అభివృద్ధి పదం వైపు పరుగులు పెట్టిస్తూ ఇతర నియోజకవర్గాలకు దీటుగా సమస్యలు లేని ఆదర్శ నియోజకవర్గం గా చేయడం కోసం ప్రయత్నిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాట్సాఫ్...

# నీటమునిగిన పంటలు.. నేలకొరిగిన చెట్లు...

-కోతకు గురైన రహదారులు.. దెబ్బతిన్న చెక్ డ్యామ్లు

ఎల్లారెడ్డి, ఆగస్టు29(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండలంలో గత రెండు రోజులుగా కురిసిన వర్షంతో భారీ నష్టాన్ని మిగిల్చింది.చేతికొచ్చిన పంటలను వరద నీరు ముంచెత్తింది.వాగులు ఉప్పొంగడంతో రహదారులు తెగిపోయి వంతెనలు దెబ్బతిన్నాయి.పలు గ్రామాల రాకపోకలకు నిలిచాయి.ఇండ్లు కూలాయి.చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ లైన్లపై పడడంతో కరెంటు సరఫరాలో అంతరాయం కలిగింది.వర్షం కారణంగా పొలాల్లో వరద నీరు ప్రవహించడంతో పంటలు నేలకొరిగాయి.వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం వివరాలను సేకరిస్తున్నారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు సహాయక చర్యలు తీసుకుంటున్నారు. వజ్జెపల్లి తండాలో భారీ వర్షం వలన వరదకు గురై



తరచంద్ కుంట పూర్తిగా తెగిపోవడం జరిగింది.దాదాపు వందల ఎకరాల వరి పొలాలు దెబ్బతిన్నాయి.తెగ్గిపోయిన కుంటను ఇరిగేషన్ అధికారులతో కలిసి స్థానిక నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....ఎగువన కురిసిన భారీ వర్షాలకు కుంటలో పెద్ద మొత్తంలో వరదనీరు చేరడంతో కుంట మధ్య నుంచి పూర్తిగా తెగిపోవడం జరిగిందని తెలిపారు.వరద నీరుతో కింది భాగంలో ఉన్న పంట పొలాలు దాదాపు వందల ఎకరాలు నష్టపోవడం జరిగిందని అన్నారు.తరచంద్ కుంటను అధికారుల సమక్షంలో స్థానిక నాయకులు ఎమ్మెల్యేను సంప్రదించగా ఆయన సానుకూలంగా స్పందించి తెగిపోయిన కుంటను నిర్మాణం చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ జావీద్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సంగారెడ్డి,సేవాదళ్ జిల్లా అధ్యక్షులు లింగాగౌడ్,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సురేందర్ రాథోడ్,పంచాయతి సెక్రెటరీ పాపిరెడ్డి,ఏఐబిఎస్ మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్,నాయకులు రమేష్ నాయక్,గంగారాం,దూమ,మోహన్ సింగ్,శ్రీనివాస్ గౌడ్,గణేష్,ప్రేమ్ కుమార్,సరిచంద్,దశరథ్,కైలాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కల్లూరు కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

-ఆసరా పింఛను దార్లసభ విజయవంతం చేయగలరు

-ఎమ్మార్పీఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి పిలుపు

కల్లూరు ఆగస్ట్29(తెలంగాణ పత్రిక):

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నేడు కల్లూరు రానున్న సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఆసరా పింఛన్దారులు అధిక సంఖ్యలో పాల్గొని, కల్లూరు కృష్ణ మార్కెట్ యార్డ్ లో జరుగు సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పింఛన్లు పెంచుతామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా కూడా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోనందున ఆసరా పెంచుదారులు సెప్టెంబర్ నెలలో హైదరాబాదులో జరిగే బహిరంగ సభ విజయవంతం కొరకు కల్లూరు లో నేడు జరుగుతున్న సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకొని, వికలాంగుల ఆసరా పింఛన్దారులకు అండగా నిలవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ సభకు కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా వితంతువులు వికలాంగులు ఒంటరి మహిళలు వృద్ధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సునీల్ మాదిగ, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి దారెల్లి వెంకటేశ్వరరావు, కల్లూరు మండల ఎంఆర్పిఎస్ నాయకులు ఖమ్మంపాటి పుల్లారావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, వెంగళ వెంకటేశ్వర్లు, నల్లగట్ల వేణు, నల్లగట్ల కోటేశ్వరరావు, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, మోదుగు రమేష్,మాతిపోగు రాము, టౌన్ అధ్యక్షులు ఆదూరు కిరణ్ కుమార్, మాజీ ఎంపీపీ జొన్నలగడ్డ గోపాలస్వామి, కిన్నెర యాకూబ్,జొన్నలగడ్డ నవీన్, కొరకొప్పు ప్రసాద్, మల్లాది ప్రసాద్, చెరుకుమల్లి శేఖర్ ఎంఆర్పిఎస్, ఎంఎస్ఎఫ్, విహెచ్పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ఈశ్వర మార్కండేయ దేవస్థానం నూతన పాలక మండలి సభ్యులను సన్మానించిన టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

-ఆలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన గుజ్జరి.వెంకన్న బాబు (లడ్డు )



సదాశివపేట, ఆగస్టు 29, (తెలంగాణ పత్రిక )

సదాశివపేట పట్టణంలోని శ్రీ ఈశ్వర మార్కండేయ దేవస్థానం దేవాలయ ధర్మకర్తల నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణా టీజీఐఐసి చైర్మన్ తూర్పు నిర్మలా జగ్గారెడ్డి విచ్చేసి పాలక మండలి చేత ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. ఇట్టి కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పులి మామిడి రాజు పాల్గొని తూర్పు నిర్మలా జగ్గారెడ్డిని మరియు నూతనంగా ఎన్నుకోబడిన పాలక మండలి చైర్మన్ గుజ్జరి వెంకన్న బాబు, సభ్యులు,రాజేశ్వర్, మాణిక్యం, రామ కృష్ణ, అనిత, హరి కృష్ణలను టీజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించి వారందరికి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, చాట్ల సిద్దన్న, పిల్లోడి విశ్వనాథం, నాగరాజు గౌడ్, శంకర్ గౌడ్, కంది కృష్ణ, గుండు రవి, బిట్ల ప్రేమ్, శంకర్ గౌడ్, గుజ్జరి శంకర్, చిరంజీవి, అరుణ్, శరత్ చంద్ర, చిల్వేరి వెంకటేశం, గోనె శంకర్, తాలెల్మ రాము, సోమ శంకర్, , మరియు జగ్గారెడ్డి అభిమానులు, భక్తులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గల్లీ గణేష్ మండలి ఆధ్వర్యం లో అన్నదానం కార్యక్రమం



వాంకిడి ,ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొన సాగుతున్నాయి. ప్రతి రోజు భక్తిశ్రద్ధలతో భగవంతుని పూజిస్తూ,భజన పాటలు ఆల పిస్తున్నారు. భక్తులు రోజు స్వామివారికి ఇష్టమైన రకరకాల నైవేద్యాలు చేసి సమర్పిస్తున్నారు. మండల కేంద్రంలోని శివాలయ కాలనీలోని గల్లీ గణేష్ మండలి ఆధ్యర్యంలో శనివారం వినాయక మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. ముందుగా భక్తులు గణపతి దేవునికి ప్రసాదాన్ని సమర్పించి , ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామి వారి మాహా ప్రసాదాన్ని భక్తులందరికీ అందించారు. రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు,మహిళలు మరియు యువతి, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరిందించారు.

## గాయపడిన బాధితుడికి ఆర్థిక సాయం

-అందించిన సామజిక వేత్త తూడి లచ్చన్న

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు,29)



కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన కొలేపాక శంకరయ్య (తండ్రి లచ్చయ్య) కు కాలు తీవ్రంగా గాయమై నెల రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న తూడి లచ్చన్న తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో టి.ఎల్. యువసేన సభ్యులు పిట్టల మనోహర్, బైరి శ్రీధర్, రాసూరి రవీందర్, కొలేపాక వేణు, పడాల తిరుపతి పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు..

పెద్దపల్లి జిల్లా ఆర్సి ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శుక్రవారం గాయత్రీ విద్యానికేతన్ లో క్రీడా దినోత్సవం వేడుకలను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 29 నిర్వహించుకుంటామని ఈ సందర్భంగా గాయత్రి విద్యానికేతన్ లో పిల్లలకు జీవితంలో ఆటలు ప్రాముఖ్యతను తెలియజేసి ఆటలలో పాటించవలసిన నియమ నిబంధనలను దాని వలన కలిగే ప్రయోజనాలను తెలియజేసి విద్యా సంస్థల చైర్మన్ శ్రీనివాస్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయులైన ఆకుల అజయ్,బట్టల మంజుల లను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ కరెస్పాండెంట్ రజనీదేవి ప్రిన్సిపల్ విజయ్ వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## కొదురుపాక గ్రామానికి బతుకమ్మ తెప్ప మంజూరు

**-మంజూరు చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,కి ప్రత్యేక కృతజ్ఞతలు**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు,29)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక ఆర్అండ్ఆర్ కాలనీలో బతుకమ్మ తెప్పను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,ప్రతిపాదనల మేరకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు 2017 నుంచి ఆర్అండ్ఆర్ కాలనీలో బతుకమ్మ తెప్ప లేకపోవడం వలన గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, దృష్టికి తీసుకెళ్లడంతో జిల్లా కలెక్టర్, తో మాట్లాడి బతుకమ్మ తెప్పను మంజూరు చేయించారు. రాబోతున్న బతుకమ్మ పండుగ లోపు బతుకమ్మ తెప్ప నిర్మాణాన్ని అందరి సహకారంతో పూర్తి చేసుకుందాం అన్నారు. మంజూరు చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ వివేకానంద యువజన సంఘం
## శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవములు



కోదాడ : ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక)

కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో దేవాలయం కేంద్రంగా గత 27 సంవత్సరాలుగా శ్రీ వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో అనేక ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి ఎంతో భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రులు నిర్వహిస్తున్న సందర్భంగా బాలగంగాదర్ తిలక్ ప్రాంగణం శ్రీ మహాలక్ష్మి ఆధ్యాత్మిక కళ్యాణ మండపం నందు గణేష్ నవరాత్రుల సందర్భంగా ప్రతిష్టించిన విఘ్నేశ్వరునికి స్థానిక భక్తులు కుటుంబ సమేతంగా స్వామివారికి ప్రత్యేక పూజలను అర్చకులు నందుల లక్ష్మీ నరసింహ శాస్త్రిచే ఘనంగా నిర్వహించి. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలను సమర్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మామిడి కాశయ్య, కార్యదర్శి పోతురాజు గోపికృష్ణ, విగ్రహ దాత కందిబండ శ్రీనివాసరావు రామలక్ష్మి, ప్రసాదాల దాతలు పైడిమర్రి మదన్ మోహన్ రావు సరస్వతి, యాద సురేష్ జ్ఞాపకార్థం వారి మిత్రబృందం, మహా లడ్డు దాత నందుల సంతోష్ కృష్ణకాంత్ శిరీష, అర్చకులు నందుల లక్ష్మీ నరసింహ శాస్త్రి మరియు శ్రీ వివేకానంద యువజన సంఘం సభ్యులు తదితరులు పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## ముధోల్ డిగ్రీ కళాశాలలో తెలుగు భాష దినోత్సవం



ముధోల్, 29ఆగస్టు(తెలంగాణ పత్రిక)

తెలుగు భాష అమ్మవంటిదని, అలాంటి భాషను మరువకూ డదని ముధోల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు అన్నారు. శుక్రవారం తెలుగు భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగు అధ్యాపకులు అంబాదాస్ ను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు పండితులకు మాత్రమే అర్థమయ్యే గ్రాంథిక భాష తెలుగును, వ్యవహారిక భాషలోకి తీసుకువచ్చిన గిడుగు రామ్మూర్తి అని అన్నారు. దీంతో గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగు భాష దినోత్సవం గా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ముధోల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం

**-విద్యాధికారి గోపాల్ రావు**

భీమారం ఆగస్టు 29 తెలంగాణ పత్రిక:



మంచిర్యాల జిల్లాలో దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకరణాల పంపిణీకి నిర్ధారణ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు భీమారం మండల విద్యాధికారి ఎం వి ఎం గోపాల్ రావు తెలిపారు. ఈనెల 30వ తేదీన మంచిరాల జడ్పీ బాలుర పాఠశాలలో ఈ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ క్యాంపుకి భీమారం జైపూర్ చెన్నూర్ కోటపల్లి వేమనపల్లి మంచిర్యాల జన్నారం దండేపల్లి లక్షెట్టిపేట మండలాలలోని దివ్యాంగ విద్యార్థులు హాజరుకావాలని తెలియజేశారు. ఈ క్యాంపు నందు నడవడానికి విద్యార్థులకు వీల్ చైర్లు ట్రై సైకిల్ లు, రోలెటర్స్ వినికిడి లోపం కలిగిన విద్యార్థులకు వినికిడి యంత్రాలు అందత్వం గల విద్యార్థులకు బ్రెయిలీ కిడ్స్ మానసిక దివ్యాంగులకు పదివేల రూపాయల ఆట వస్తువులు అందించనున్నట్లు మండల ప్రత్యేక ఉపాధ్యాయులు తోడి సమ్మయ్య తెలిపారు. పై ఉపకరణాలు అవసరమున్న విద్యార్థులు ఆధార్ కార్డు ,2 పాస్ ఫోటో లు, డాక్టర్ చే ధ్రువీకరించబడిన సదరం సర్టిఫికెట్, రేషన్ కార్డ్, యు డి ఐ డి కార్డు నీ తీసుకొని ఈ క్యాంపుకు హాజరుకావాలని ఈ క్యాంపు ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు .భీమారం మండలం నందు గల దివ్యాంగ విద్యార్థులు ఈ క్యాంపుకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ప్రత్యేక ఉపాధ్యాయులు సమ్మయ్య ఫోన్ నెంబర్ 9885963451నీ సంప్రదించాలని తెలియజేశారు.

## సాయి గణేష్ షోరూంను ప్రారంభించిన ఎంపీ రఘునందన్ రావు

సదాశివపేట, ఆగస్టు 29, (తెలంగాణ పత్రిక )





శుక్రవారం నాడు సదాశివపేటలో సాయి గణేష్ క్లాత్ షోరూంను ఎంపీ రఘునందన్ రావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ షోరూంను ఏర్పాటు చేసిన రేవులపల్లి మల్లికార్జున్ ను అభినందించడం జరిగింది. షో రూమ్ లో ఏర్పాటు చేయడం ద్వారా మరికొందరికి ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం ఎంపీ రఘునాధ్రావును రావులపల్లి మల్లికార్జున్, జీర్లపల్లి వెంకన్న శాలువా వేసి పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీర్లపల్లి వెంకన్న , జీర్లపల్లి సంజయ్ గుప్తా, జిర్లపల్లి అజయ్ గుప్తా, బిజెపి నాయకులు రాజేశ్వర రావు దేశ్పాండే, మాణిక్ రావు, కోవూరి సంగమేశ్వర్, తోట చంద్రశేఖర్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కలెక్టరేట్:-రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల దృశ్య ముసాయిదా ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి కలెక్టర్ ఓటరు జాబితా తయారీ, ప్రచురణ, పోలింగ్ స్టేషన్ల వద్ద జాబితా ప్రచురణ తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు.సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీల్లో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 471 పంచాయతీలలో మొత్తం 6,69,024 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 3,25,033, మహిళలు 3,43,967 మంది కాగా 24 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. 4168 వార్డులకు గాను 4242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈనెల 30వ తేదీ వరకు మండల స్థాయిలో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఆగస్టు 30 సాయంత్రం లోపు ఓటర్ల జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా మండల కార్యాలయాల్లో తెలియజేయాలని ఆయన తెలిపారు. అభ్యంతరాల సవరణ అనంతరం సెప్టెంబర్ రెండున తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇది ఓటర్ల జాబితా వార్డుల ప్రకారం ప్రదర్శించబడతాయని ఆయన తెలిపారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలింగ్ కేంద్రాలలో కల్పించవలసిన మౌలిక వసతులు లేదా సమస్యల పరిష్కారాలను తమ దృష్టికి తేవడం ద్వారా అన్ని సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ లక్ష్మణ్, బాల ప్రసాద్, భారతీయ రాష్ట్ర సమితి రేగా కాంతారావు, సిపిఐ ఎస్ శ్రీనివాస్, సిపిఎం ఏ సత్యనారాయణ, భారతీయ జనతా పార్టీ నరేందర్, నోములబాలు, ఆమ్ ఆద్మీ పార్టీ ఏ రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## తల్లితండ్రుల త్యాగాలు వృధా కాకుండా విద్యనభ్యసించాలి

**-కష్టపడి చదివితే ఉన్నత స్థానాలు సాధ్యమే**

**-డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఓరియంటేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక)





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. తల్లిదండ్రుల త్యాగాలు వృధా కాకుండా విద్యార్థులు చదువును అభ్యసించి,ఉన్నత స్థాయికి చేరాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన ఇంజనీరింగ్ మరియు బిఎస్సి మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ వి రామచంద్ర, జియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ మల్లికార్జున రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత విద్య కోసం ఇంటి నుండి దూరంగా పంపే సమయంలో అనేక అపోహలు కలిగి ఉంటారని, ఎలాంటి అపోహలు ఉంచకుండా విద్యార్థులను స్వేచ్ఛనిచ్చి చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత స్థానాలు మంచి పేరు సంపాదించగలరని ఆయన సూచించారు. ప్రతి సంవత్సరం ఇంజనీరింగ్ డే ను అందరం ఘనంగా నిర్వహిస్తామని మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పిస్తామన్నారు. కానీ ఆయన ఏ కళాశాల నుండి విద్యనభ్యసించారు, వారి యొక్క గురువులు గురించి ఎవరికీ తెలియదని ఆయన తెలిపారు. 1861 లో కర్ణాటకలో జన్మించి ఇంజనీరింగ్ లో ప్రతిభ కనబరిచి దేశానికై గర్వకారణ మైన అనేక ప్రాజెక్టులను రూపొందించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆధునిక సదుపాయాలు లేనప్పటికీ ఆయన కృషి, నిబద్ధతే నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ తాను విద్యనభ్యసించేటప్పుడు ఎటువంటి సదుపాయాలు లేవని కిలోమీటర్ల దూరం నడిచి విద్యనభ్యసించే వాళ్ళమని కానీ మంచి ఉపాధ్యాయులు, ల్యాబ్ సౌకర్యాలు ఉండటం వల్ల నైపుణ్యం సాధించి ఈ స్థాయికి చేరుకోగలిగామని ఆయన అనుభవాలు విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థులు పుస్తకాలతో పాటు ప్రత్యక్ష అనుభవాల ద్వారా నైపుణ్యాన్ని సాధించాలని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఆయన తాను విద్యార్థి దశలో అనుభవాలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా యూనివర్సిటీలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక వసతి గృహాలు, ల్యాబ్లు ఆడిటోరియం మరియు క్రీడా మైదానం వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ మన జిల్లాలో స్థాపించడానికి గల కారణం జిల్లాలో కోల్ మైన్స్, హెవీ వాటర్ ప్లాంట్, వేడి నీటి గుంతలు వంటి జియోలాజికల్ వైవిధ్యం ఉండటం వలన ఈ యూనివర్సిటీ ఇక్కడ స్థాపించడం జరిగిందని దీని ద్వారా విద్యార్థులు జియాలజీలో ప్రత్యక్షంగా అధ్యయనం చేయడం ద్వారా నైపుణ్యం సాధించవచ్చు అని తెలిపారు. విద్యను అభ్యసించిన అనంతరం దేశ విదేశాల్లో విస్తృతంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ రాజు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాము, కళాశాల ప్రొఫెసర్లు, సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన నాగయ్య కోసం ముమ్మరంగా గాలింపు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 29

గత కొన్ని రోజులుగా కామారెడ్డి ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నర్మల డ్యాం కు అకస్మాత్తుగా చాలా వరద నీరు రావడంతో మండలం లోని నర్మాల గ్రామానికి చెందిన పంపుకాడి నాగయ్య తండ్రి పోచయ్య 43 సంవత్సరాలు కులం ముదిరాజ్ అను అతడు తేదీ 27-08-25 రోజున దాదాపు 06.30 గంటల ప్రాంతంలో పశువుల మేత నిమిత్తం అటువైపుగా వెళ్ళినాడు అట్టి నీటి ప్రవాహంలో అతడు ప్రమాదవశాత్తు కాలుజారి వరద నీటిలో కొట్టుకొని పోయినాడు ఇతని ఆచూకీ తెలుసుకొనుటకు గాను ఈరోజు జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు, గాలింపు చర్యలో భాగంగా రెవెన్యూ శాఖ నీటి పారుదల శాఖ, పోలీసు వారు ఎస్ డిఆర్ఎఫ్ టీమ్, దీనిలో బాగంగా ఒక్కో టీమ్ లో ఆరుగురు వ్యక్తులుగా, మొత్తం ఐదు బృందాలుగా నర్మాల గ్రామం నుండి గంభీరావుపేట వరకు మొదటి బృందం దీనికి ఎమ్మార్వో నాయకత్వం, గంభీరావుపేట నుండి మల్లారెడ్డిపేట గ్రామం వరకు రెండో బృందం దీనికి ఎస్సై అనిల్ కుమార్ నాయకత్వం, మల్లారెడ్డిపేట నుండి వెంకటాపూర్ వరకు మూడో బృందం దీనికి ఆర్ ఐ నాయకత్వం, వెంకటాపూర్ నుండి సిరిసిల్ల వరకు నాలుగో బృందం దీనికి మోతీరాం ఎస్సై నాయకత్వం, సిరిసిల్ల నుండి మధ్య మానేరు జలాశయం వరకు 5వ బృందం దీనికి ఆర్ఐ నాయకత్వం, మొత్తం ఐదు బృందాలుగా ఏర్పడి భద్రత బలగాలు అతని గూర్చి వెతుకుతున్నారు. దీనిలో బాగంగా నర్మాల పరీవాహక ప్రాంత రైతులకు, ప్రజలకు కూడా వారికి ఎక్కడైనా పంపుకాడి నాగయ్య యొక్క ఆచూకీ తెలిస్తే సంబదిత పోలీసు స్టేషన్ కు లేదా రెవెన్యూ అధికారులకు తెలియజేయవలసిందిగా, ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు,బి. శ్రీనివాస్, తెలిపారు సంప్రదించాల్సిన నెంబర్. పి అనిల్ కుమార్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గంభీరావుపేట 8712656375. బి శ్రీనివాస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎల్లారెడ్డిపేట, 8712656373





Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# భారీ వర్షాలతో రైతుల బతుకు బారమాయే

**-దిక్కుతోచని స్థితిలో రైతన్నలు**
**-పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితి**
**-పలు గ్రామాల రైతుల ఆవేదన.**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 29

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల రైతుల పరిస్థితి దిక్కుతోచని స్థితిలో మారింది అప్పు చెప్పు చేసి తమకున్నంత కాస్త భూమిలో వరి సాగు చేసినప్పటికీ జూన్ జూలై మాసాల్లో వర్షాలు లేక వర్షాల కోసం ఎన్నో పూజలు చేసినప్పటికీ సకాలంలో వర్షాలు పడలేవు అప్పట్లో సాగు చేసిన పంటలు ఎండు ముఖం పట్టాయి, దీనితో రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు. జూలై చివరి మాసం నుండి నేటి వరకు భారీ వర్షాలు కురవడంతో వరి పొలాలు కొంత కొట్టుకపోగా మిగతావి చెరువులను తలపిస్తున్నాయి రైతుల పరిస్థితి ఏమిటంటే ప్రాజెక్టులన్ని



నిండుకుండలా మారడమే కాకుండా చిన్నచిన్న కుంటలు కూడా నిండి కొట్టుకపోయిన పరిస్థితులు వ్యవసాయానికి చెరువులన్నీ నిండిన ప్రస్తుతం ఉన్న పరిస్థితులు భారీ వర్షాలు కురవడంతో తమ పంట పొలాలు పూర్తిగా నీటిలో మునిగిపోయి దీంతో తమకు తీవ్ర నష్టం వాటిలిందని పలు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. నీట మునిగిన పంటకు ప్రభుత్వం గుర్తించి తమకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు. లేనియెడల పంటల సాగు కోసం వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తెచ్చి పంటలు సాగు చేశామని తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో భయం రైతుల్లో



నెలకొంది వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి పంటలు నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు కోరుతు గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం వచ్చేలా చూడాలని ప్రభుత్వాన్నీ మండల ప్రజలు కోరుచున్నారు.

# అన్ని రంగాలలో ఆడపిల్లలను ప్రోత్సహించాలి







**-విద్యార్థులు తమకు ఇష్టమైన కోర్సులనే ఎంచుకోవాలి- పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు**
**-ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలు ఒక భాగం కావాలి**
**- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**
**-ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం**

సంగారెడ్డి ఆగస్టు 29(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

అంబేద్కర్ గ్రౌండ్‌లో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జిల్లా క్రీడాభిమానులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలకు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ క్రీడా దినోత్సవాన్ని జెండా ఊపి, హాకీ పోటీలను ప్రారంభించారు. జాతీయ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ క్రీడా వేడుకలకు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరై హాకీ క్రీడలను ప్రారంభించారు.

ఈ సందర్భముగా పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు మాట్లాడుతూ– అన్ని రంగాలలో ఆడపిల్లలను ప్రోత్సహించాలి. విద్యార్థులకు పుస్తకాలతో పాటు క్రీడలు కూడా సమానంగా అవసరం అని పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఆలోచన విధానంలో మార్పు రావాలని, విద్యార్థులు తమకు ఇష్టమైన కోర్సులు, రంగాలు ఎంచుకునే స్వేచ్ఛ కల్పించాలని సూచించారు. సౌండ్ మైండ్,ఇన్ సౌండ్ బాడీ అని ప్రాచీన తత్వవేత్తలు చెప్పిన వాక్యం ప్రాముఖ్యతను వివరించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను వారి ప్రతిభ ప్రకారం సరైన రంగాలలో రాణించేలా దారి చూపాలని పిలుపునిచ్చారు. అలాగే ఆయన నికిత్ జారిన్, పూర్ణ వంటి విజయవంతమైన క్రీడాకారులను ప్రస్తావిస్తూ, వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పెద్ద హెూదాలో ఉన్న చాలా మంది ప్రభుత్వ పాఠశాలల నుండే చదివారని గుర్తుచేశారు. గౌరవ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి సూచనల మేరకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అత్యుత్తమ క్రీడాకారులను తీర్చిదిద్దడానికి కృషి చేస్తోంది అని వివరించారు. ఈ సందర్భంగా ఆయన ఫుట్‌బాల్, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ వంటి ఐదు క్రీడలను జిల్లాలో మరింత అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 21వ తేదీ నుండి టీంల రిజిస్ట్రేషన్ ప్రారంభం కానుందని తెలిపారు. రాబోయే డిసెంబర్ 25వ తేదీ (అటల్ బిహారీ వాజ్పేయి జయంతి) నాటికి జాతీయ స్థాయి క్రీడల ఎంపిక ప్రక్రియ పూర్తవుతుందని వివరించారు.

జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ– నేషనల్ స్పోర్ట్స్ డే ఉద్దేశం ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలను ఒక భాగంగా చేసుకోవాలని అన్నారు . క్రమశిక్షణ, మానసిక ఎదుగుదల, స్పోర్ట్స్ స్పిరిట్ అభివృద్ధికి, క్రీడలు బలమైన పునాది వేస్తాయని వివరించారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. సానుకూల దృక్పథం విద్యా విజయానికి మూలాధారమని వివరించారు. అభ్యాసం, ఉద్యోగం, క్రీడలు –అన్ని రంగాల్లో ఆడపిల్లలు సమాన అవకాశాలు పొందాలి అని పిలుపునిచ్చారు. కేల్ ఇండియా కార్యక్రమం లో భాగంగా సంగారెడ్డి స్టేడియం అభివృద్ధికి ఎంపీ గారి సహకారంతో దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలల్లో పీఈటీలు, హెచ్‌ఎంలు సమన్వయంతో క్రీడా సామగ్రిని సద్వినియోగం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్ ,జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి ఖాసీం భేగ్ , ఒలింపిక్స్ అసోసియేషన్ సెక్రటరీ – చంద్రశేఖర్,బాక్సింగ్ అసిస్టెంట్– హనుమంత్ గౌడ్, వాలీబాల్ అసిస్టెంట్–కృష్ణ, మచ్చేందర్, ఖో–ఖో–హరికృష్ణ, హాకీ –రాహుల్, సాయి కుమార్, టేక్వాండో–వాసు, కరాటే–వాసు, టీజీ పేట–సుభాష్, పేట టీఎస్– గౌసుద్దీన్, రగ్బీ–కిష్టయ్య, ఉపాధ్యాయులు, పి ఈ టి లు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# ఓటర్ లిస్టు లను తప్పులు లేకుండా చూడాలి

**-చెన్నూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ భూక్య రాజ్ కుమార్ నాయక్.**

భీమారం ఆగస్టు 29 తెలంగాణ పత్రిక:

బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశాల మేరకు , భీమారం మండలం ఇంచార్జి డాక్టర్ రాజారమేష్ ఆదేశాల అనుసారం చెన్నూర్ నియోజకవర్గం భీమారం మండలం బూరుగుపల్లి గ్రామ పంచాయతీతో పాటు అన్ని గ్రామ లలో ఎలక్షన్స్ కమిషన్ విడుదల చేసిన ఓటర్ లిస్ట్ ను ప్రతి గ్రామ పంచాయతీ లో ప్రదర్శించ గా చెన్నూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుక్య రాజ్ కుమార్ నాయక్ నేడు ఓటర్ లిస్ట్ పరిశీలించి తదానంతరం ఓటర్ లిస్ట్ పూర్తిగా తప్పులు తాడాకాగ ఉన్నాయ్ ఒక్క బూరుగుపల్లి గ్రామ పంచాయతీ లో 25 ఓట్లు ఇతర గ్రామాలలో ఉన్న ఓట్లు మరియు చనిపోయిన 4ఓట్లు



మరియు రెండు సార్ల ఉన్న ఓట్లు 4గా ఉన్నాయి మొత్తం 33ఓట్లు తప్పు గా ఉన్నాయి .ఈ ఓట్ల ద్వారా మాకు బి ఆర్ ఎస్ పార్టీ కి అన్యాయం జరిగే ప్రమాదం ఉంది. అలాగే వార్డులలో కూడా భార్య భర్తలను విడదీసి వేరే వార్డు లో వెయ్యడం జరిగిందని అలాగే బి ఆర్ ఎస్ పార్టీ ఓట్లు కూడా సంబంధం లేని వార్డులో వెయ్యడం తో అంత గందరగోళంగా ఉందనీ ఇది గుర్తించి కార్యదర్శి కి పిర్యాదు చేసి తక్షణమే ఆ ఓట్ల ను తీపియాలని అలాగే అన్ని ఓట్లను వార్డు ల వారీగా పెట్టాలని బుర్గుపెల్లి పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు.

## సెప్టెంబర్ 1న జరిగే పాత పెన్షన్ సాధనా పోరాట సభను విజయవంతం చేయాలి

**-టీఎన్జీవో కోదాడ యూనిట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ విక్రమ్ -**

కోదాడ :ఆగస్టు 29(తెలంగాణ పత్రిక).



తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న పాత పెన్షన్ సాధన పోరాట సభ విద్రోహ దినం సందర్భంగా పాత పెన్షన్ సాధన పోరాట సభను వేదిక అయినటువంటి ఆర్టీసీ కళాభవన్ వి ఎస్ టి దగ్గర హైదరాబాద్ టీజీఈజెఎసి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని టీఎన్జీవో కోదాడ యూనిట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ విక్రమ్ తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి జిల్లాలోని టీజీఇజెఎసి లోని భాగస్వామ్య సంఘాలైన తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, గెజిటెడ్ అధికారులు కార్మిక, పెన్షనర్ల సంఘాల బాధ్యులందరూ హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అంబాజీపేట పెద్ద చెరువును సందర్శించిన తహసిల్దార్ మాలతి

మెదక్ జిల్లా.చిన్న శంకరంపేట ఆగస్టు 29 ( తెలంగాణ పత్రిక)



మండలంలోని అంబాజీపేట పెద్ద చెరువును ఈరోజు తహసిల్దార్ మాలతి ఆర్ఐ రాజు ఇరిగేషన్ ఏఈ వాసుదేవరావు కలిసి అంబాజీపేట పెద్ద చెరువును సందర్శించడం జరిగింది చెరువు అలుగు తూములు సరిగా ఉన్నాయా లేదా అని తెలుసుకో వడం జరిగింది ఖాజాపూర్ గ్రామంలో భారీ వర్షాల వలన కూలిన ఇండ్లను పరిశీలించడం జరిగింది

## పొన్నం సత్తయ్య కు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే విజయరమణారావు



పెద్దపల్లి జిల్లా,ఆర్సి ఆగస్టు 29 తెలంగాణ పత్రిక

కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ తండ్రి సత్తయ్య గౌడ్ 15వ వర్ధంతి సందర్భంగా సత్తయ్య ఘాట్ వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్,సహచర ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్ తో మేడిపల్లి సత్యం తో కలసి స్వర్గీయ పొన్నం సత్తయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ చైర్మన్లు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలలో పాల్గొన్న హన్మంత్ రెడ్డి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 29:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం పరిధి కైసర్ నగర్ డబల్ బెడ్ రూమ్ వాసుల ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి " స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ కన్వీనర్ టీపీసీసీ మైనారిటీ విభాగం సమీర్ ఖాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, షేక్ వాలి, సునీల్, యాదగిరి, ముంతాజ్ భాయ్, మహిళా నాయకురాలు సరిత యాదవ్, అంజాద్ ఖాన్, షఫీ , అసిఫ్ ఖాన్, ఉదయ్ యాదవ్ మరియు డబల్ బెడ్ రూమ్ వాసులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**ఘనంగా మేజర్ ధ్యాన్ చంద్ 120 వ జయంతి వేడుకలు**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఆగస్టు 29. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):–

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం కేంద్రం లో హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ 120వ, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు, మండలంలోని పాఠశాల విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా గత సంవత్సరం జాతీయ, రాష్ట్ర స్థాయిలో రాణించిన క్రీడాకారులను అతిథుల చేత ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మండల అభివృద్ధి అధికారి అడ్లకట్ల సత్యనారాయణ, మండల విద్యాధికారి జింజిరాల రవికుమార్, స్థానిక సబ్ ఇన్ స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి, మండల ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్. పాపయ్య,పీడీ. ఎస్ వెంకన్న , పీడీ. పి. వెంకటేశ్వర రావు,పీడీ. జి. లక్ష్మి ,పీడీ. జి. వెంకటేశ్వర్లు,పీడీ. పుష్పనీలా, పీడీ. బిక్షపతి,పి ఇ టి. ఎం. ప్రవీణ్, టీచర్ ఈసాల లక్ష్మయ్య, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు ఈనాటి జాతీయ క్రీడా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు.

## పలు కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ

**-బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పోగుల రాజు**



చిన్న శంకరంపేట ఆగస్టు29( తెలంగాణ పత్రిక)

మండలంలోని శంకరంపేట గ్రామంలో గత మూడు నాలుగు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన ప్రజలను ఇండ్లు కూలిపోయిన పంటలు నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పోగుల రాజు అన్నారు ఈరోజు చిన్న శంకరంపేట గ్రామంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పోగుల రాజు ఆధ్వర్యంలో వాళ్ళ కుటుంబాలకు బియ్యం నిత్యవసర వస్తువులు కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంజుల, ఆకుల రాజు, మేడి శీను, మల్ల దేవరాజు, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక



## వాడవాడలా భక్తిశ్రద్ధలతో వినాయకుడికి పూజలు



కూకట్‌పల్లి ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక):

వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటైన మండపాల వద్ద భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. వాడవాడలా కొలువై ఉన్న గణేశుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. గణేష్ మండపాల వద్ద ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు అలరిస్తున్నాయి. విఘ్నాలు తొలగించి తొలి పూజలు అందుకునే వినాయకుడి మండపాల వద్ద ఉత్సవాల నిర్వాహకులు అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆర్.గోపాల్, ఆర్.మల్లికార్జునరావు, యు.బాలప్రసాద్, జి.పవన్ కుమార్, ఆర్.ఓంకార్, వై.నాగరాజు, యు.జ్ఞానేశ్వర్, ఆర్.మోహనరావు, శివ, సాయి కుమార్, పెద్దసంఖ్యలో భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## పండరిపూర్ ఆకారంలో విఘ్నేశ్వరుడు

ముధోల్, 29ఆగస్టు(తెలంగాణ పత్రిక)



వినాయక చవితి వచ్చేసిందంటే. ప్రతి ఏడాదిలాగే వివిధ రూపాల్లో మండపాల్లో కొలువుతీరేందుకు గణేశుడి ప్రతిమలు భక్తులు ప్రతిష్టిస్తారు. కానీ మండల కేంద్రంలోని మహాలక్ష్మి గల్లీ కి చెందిన భగత్ సింగ్ యూత్ స భ్యులు ఇలా విభిన్నంగా మహారా ష్ట్రలోని ప్రసిద్ధిగాంచిన పండరీపూర్ దేవత మూర్తిగా గణపయ్యను ప్రతి ష్టించారు. ప్రతిరోజు ఉదయం సా యంత్రం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూ జలను చేసి మొక్కలను చెల్లించుకుం టున్నారు. పండరీపూర్ ఆకారంలో విఘ్నేశ్వరుడు ఉండడంతో పలువు రు భక్తులు ఆసక్తిగా తిలకిస్తూ మొ క్కులను చెల్లించుకుంటున్నారు. ప్రతిరోజు భగత్ సింగ్ యువత ఆధ్వ ర్యంలో అన్నదాన కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను చేపడుతున్నారు.

## సిరికొండ లో గుడుంబా పట్టివేత

-ఎస్సై పూజ

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఆగష్టు 29 :-



ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం సిరికొండ మండలం లొని చిమ్మనుడిలో పోలీసులు శుక్రవారంరోజునా దాడులు నిర్వహించారు. ఈ దాడిలో మూడు నివాసాలలో గుడుంబాను గుర్తించినట్లు ఎస్సై పూజ తెలిపారు. పట్టుబడ్డ గుడుంబాను ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. వీరిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే సమాచార అందించాలని.. ఇన్ఫర్మేషన్ అందించిన వారి వివరాలను సీక్రెట్ ఉంచుతామని చెప్పారు.

## గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాష దినోత్సవం



ఏటూరునాగారం(ములుగు)ఆగస్ట్29 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

తెలంగాణ గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల యందు ఆగస్టు 29న వాడుక భాష ఉద్యమానికి ఆద్యుడు అయినటువంటి గిడుగు వెంకట రామమూర్తి జన్మదినంని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రమీల మాట్లాడుతూ తెలుగు భాష యొక్క ప్రాముఖ్యతను మరియు రామ్మూర్తి తెలుగు కోసం చేసినటువంటి అవిశ్రాంత సేవలను గురించి వివరించారు. ఆ తరువాత తెలుగు ఆధ్యాపకురాలు అయినటువంటి కవిత మాట్లాడుతూ “దేశభాషలందు తెలుగు లెస్స“ తెలుగు అనగా మన మాతృభాష అంటూ తెలుగు యొక్క గొప్పతనాన్ని వివరించడం జరిగింది. ఆ తర్వాత విద్యార్థులు పాటల ద్వారా మరియు ఉపన్యాసాల ద్వారా తెలుగు యొక్క గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో బోధన సిబ్బంది మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులందరూ పాల్గొనడం జరిగింది.

# రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి

-దెబ్బతిన్న పంటలను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగష్టు 29.





భారీ వర్షాలు వరదల కారణంగా దెబ్బతిన్న పంటలకు పంట నష్టపరిహారం చెల్లించాలని బి.ఆర్.ఎస్ నాయకులు డిమాండ్ చేశారు శుక్రవారం పోతంగల్ మండలం సుంకిని కారేగం పోతంగలలో పర్యటించి మంజీరా వరద ఉధృతిని పరిశీలించారు సుంకినిలో మంజీరా వరద నీరు గ్రామంలోకి చేరుకోవడంతో వరద నీటిని పరిశీలించి గ్రామస్థులతో మాట్లాడారు గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు వైద్య శిబిరంలో అందుతున్న వైద్య సేవలు అందుబాటులో ఉన్న మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు గ్రామంలో ఎన్ని కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించారు అని పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు అనంతరం కారేగాం గ్రామంలో మంజీరా నీటిలో నీట మునిగిన వరి పంటలను పరిశీలించారు సుమారు 200 ఎకరాల వరకు వరి పంట నీట మునిగిందని గ్రామస్తులు తెలిపారు అనంతరం పోతంగల్లో వంతెన పైకి వెళ్లి మంజీరా వరద ఉధృతిని నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు పొదంగలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు దెబ్బతిన్న పంటలను ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్రెడ్డి ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ పరిశీలించాలని టిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు జుబేర్ డిమాండ్ చేశారు అధికారులు తక్షణమే పంట నష్టపరిహారాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపాలని అన్నారు పంట నష్టం జరిగిన ప్రతి రైతుకు పరిహార అందేలా చూడాలని డిమాండ్ చేశారు టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆవేశాల మేరకు పంట నష్టం జరిగిన గ్రామాలలో పర్యటించి రైతులతో మాట్లాడుతున్నామని తెలిపారు ముంపు గ్రామాల ప్రజలు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కామారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు అంజిరెడ్డి టిఆర్ఎస్ మండల నాయకులు వల్లేపల్లి శ్రీనివాస్ కిషన్ తెల్ల రవికుమార్ నవీన్ డాక్టర్ హకీమ్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ కప్ప సంతోష్ నజీర్ అరవింద్ మామిడి నవీన్ యోగేష్ జలాల్ పోతంగల్ కోటగిరి మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులను దొంగలుగా చిత్రీకరిస్తున్న హుస్నాబాద్ ఏవో పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

-హుస్నాబాద్ ఏవో తీరుపై కలెక్టర్కు మరియు జెడిఎ కు ఫిర్యాదు

-భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి

హుస్నాబాద్ తెలంగాణ పత్రిక.029







హుస్నాబాద్ మండలంలో యూరియా కొడతా ఉన్నందున రేణుక పగలనకా రైతులందరూ హుస్నాబాద్ లో ఎక్కడ ఏ షాపీయందు వస్తాయో చూసుకుంటూ లైన్ లో నిలబడితే ఏవో గారు మా రైతు మిత్ర కు వచ్చి మా ద్వారా సంతకాలు పెట్టించుకుని మీరు యూరియా తీసుకోవాలని చెప్పడం జరుగుతుంది హుస్నాబాద్ మండల కేంద్రానికి రావడమే వేరే ప్రయాసలతో కూడుకుంటే దాదాపు హుస్నాబాద్ చౌరస్తా నుండి రెండు కిలోమీటర్ల దూరం ఉన్న రైతు మిత్ర కు పోయి ఏవో గారి దగ్గర నిలుచుండి వారు తీసుకొచ్చినటువంటి సంతకాలతో ఫర్టిలైజర్ షాపు వరకు వచ్చే వరకు మొత్తం కూడా అయిపోవడం జరుగుతుంది . ముఖ్యంగా రైతులు ఫర్టిలైజర్ కు వచ్చినప్పుడు లైన్ లో నిలుచుండి ఇలాంటి దోపిడీ జరగకుండా రైతు పాసుబుక్కు మరియు రైతు యొక్క ఆధార్ కార్డు మరియు కేంద్ర ప్రభుత్వం విధించినటువంటి తంబు వేసిన తర్వాతనే రైతులకు యూరియా ఇస్తూ ఎలాంటి అవినీతి జరగకుండా ఉన్నాను వ్యవసా అధికారుల పనితీరు చాలా ఇబ్బందికరంగా ఉంది . ఈరోజు కొంతమంది రైతులు రైతు వేదిక వద్ద ఉన్నటువంటి ఏవో దగ్గరికి వెళ్లి సంతకాలు పెట్టించుకుని వచ్చే వరకే రైతులందరూ కూడా గతంలో ఏ విధంగా లైన్లో నిలుచుండి తీసుకుంటున్నారో అదే విధంగా లైన్లో నిలుచుండి వ్యాపారులపై ఒత్తిడి చేసి వారితో ఘర్షణకు దిగి వారి వద్ద నుండి లైన్ ప్రకారం తీసుకోవడం జరుగుతుంది కానీ ఏవో సంతకాలు పెట్టిచ్చే వరకే ఇక్కడ దుకాణదారుల ముందు నిలిచిన రైతులు తీసుకొని వెళ్లడం జరిగింది . కానీ ఏవో గారు రాసి ఇచ్చినటువంటి దుకాణాలు ఎందు యూరియా లేదు మరొక దుకాణానికి పోతే ఏవో గారు ఆ దుకాణం పేరు రాయుచున్నారు కాబట్టి వారికే ఇస్తామని చెప్పుతున్నారు దీని ద్వారా రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నది ఏవో గారు ఈ విషయంపై చరవాణిలో ఏవో గారితో మాట్లాడినప్పుడు నేనొక ఒక్కరిని మాత్రమే ఉన్నాను వారి పని మీద వెళ్లారని చెప్పేదం జరుగుతుంది మేము లేనప్పుడు లైన్లో వెళుతున్న వాళ్లకు ఎందుకు ఇవ్వరు అని అడగగా రైతులు పై నిందలు వేయడం జరుగుతుంది. ముఖ్యంగా ఏదైతే రైతుల వద్ద నుండి ఏవో గారు రాసిచ్చినటువంటిది ఏ దుకాణంలోనైనా చెల్లే విధంగా చేయాలి మరియు రైతులకు అందుబాటులో ఉండాలి గాని కిలోమీటర్ల దూరం ఉండకూడదు దీనిపై ఏమైనా ప్రభుత్వ నిబంధన ఉందా అని అడుగుతే లేకుంటే మీ దగ్గర సంతకాలు పెట్టించుకొని రైతులు దొంగలు అని అంటే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం జరుగుతుంది. ముఖ్యంగా రైతు వేదిక పోయి వద్దకు పోయి తీసుకువెళ్లిన రైతులకు దొరకనటువంటి పరిస్థితి ఉంది .దీని ద్వారా ఏవో యొక్క పనితనం స్పష్టంగా కనబడడం జరుగుతుంది ముఖ్యంగా ఏవో గారితో చేరవాల్లో మాట్లాడినప్పుడు నిర్లక్ష్య సమాధానం తో పాటు రైతులను ఆమె వద్ద నుండి సంతకం పెట్టుకొని రైతులు దొంగలుగా చిత్రీకరించడం జరుగుతుంది కాబట్టి ఆమెపై శాఖాహారమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు మరియు జేడీఏ గారికి వ్యవసాయ ఫిర్యాదు చేయడం జరుగుతుంది వీడియో గారు ఎక్కడ ఉన్నారో ఎక్కడ పోయినాడో తెలువది పరిస్థితి ఇక్కడి వ్యవసాయ శాఖ అధికారుల పరిస్థితి చాలా దారుణంగా ఉంది కాబట్టి వెంటనే వ్యవసాయ శాఖ అధికారులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేయడం జరుగుతుంది లేకుంటే హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు అంటే మంత్రి కార్యాలయం ముందు పెద్ద ఎత్తున రైతులతో ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నాము మంత్రి గారికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వేశా అధికారుల పనితీరును పూర్తిగా సమీక్ష జరిపి రైతులకు అందుబాటులో ఉండే విధంగా చేయాలని బికేఎస్ డిమాండ్ చేయడం జరుగుతుంది

## పొత్కపల్లి హైస్కూల్లో జాతీయ క్రీడా తెలుగు భాష దినోత్సవ సంబరాలు

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 29( తెలంగాణ పత్రిక )





తెలుగు భాషలోని మాధుర్యం, గొప్పదనం ఇక ఏ భాషలోనూ లేదని ఎందరో కవులు కీర్తించారు. తేనెలొలుకు భాష.. మన తెలుగు భాష.. అమ్మదనం నిండిన కమ్మనైన భాష మన తెలుగు భాష.. అయితే, క్రమంగా వస్తున్న మార్పులతో తెలుగు భాష కనుమరుగు అవుతుందేమోనని ఆందోళన వ్యక్తం అవుతుంది.ఇతర భాషలపై మమకారంతో తెలుగు భాషకు దూరం అవుతున్నారని గుర్తించిన ప్రభుత్వాలు.. స్కూళ్లను తెలుగు పాఠ్యాంశాన్ని తప్పనిసరిగా భోదించాలని.ఓదెల మండలంలోని పోత్కపల్లి హైస్కూల్ నందు జాతీయ క్రీడా దినోత్సవం సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.హైస్కూళ్లలో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం వేడుకలు ఆగస్టు 29న, ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ తెలుగు కవి గిడుగు వెంకట రామమూర్తి జన్మదినాలను పురస్కరించుకుని నిర్వహిస్తారు. ఈ వేడుకలలోతెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గిడుగు రామ్మూర్తి పంతులు క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ద్యార్థులు వివిధ క్రీడా పోటీలలో పాల్గొంటారు, తెలుగు భాష యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు చేస్తారు. తెలుగు భాష అమ్మవంటిదని, అలాంటి భాషను మరువకూడదని ప్రధానోపాధ్యాయులు సాంబయ్య వివరించారు. చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుం దన్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు.తెలుగు భాషకు కృషి చేసిన కవుల కళాకారుల రచయితల ఛాయా చిత్రాలను విద్యార్థులు ప్రదర్శించారు.

# నిధులు మంజూరు చేసి సమస్యను పరిష్కరించాలి

జన్నారం మండల ప్రతినిధి ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక )



జన్నారం మండలంలోని వివిధ గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, వంతెనల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని ఆదిలాబాద్ ఎంపీ గేడం నగేష్ ను బిజెపి ఎస్టీ సెల్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బద్రి నాయక్ కోరారు. ఆదిలాబాద్ లో ఎంపీకి శుక్రవారం ఆయన వినతి పత్రం అందజేశారు. భారీ వర్షాల కారణంగా జన్నారం మండలంలో రవాణా వ్యవస్థకు తీవ్ర అంతరాయం కలిగిందని వెంటనే నిధులు మంజూరు చేసి సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ప్రజా పరిపాలనలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

**-బీజేపీ మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్ అధ్యక్షతన మీడియా సమావేశం.**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు, 29)




రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో బీజేపీ మండల అధ్యక్షుడు ఎడపెల్లి పర్శరాం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు గడిచిన కాని, ఈ రోజుకి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. బోయినిపల్లి మండల ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను పరిష్కరించడంలో స్థానిక నాయకత్వం ,స్థానిక చొప్పదండి,శాసనసభ్యులు ,అధికారులు పూర్తిగా విఫలం చెందారని తెలియజేయడం బాధాకరం అన్నారు. బోయినిపల్లి మండలంలోని స్థంభంపల్లి వద్ద ఉన్న గంజి వాగుపై నిర్మిస్తున్న వంతెన సకాలంలో పూర్తి చేస్తామని పలుమార్లు స్థానిక శాసనసభ్యులు ,జిల్లా కలెక్టర్, క్షేత్రస్థాయిలో పరిశీలించిన కూడా పనులు ప్రారంభించకుండా అక్కడే ఆగిపోవడం అనేది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం అని పేర్కొనడం జరిగుతుంది. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గంజి వాగు వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రోడ్డు కూడా వరద ప్రవాహానికి తెగిపోవడంతో ప్రజలందరు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు . కాబట్టి, వెంటనే స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పబ్లిసిటీ ప్రచారం కోసం కాకుండా ప్రజల అభివృద్ధి కోసం పనులను చేయడానికి గంజి వాగుపై ఆగిపోయిన వంతెన నిర్మాణాన్ని అతి త్వరలో పూర్తి చేయాల్సిందిగా భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ తరపున డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలో బిజెపి బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేయడానికి ఏమాత్రం వెనకాడపోమని స్పష్టం చేయడం జరిగినది. బోయినిపల్లి మండల రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్య యూరియా కొరత. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పంపించిన నివేదిక ప్రకారం, వర్షాకాల పంటకు తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సరిపడేంత యూరియా కేంద్ర ప్రభుత్వం పంపించిన కాని, కొంతమంది కాంగ్రెస్ నాయకులు, యూరియ ని బ్లాక్ చేసి రైతులకు తీవ్ర వ్యవసాయ సంక్షోభాన్ని కలిగిస్తున్నారు. కాబట్టి రైతులందరికి సరిపడే యూరియాని సకాలంలో ఎటువంటి ఆటంకాలు లేకుండా పంపిణీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నర్సింహచారి , బీజేపీ మాజి మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, బొంగాని అశోక్ గౌడ్,కొనకటి హరీష్ సారంపల్లి రాజు ,సుంకపాక ప్రభు , గంగాధర్ చారి,చెన్నాడిరాజిరెడ్డి,బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా ఆసుపత్రులు నిర్వహించకూడదు

**-జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు.**

ఏటూరునాగారం(ములుగు) ఆగస్ట్29 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:





కాలానుగుణ వ్యాధుల నివారణ చర్యలో భాగంగా ప్రైవేట్ ఆసుపత్రలను సందర్శించడం జరిగినది. అన్నీ ప్రైవేట్ ఆసుపత్రులలో అనివార్య పరీక్షలను నిర్వ హించకూడదు, ప్రైవేట్ ఆసుపత్రులకు వచ్చే రోగులకు అనవసర ఖర్చులకు గురి చేయద్దు, మరియు జిల్లాలోని ప్రతి ప్రైవేట్ ఆసుపత్రులు జిల్లా అధికారి అనుమతి, అర్హతలేకుండా ఆసుపత్రులను నిర్వహించకూడదు, అనుమతి ఉన్న ఆసుపత్రులలో కచ్చితంగా ప్రైస్ లిస్ట్ ప్రదర్శించాలి, ఆసుపత్రులలో వైద్యాన్ని అందించే ప్రతి వైద్యాధికారి పేరును విద్య అర్హతను ప్రదర్శించాల. మెడికల్ బయో వెస్టెజ్ మేనేజ్మెంట్ పాటించాలి, ప్రైవేట్ ల్యాబ్ ఓనర్స్ ఇష్టానసరం ల్యాబ్ పరీక్షలు నిర్వహించకూడదు మరియు జిల్లా పరిధిలోని ఆర్ ఎమ్ పి లు కేవలం ప్రధమచికిత్స మాత్రమే అందించాలి, అర్హత కు మించి వైద్యం, వైద్య పరీక్షలు నిర్వహించకూడదు. అన్నీ ప్రైవేట్ ఆసుపత్రులకు అనుమతి కలిగి ఉండాలి, మరియు క్లినికల్ ఎష్టబ్లిష్మెంట్ ప్రకారం నిర్వహించాలని, లేని వారి మీద, అర్హతకు మించి వైద్యం చేసేవారి మీద తప్పకుండ శాఖపరమైన చర్యలు ఉంటాయని అని జిల్లా వైద్య శాఖధికారి డా గోపాల్ రావు తెలిపారు. వారి వెంట డా చంద్రకాంత్, జిల్లా మలేరియా మరియు టీబి అధికారి మరియు కిరణ్ కుమార్, శంకర్ పాల్గొన్నారు.

# నిమజ్జన కార్యక్రమానికి మౌలిక సదుపాయాలను పర్యవేక్షించిన

**-తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా సిద్ధం ఉజ్వల్ రెడ్డి**

జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 29(తెలంగాణ పత్రిక)



జహీరాబాద్నియోజకవర్గం లో గణేష్ నిమజ్జనోత్సవంకీ ప్రధాన రహదారులు మరియు జహీరాబాద్ మండల కోత్తూరు నారింజ ప్రాజెక్ట్ సమీపంలో విద్యుత్ దీపాలకు సంభందించి అన్ని శాఖల అధికారులకు వెంటనే పనులు పూర్తి చెయ్యాలని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి ఆదేశించారు ఈ సందర్భంగా శుక్రవారం అల్గోల్ ప్రధాన రహదారి నుండి కోత్తూర్ వరకు ప్రధాన రహదారులను మరియు నారింజ ప్రాజెక్టును పర్యవేక్షించారు అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చెయ్యాలని ఆదేశించారు నిమజ్జనోత్సవం లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం నిమజ్జనోత్సవం జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి మాజీ కౌన్సిలర్లు రాజశేఖర్ డిసిసి ఉపాధ్యక్షుడు ముల్తాని సీనియర్ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి కోత్తూర్ గ్రామ మాజీ సర్పంచ్ జగన్మోహన్ హర్షవర్ధన్ రెడ్డి అశ్విన్ పాటిల్ జగదీశ్వర్ రెడ్డి బాణోత్ రాజు నాయక్ జగదీశ్ గుప్తా మరియు సర్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సంగప్ప ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి రంగా అరుణ్ ప్రజాప్రతినిధులు ఆయా శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు

## గణేష్ నిమర్జనం కు తగిన ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 29(తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ నియోజకవర్గం లో గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని గణేష్ నిమర్జనం (కొత్తూర్ శివారులోని నారింజ బ్రిడ్జి వద్ద) కట్టుదిట్టంగా తగు ఏర్పాట్లను చేయాలని ఆర్ – బి ఎమ్మార్వో మున్సిపల్ పోలీస్ విద్యుత్ తదితర శాఖల అధికారులను ఆదేశించిన శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ఈ సంధర్భంగా వారు ముఖ్యంగా అల్గోల్ చౌరస్తా ( మెఫ్ఫిల్ హొటల్ ) నుండి నారింజా వాగు వరకు గల రోడ్డు ను పరిశీలించి దెబ్బతిన్న రోడ్డును వెంటనే మరమ్మతులు చేయాలన్నారు ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా గణేష్ విగ్రహాల నిమర్జనం నారింజ లోనే చేయడం జరుగుతుంది అని సంబంధిత అధికారులు నిమర్జనం కి ఎలాంటి అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలని వర్షాల కారణంగా వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందున అధికారులు నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని కోరారు నిర్వాహకులు అధికారులతో సమన్వయంగా ఉంటూ శోభాయాత్రలను – నిమర్జనం కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి మాజి కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ నరసింహ గౌడ్ పట్టణ యూత్ అధ్యక్షులు కల్లెం రవి వెంకట్ గణేష్ వెంకట్ సాగర్ అక్షయ్ దేశ్పండే తదితరులు పాల్గొన్నారు

# న్యాయ వ్యవస్థపై అవగాహన పెంచుకోవాలి

**-డీఎల్ఎస్ఏ కార్యదర్శి స్వప్న రాణి.**

పెద్దపల్లి జిల్లా,ఆర్సి ఆగష్టు 29 (తెలంగాణ పత్రిక)




ప్రతి ఒక్కరూ దేశ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి స్వప్న రాణి అన్నారు.శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ బిసి కళాశాల బాలుర వసతి గృహం-2లో డిఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వప్న రాణి మాట్లాడుతూ చట్టాల పట్ల అవగాహన లేకపోవడం వల్ల చాలామంది తమ హక్కులను కోల్పోతున్నారని,అన్యాయానికి గురవుతున్నారని పేర్కొన్నారు.విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా భవిష్యత్తులో తమకు,తమ కుటుంబాలకు,సమాజానికి మేలు చేయవచ్చని ఆమె సూచించారు.ఈ సదస్సు యువతలో న్యాయ స్పృహను పెంపొందించడానికి ఉద్దేశించినదని తెలిపారు.సదస్సులో పాల్గొన్న న్యాయవాదులు విద్యార్థులకు వివిధ చట్టాల గురించి వివరించారు.ముఖ్యంగా,పోక్సో చట్టం,బాల కార్మిక చట్టం, సైబర్ క్రైమ్స్,మహిళల హక్కులు,పౌర చట్టాలు వంటి వాటిపై పూర్తి అవగాహన కల్పించారు.విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్,భాను,సంకీర్తన,ఆర్.ఝాన్సీ,బర్ల రమేష్ బాబు,శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రీ విద్యానికేతన్ లోజాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు



పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 29 ( తెలంగాణ పత్రిక )

ఆగస్టు 29 జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గాయత్రీ విద్యానికేతన్ లో క్రీడా దినోత్సవం వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా మనం జాతీయ క్రీడా దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 29 నిర్వహించుకుంటాము ఈ సందర్భంగా గాయత్రి విద్యానికేతన్ లో పిల్లలకు వాళ్ళ యొక్క జీవితంలో ఆటలు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి ఆటలలో పాటించవలసిన నియమ నిబంధనలను దాని వలన కలిగే ప్రయోజనాలను తెలియజేసి ప్రతిజ్ఞ చేయించారు .ఈ కార్యక్రమంలో పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయులైన ఆకుల అజయ్ బట్టల మంజుల లను సన్మానించారు .ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ కరెస్పాండెంట్ రజనీ దేవి ప్రిన్సిపల్ విజయ్ వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక పాల్గొన్నారు.

## ఓటర్ లిస్టులోని అభ్యంతరాలను తెలియజేయండి

**-గూడూరు ఇన్చార్జి ఎంపీడీవో అడ్లకట్ల సత్యనారాయణ**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 29. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల ఓటర్ల జాబితాలో సవరణలను శనివారం లోగా తెలియజేయాలని ఇన్చార్జ్ ఎంపీడీవో సత్య నారాయణ తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గురువారం నుంచి స్థానిక కార్యదర్శి ఆధ్వర్యంలో, గ్రామ ఓటర్ జాబితా ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. తమ పేరు ఓటరు జాబితాలో చూసుకుని ఏదైనా సవరణలు ఉంటే, ఈనెల 30 లోపు నేరుగా మండల పరిషత్ కార్యాలయంలో లిఖిత పూర్వకంగా అందజేయాలన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్



జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 29(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ నియోజకవర్గం లోని ఝరసంఘం మండలం బొప్పన్పల్లి గ్రామానికి చెందిన జి సిద్ధప్ప ముఖ్యమంత్రి సహాయనిధి నుండి విడుదలైన రూ.15,000/- విలువ గల చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేసిన శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్ మాజి కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ అశోక్ షెరీ సత్యం ముదిరాజ్ గ్రామ యువ నాయకులు శశి వర్ధన్ రెడ్డి బి బసంతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సూర్య విక్రమాదిత్య పుట్టినరోజు వేడుకలు



మధిర తెలంగాణ పత్రిక :-

ముదిగొండ మండలం వల్లభి గ్రామంలో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బిచ్చాల అన్వేష్ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ సహకారంతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క - నందిని విక్రమార్క తనయుడు యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మల్లు సూర్య విక్రమాదిత్య పుట్టినరోజు సందర్భంగా గవర్నమెంట్ ఆస్పత్రిలో పండ్లు %డ% బ్రెడ్ పంపిణీ చేశారు రాబోయే రోజుల్లో సూర్య విక్రమాదిత్య రాష్ట రాజకీయాలలో రాణించాలి అని , సంతోషంగా ఉండాలి అని ఆకాంక్షించారు ,ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఏలూరి భాస్కర్ గారు , ఆత్మ కమిటీ డైరెక్టర్లు పిల్లుట్ల రాఘవ గారు , షేక్ గుడ్ సాహెబ్ గారు , ఎస్సి సెల్ అధ్యక్షులు శ్రీ చేకూరి రామారావు గారు , యువజన కాంగ్రెస్ నాయకులు దరిపల్లి వెంకటేష్ , సురపల్లి అనిల్ , సురపల్లి వీరబాబు , లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన బిజెపి నాయకులు



పోతంగల్ తెలంగాణ పత్రిక ఆగస్టు 29.

పోతంగల్ మండలంలోని సుంకిని గ్రామంలో భారీ వర్షాలకు పంట పొలాలు దెబ్బతినడంతో రైతులకు తీవ్ర నష్టం జరిగిందని స్థానిక నాయకుల సమాచారం అందిచటంతో సుంకిని గ్రామంలో పర్యటిస్తూ నీటి ప్రహవం, వరద ప్రభావం అధికం కావడంతో నీరు ఇళ్లల్లోకి ప్రవహించిందని స్థానిక నాయకులు ఎన్నారై కోనేరు శశాంక్ కు సమాచారం అందించారు. స్థానిక నాయకుల సమాచారం మేరకు గ్రామంలోని పర్యటించి నష్టపోయిన బాధితులను ఆయన వంతుగా బియ్యం బ్యాగులను అందజేశారు. అనంతరం అధికారులతో మాట్లాడి సుంకిని గ్రామ ప్రజలకు సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆయన అధికారులకు కోరారు. బాధిత కుటుంబాలకు నేను అండగా ఉంటానని కోనేరు శశాంక్ భరోసా కల్పించారు. ఆయన వెంట ప్రకాష్ పటేల్ రాజా గౌడ్ స్థానిక బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు.

# నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కృష్ణారెడ్డి వినయ్ సబ్ కలెక్టర్ తనిఖీ



తెలంగాణ పత్రిక ఆగస్ట్ 29బోధన్

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి. మరియు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహ బోధన్ మండలంలోని హున్సా మందర్న ఖాజపూర్ గ్రామాలను తనిఖీ చేసిన అధికారుల బృందం. నిజాంబాద్ జిల్లాలో భారీ వర్షాలు నిజాంసాగర్ ఆ యకట్టుకు ప్రాజెక్టు కింద జలమట్టం పెరగడంతో వల్ల బోధన్ సాలూర మండలంలోని లోతట్టు గ్రామాలు ముంపునకు గురయ్యాయి ముఖ్యంగా. హున్సా మందర్న గ్రామాలలో ముంపు తీవ్రత ఎక్కువగా కనిపిస్తుంది వరద నీరు ఎక్కువగా రావడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

# ఎంగేజ్మెంట్ శుభకార్యం లో పాల్గొన్న టీజీఐడీసీ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 29(తెలంగాణ పత్రిక)

బీదర్ పట్టణంలోని పటేల్ ప్యాలెస్ లో గురువారం రాత్రి మొగుడంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మొహమ్మద్ కుతుబుద్దీన్ కుమారుని ఎంగేజ్మెంట్ శుభకార్యం లో పాల్గొన్న సెట్విన్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి టీజీఐడీసీ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి వారితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మెరుపు కుంట బుంగ పూడ్చివేత

నంగునూరు, ఆగష్టు 29(తెలంగాణ పత్రిక):



ఎగువన కురిసిన వర్షాలకు సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని ముండ్రాయి గ్రామంలో మెరుపు కుంట చెరువుకు బుంగ పడింది. దీంతో నీరంతా నీరు వృథాగా వెళుతోంది. విషయం తెలుసుకున్న నంగునూరు తహశీల్దార్ సరిత శుక్రవారం మొండి కుంటను పరిశీలించారు. నీటిపారుదల శాఖ ఏఈ రాజు, ఇతర అధికారులతో కలిసి గడ్డకట్టిన సిమెంట్ బస్తాలతో పాటు, ఇసుకను బస్తాల్లో నింపి బుంగను తాత్కాలికంగా పూడ్చి వేశారు. మళ్ళీ బుంగ ఏర్పడకుండా శాశ్వత చర్యలు తీసుకునేందుకు నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. వర్షాల వల్ల మండల పరిధిలోని చెరువులు, కుంటలకు నష్టం వాటిల్లితే రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారుల దృష్టికి తేవాలని తహశీల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

# శ్రమదానంతో తెగిపోయిన కల్వర్టు పనుల మరమ్మత్తులు చేసుకున్న గ్రామస్తులు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు,29)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో గత రెండు రోజుల నుండి కురిసిన భారీ వర్షాల కారణంగా స్తంభంపెల్లి, గంజి వాగు వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కల్వర్టు మట్టి రోడ్డు కొట్టుకపోవడం జరిగింది. దీనివలన నిన్నటి నుండి నేటి వరకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. స్పందించిన స్తంభంపెల్లి, గుండన్నపల్లి గ్రామ ప్రజలు యువత, సహకారంతో స్వచ్ఛందంగా శ్రమదానం చేయడానికి ముందుకు వచ్చి జేసీబీ సహాయంతో కల్వర్టు పైపులు సెట్ చేసి దానిపై మట్టి పోయడం జరిగింది. పైపులలో పేరుకుపోయిన చెత్తను తీసి నీటి ప్రవాహం త్వరగా పోయే విధంగా శ్రమదానం చేయడం జరిగింది. గత 16 నెలలలో ఎన్ని సార్లు పాదయాత్ర, బైకు ర్యాలీ, ప్రజావాణిలో దరఖాస్తులు, పలు రకాలుగా నిరసనలు చేస్తూనే ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, స్పందించకపోవడం వారి యొక్క చిత్తశుద్ధి రెండు



నియోజకవర్గాల ప్రజలకు అర్థమయితుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, స్థంభంపల్లి గంజి వాగు వద్దకి వచ్చి పరిశీలించి వెంటనే పనులు మొదలయ్యే విధంగా చొరవ చూపెట్టాలని హై లెవెల్ వంతెన అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేయాలని రెండు నియోజకవర్గాల ప్రజలు ఎమ్మెల్యే,ని కోరడం జరుగుతుంది.చిన్నపాటి వర్షానికే స్తంభంపెల్లి గ్రామ చుట్టుపక్కల మొత్తం రాకపోకలు నిలిచిపోవడం వలన రైతులకు, నిత్యం కూలీ పని చేసుకునే కూలీలకు, విద్యార్థులకు, ఆరోగ్య సమస్యల పరంగా అత్యవసర సేవలకు వెళ్లాలంటే దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నాము కాబట్టి ఈ సమస్యకు పరిష్కారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చూపెట్టాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో మాజీ



సర్పంచ్ అక్కనపెల్లి జ్యోతి కరుణాకర్, కొప్పుల మధు, అక్కెనపల్లి కళ్యాణ్, బొంగానీ అశోక్, కస్తూరి బాపురెడ్డి,అక్కెనపల్లి పరశురాములు, అజయ్, కార్తీక్, మేడుదుల మల్లేశం, మేడుదుల రమేష్, చంద్రగిరి మహేందర్, విజయ్, మోహన్ దాస్, గణేష్, సురేష్, గంగయ్య, శ్రీనివాస్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలు అధికారులు ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటించాలి

-ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువులు, వాగులు, వంకల దగ్గరికి వెళ్లరాదు

-ప్రవాహాలను దగ్గరగా వెళ్లి చూడటం,వాటి వద్ద ఫోటోలు లేదా సెల్ఫీలు తీయడం ప్రజల ప్రాణాలకు ప్రమాదకరము

-తహశీల్దార్ గ్రేస్ బాయి

నార్సింగి ఆగస్టు 29 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండల వ్యాప్తంగా గత మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వాగులు,వంకలు,అలుగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని స్థానిక తాసిల్దార్ గ్రేస్ బాయ్ అన్నారు.ఈ సందర్భంగా పలు గ్రామాలలో చెరువులను కుంటలను ఆర్.ఐ శ్రీధర్ తో కలిసి శు క్రవారం ఉదయం పరిశీలించారు.తహశీల్దార్ మీడియాతో మాట్లాడుతూ నార్సింగి మండలం రెడ్ అలెర్ట్ లో ఉందని,గత మూడు రోజులుగా



కురుస్తున్న అతి భారీ వర్షాలకు చెరువులు కుంటలు వాగులు, పొంగి పొర్లుతున్నాయని,ఇప్పటివరకు ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదని అన్నారు.ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువులు,వాగులు,వంకల దగ్గరికి వెళ్లరాదని విజ్ఞప్తి చేశారు.ప్రమాదకరమైన ప్రదేశాలకు వెళ్లడం వల్ల ప్రాణ నష్టం జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.చేపల కోసం వెళ్లి ప్రాణాల పైకి తెచ్చుకోవద్దని ఆమె అన్నారు. ప్రవాహాలకు దగ్గరగా వెళ్లి చూడటం, సెల్ఫీ,ఫొటోలు తీయడం ప్రమాదకరమని అన్నారు.శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఎవరు ఉండవద్దని అలాంటి పరిస్థితి ఎవరికైనా ఉంటే రెవెన్యూ సిబ్బందికి గాని పంచాయతీ కార్యదర్శి గాని తెలియజేస్తే వారిని సురక్షిత ప్రాంతానికి తరలిస్తామని, అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటకు రావాలని ఆమె కోరారు.అనంతరం వల్లభాపూర్ వద్ద భారీ వర్షాలకు రోడ్డు దెబ్బ తినడంతో జాతీయ రహదారి పై జిఎంఆర్ అధికారులు మరమ్మత్తులు నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న తహశీల్దార్ అక్కడికి వెళ్లి మరమ్మత్తు పనులను పరిశీలించి పలు సలహాలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గ్రేస్ బాయ్ ఆర్.ఐ శ్రీధర్,ఇరిగేషన్ ఏఈ సాయికిరణ్,ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రవికుమార్,వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ,జిఎంఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ అధికారంలోకి రావడం ద్వారానే బహుజనుల అభివృద్ధి జరుగుతుంది

-అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయాలి .

-చింతూరు గ్రామ ప్రజలకు తెల్ల ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.

-కొండా చరణ్ బీఎస్పీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు .

వాజేడు (తెలంగాణ పత్రిక) ఆగస్టు 29.

వాజేడు మండలంలోని చింతూరు గ్రామంలో వాజేడు మండల బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు ములకల సందీప్ ఆధ్వర్యంలో బిఎస్పీ పార్టీలో చింతూరు గ్రామానికి చెందిన ఎనిమిది కుటుంబాలు జాయిన్ అవ్వడం జరిగింది ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం అసెంబ్లీ అధ్యక్షులు కొండా చరణ్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనారిటీ ప్రజల అభివృద్ధి కోసం సామాజిక న్యాయం కోసం రాజ్యాధికారం కోసం పనిచేస్తున్న



పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని అన్నారు భారత రాజ్యాంగం రక్షింపబడినప్పుడే భారత రాజ్యాంగం సంపూర్ణంగా అమలు జరిగినప్పుడే బహుజన జాతుల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు బిఎస్పీ మాత్రమే భారత రాజ్యాంగాన్ని రక్షించడంలో చిత్తశుద్ధితోటి పనిచేస్తుందని భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు చేయగలిగే ఏకైక పార్టీ బిఎస్పీ అని తెలిపారు బహుజన్ సమజ్ పార్టీలో జాయిన్ అవడం వీరి చైతన్యానికి నిదర్శనమని వారికి బి.ఎస్.పి నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు చింతూరు గ్రామానికి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయ్యాడని అన్నారు చింతూరు గ్రామం వరకు ఉన్న రోడ్డుని ఇప్పటివరకు నిర్మించలేదని చింతూరు పంచాయతీలోని పంచాయతీ కార్యాలయాన్ని చింతూరు కి ఇప్పటివరకు తరలించలేదని పాఠశాలను నిర్మించలేదని విమర్శించారు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని వెంకట్రావు మళ్లీ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని విమర్శించారు బీఎస్పీ కి అధికారం ఇస్తే ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలు ప్రజలు పడుతున్న ఇబ్బందులు పరిష్కరించబడతాయని అన్నారు బహుజనులు బిఎస్పీని ఆదరించాలని బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిఎస్పి వాజేడు మండల అధ్యక్షులు ములకల సందీప్, అంజి బాబు, రాములు, చెంచు, వేణు, సాయి తేజ, నాగరాణి, సరోజిని, సమ్మక్క, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు .

# ఇళ్ల స్థలాల కోసం జిల్లా కలెక్టరేట్ ముందు జర్నలిస్టుల నిరసన

- కలెక్టరేట్ ముట్టడి చేసిన టియూడబ్ల్యూజే (ఐజేయు)

నిర్మల్ జిల్లా ప్రతినిధి, 29ఆగస్టు(తెలంగాణ పత్రిక):

నిర్మల్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులు తమ ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టియు డబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వ ర్యంలో జరిగిన ఈ ఆందోళ నలో, అర్హులైన జర్నలిస్టులం దరికీ వెంటనే ఇళ్ల స్థలాలు, రైల్వే పాసులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొండూరు ర వీందర్, ప్రధాన కార్యదర్శి వెం క గారి భూమయ్య మాట్లాడు తూ..జర్నలిస్టుల కుటుంబాల ఆవేదన నిరసనకారులు, స మాజంలో ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురా వడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తు చే శారు. పల్లెల నుంచి పట్టణాల వరకు 24 గంటలూ శ్రమిస్తున్న ప్పటికీ, తమకు సొంత ఇల్లు లేకపోవడంతో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, ఇతర జిల్లాల్లో జర్నలి స్టులకు ఇప్పటికే ఇళ్ల స్థలాలు కేటాయించారని, అదే తరహా లో నిర్మల్ జిల్లాలో కూడా అ న్ని మండల కేంద్రాలతో పాటు నిర్మల్ పట్టణంలో ఇళ్ల స్థలా లను మంజూరు చేయాలని కోరారు.సమస్యల పరిష్కారం లో ప్రభుత్వ



నిర్లక్ష్యం జర్నలిస్టు లు ఎదుర్కొంటున్న సమస్య లు ఇళ్ల స్థలాలకు మాత్రమే పరిమితం కాలేదు. వారికి స రైన గుర్తింపు కార్డులు, రైల్వే పాసులు, ఆరోగ్య భీమా వంటి సౌకర్యాలు లేకపోవడం వల్ల నిత్యం ఆర్థికంగా, సామాజికం గా అనేక ఇబ్బందులు పడుతు న్నారు. చాలామంది జర్నలి స్టులు తక్కువ జీతాలతో పని చేస్తున్నందువల్ల, తమ కుటుం బాల కనీస అవసరాలను తీర్చడానికే కష్టపడుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో, ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించడానికి చొరవ చూ పకపోవడం వారిని మరింత నిరాశకు గురిచేసింది. ప్రభు త్వం స్పందించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు అన్ని సౌకర్యాలను కల్పించాలని, వారి శ్రమను గుర్తించి గౌరవిం చాలని ఈ నిరసనకారులు డిమాండ్ చేశారు.కలెక్టర్ స్పం దనపై ఆశలు తమ డిమాం డ్లతో కూడిన వినతి పత్రాన్ని పరిపాలనా అధికారికి అందజే సిన అనంతరం, వారు ఈ స మస్యపై జిల్లా కలెక్టర్ సాను కూలంగా స్పందించి



తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తమ డి మాండ్లను వెంటనే పరిష్కరిం చకపోతే, ఈ నెల 29న జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.ఈ నిర సన కార్యక్రమం జర్నలిస్టుల నివాస సమస్య ఎంత తీవ్రంగా ఉందో మరోసారి స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో జాతీయ కమిటీ సభ్యులు గాండ్ల రాజశేఖర్, సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు టి. రవీందర్, జిల్లా సంయుక్త కార్యదర్శి సట్ల హనుమాన్లు, జల్దా మనోజ్, చావణ్ ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు డిఎస్ మధు , రాహుల్, విజయ్ కు మార్, సవీణ్, చంద్ర మోహన్ గౌడ్, లక్ష్మీనారాయణ. వరప్ర సాద్, రమణ, లింగేశ్వర్, నవీ న్,దిగంబర్, శివకుమార్, నరేష్ గౌడ్, సట్ల శంకర్, జి అ శోక్, కే రమేష్, కే రాజు, ఈ సంకేత్ వర్ధన్, కైసర్ సాజిద్, కౌసర్ జానీ, సిహెచ్ రవి, ఆ డెపు శ్రీనివాస్, వడ్లకొండ నరేష్,జిల్లాలోని పలు మం డలాల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజే శారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మున్సిపాలిటీ కార్యాలయం ముందు బిజెపి నాయకుల ధర్నా

-ప్రజా సమస్యలు చెబితే, డబ్బులు ఇవ్వండి అభివృద్ధి చేస్తాం అని నిర్లక్ష్యం.

-జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ అనుచిత వ్యాఖ్యలు.

హుజురాబాద్ ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక)

బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు గత మూడు నెలలుగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వరద ముంపు ప్రాంతాల్లో చర్యలు చేపట్టాలని వివిధ రూపాల్లో నిరసన తెలిపిన మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరించి, నిన్న ఉదయం రెండు గంటల వర్షానికి అంబేద్కర్ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీలలో కొన్ని ఇళ్ళలోకి వరదనీరు చేరుతుంటే వరద ముంపు భాదితులు ఫోన్ చేసిన కమిషనర్ లిఫ్ట్ చేయలేదని, బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు దృష్టికి భాదితులు తీసుకురాగా, స్పందించి కమిషనర్ కి ఫోన్ చేస్తే స్పందించలేదని, వరద ముంపు భాదితులు పెట్టిన వీడియోలు వివిధ ప్రెస్ గ్రూపులో కొలకాని రాజు పోస్ట్ చేయగా, ఆ వీడియో చూసిన కమిషనర్ బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు కి ఫోన్ చేసి నిర్లక్ష్యంగా మాట్లాడుతూ, నువ్వు డబ్బులు



ఇవ్వు అభివృద్ధి చేస్తా అంటూ వ్యంగ్యంగా మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని మున్సిపల్ ఆఫీస్ ముట్టడి చేసి ధర్నా కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, కమిషనర్ బయటకు వచ్చి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు మాట్లాడుతూ గత సంవత్సరం, ఈ సంవత్సరానికి ముందే రెండు సంవత్సరాల పన్ను వసూలు చేసి రాష్ట్రంలోనే పన్ను వసూలు లో మొదటి స్థానంలో నిలిచిందని, మూడు కోట్ల రూపాయలు పారితోషికం తీసుకున్న అని గొప్పలు చెప్పుకొంటున్న కమిషనర్, ఈ మూడు నెలలుగా ఒక్క రూపాయి కేటాయించి కొత్తగా కాలువలు నిర్మించ లేరా, వరద ముంపు ప్రాంతాల్లో అభివృద్ధి చేయడం నీకు ఇష్టం లేదా, లేక కమిషన్లు వచ్చే పనులే చేస్తారా అని నిలదీసారు, నిన్న మీరు ఫోన్ లో డబ్బులు ఇవ్వు పనులు చేస్తా అని అడగడం, నువ్వు అధికారివా, లేకా రాజకీయ నాయకుడివా అని ఎద్దేవా చేశారు.నీకు అభివృద్ధి పనులు కావాలంటే ఆఫీసులో కూర్చోవడం కాదు, ప్రభుత్వం దృష్టి కి తీసుకు పోవాలని కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్న గారిని కలిసి నిధులు తెచ్చుకోవాలని సలహా ఇచ్చారు, ఇప్పటికైనా ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే ఇంకా ప్రజలను కలుపుకుని ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, రమా రెడ్డి, దొంతుల రాజ్ కుమార్, పల్లపు రవి, కైలాసకొటి గణేష్, బచ్చు శివన్న, మోతె స్వామి, ఇటుకాల స్వరూప, నిరుపరాణి, కనుమల్ల లక్ష్మి, రాచపల్లి ప్రశాంత్, బూరుగుపల్లి రాము, శనిగరపు రవి, విజిగిరి రవిందర్, శ్రీవర్తి ప్రవీణ్, మురికి మహేష్, యాంసాని సమ్మయ్య, కురిమిల్ల అశోక్, ఆకుల పోచయ్య, మ్యాదరి శంకర్, విజేందర్, మంథని అశోక్, గుర్రం పరుశురాములు పాల్గొన్నారు.

# స్కూల్ యాజమాన్యాలతో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల సమన్వయ సమావేశం

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆగష్టు 29,(తెలంగాణ పత్రిక)

స్కూల్ ట్రాన్స్ పోర్టేషన్ కు సంబంధించిన ట్రాఫిక్ నిర్వహణ, ట్రాఫిక్ సమస్యలపై 29.08.2025న సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో మాదాపూర్ జోన్ పరిధిలోని స్కూల్లో యాజమాన్యాలతో సైబరాబాద్ జాయింట్ సిపి ట్రాఫిక్ డా. గజారావు భూపాల్, ఐ.పి.ఎస్., ఇతర ట్రాఫిక్ సిబ్బందితో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో చర్చించిన ముఖ్య అంశాలు.స్కూల్ వాహనాలను ఎక్కువ మంది విద్యార్థులు వినియోగించేలా స్కూళ్ల యాజమాన్యాలు ప్రోత్సహించాలి. ప్రైవేట్ కార్ల వినియోగం తగ్గించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి.రద్దీ ఎక్కువ గా వుండే సమయాల్లో స్కూల్ పక్కన, యు-టర్న్ తీసుకునే ప్రాంతాల్లో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య ఉంది. తదనుగుణంగా స్కూల్ ట్రాన్స్ పోర్టేషన్ వాహనాలకు ప్రణాళిక వేసుకోవాలి. ముఖ్యంగా ఒకే మార్గంలో ఎక్కువ స్కూల్ వాహనాల రద్దీ పెరగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలి.తల్లిదండ్రులు ప్రైవేట్ వాహనాల



వినియోగాన్ని తగ్గిస్తే, స్కూల్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్య కొంతమేర తగ్గే అవకాశం ఉంది..స్కూల్ సమయాల వేళలో వ్యత్యాసం పాటించడం వలన రోడ్లపై వాహనాల రద్దీని తగ్గించవచ్చు.స్కూల్ యాజమాన్యాలు కార్ పోలింగ్ పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ద్వారా వాహనాల రద్దీని తగ్గించే అవకాశం ఉంది. బస్సు డ్రైవర్లకు నిరంతరం ఆల్కహాల్ పరీక్షలు నిర్యాహించాలి. తద్వారా విద్యార్థులకు సురక్షితమైన ప్రయాణం కల్పించవచ్చు. స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయా సంబంధిత స్కూలు యాజమాన్యాలు స్పష్టమైన ప్రయాణ మార్గాలు, మార్గదర్శకాలు సూచించాలి. పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ట్రాఫిక్ పోలీసులు కలిసి సమర్థవంతమైన, సురక్షిత ట్రాఫిక్ నిర్వహణలో భాగస్వామ్యం అవ్వాలి. ఈ సమావేశంలో మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ సీ ఎస్ సీ సీఈఓ నావేద్ ఖాన్, శాంతా మరియా ఇంటర్నేషనల్ స్కూల్, ఫినిక్స్ గ్రీన్స్ ఇంటర్నేషనల్ స్కూల్, గ్లోబల్ ఎడ్జ్ స్కూల్ నార్సింగి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నానక్ రామ్ గూడ, చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్ మజీద్ బండ, మెరీడియన్ స్కూల్ మాదాపూర్, ఓక్ రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ నానక్ రామ్ గూడ, నాసర్ స్కూల్ గచ్చిబౌలి, శ్రీనిధి ఇంటర్నేషనల్ స్కూల్, బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్, పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్, తదితర స్కూల్ యాజమాన్యాలు పాల్గొన్నారు..

# సర్కార్ బడుల్లోనే నాణ్యమైన విద్య

-ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

-నాటి విద్యార్థిగా నేడు ఎమ్మెల్యేగా శంకుస్థాపన చేయడం నాకెంతో సంతోషం..

-నూతన హైస్కూల్ భవనాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు.

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 29 ( తెలంగాణ పత్రిక)

సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు నూతనంగా రూ.1 కోటి 40 లక్షల నిధులతో 9 గదుల నిర్మాణానికి గాను శుక్రవారం ఎమ్మెల్యే విజయ రమణారావు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తాను సుల్తానాబాద్ లోని ఈ ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ కాలేజ్ పూర్వ విద్యార్థి కావడం గర్వంగా ఉందన్నారు. ఇదే హైస్కూల్ నాటి విద్యార్థిగా ఇప్పుడు ఇదే హైస్కూల్ భవనాలకు శంకుస్థాపన చేయడం, అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. హైస్కూల్, కాలేజ్ ని ఎంత సాధ్యమైతే అంతవరకు అభివృద్ధి చేస్తానని అన్నారు. హైస్కూల్ స్టూడెంట్స్ పై అంతస్తులో ఇప్పుడున్న గదుల వల్ల శబ్ద కాలుష్యం, అసౌకర్యం ఉన్నందున కొత్త తరగతి



గదుల భవన సముదాయాన్ని నిర్మిస్తున్నట్టు చెప్పారు. హైస్కూల్ లో విద్యార్థుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందని చెప్పారు. క్వాలిఫైడ్, ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులు ఉండే ప్రభుత్వ స్కూల్లలోనే పిల్లలను చదివించాలని ఆయన కోరారు. ప్రభుత్వ స్కూళ్లలో మంచి రిజల్ట్స్ వస్తున్నాయని తెలిపారు. ఈ దిశగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. రానున్న రోజుల్లో మరిన్ని సౌకర్యాలతో హైస్కూల్ ను తీర్చి దిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థుల సంఖ్య పెంచే బాధ్యత మాత్రం స్థానిక ప్రజాప్రతినిధులు, టీచర్ల పైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్



కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, హెచ్ఎం రత్నాకర్ రెడ్డి, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఎంఈఓ రాజయ్య, మున్సిపల్ కమిషనర్ రమేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, పన్నాల రాములు, ఎం రవీందర్, కుమార్ కిషోర్, అమిరిశెట్టి రాజలింగం, అమిరిశెట్టి తిరుపతి, పల్లా సురేష్, పడాల అజయ్ గౌడ్, సత్యనారాయణ రావు, మాజీ కౌన్సిలర్లు రాజయ్య, రఫీక్, మార్కెట్ డైరెక్టర్ నన్ను, మొబీన్, చందు, కాలేజీ ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# కట్టు కాలువకు మరమ్మత్తు చేసుకున్న రైతులు

-వృధాగా వెళుతున్న మైసమ్మ చెరువు నీటిని చింతల చెరువులోకి తరలింపు....

నంగునూరు, ఆగస్టు 29(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని చెరువు నుంచి చింతల చెరువుకు వెళ్లే కట్టు కాలువ(ఫీడర్ ఛానల్)ను రైతులు మరమ్మత్తులు చేసుకున్నారు. గతంలో కమలాయపల్లిలోని ఎలగలరాయని చెరువు నుంచి నంగునూరు మండలంలోని ఖానాపూర్ లోని మొండికుంట, అంక్షాపూర్ లోని నబీ చెరువు, నంగునూరులోని పెద్ద చెరువు, మైసమ్మ చెరువు, చింతల చెరువు, చౌడు చెరువులను నింపేందుకు కట్టు కాలువను తవ్వారు. ఎగువన కురిసిన వానలతో మైసమ్మ చెరువు



లోకి నీరు చేరి మత్తడి దూకుతోంది. దీంతో నీరంతా అక్కెనపల్లి పెద్ద వాగు(మోయ తుమ్మెద వాగు) లోకి వృధాగా వెళుతోంది. మైసమ్మ చెరువు నుంచి చింతల చెరువులోకి వెళ్లే కట్టు కాలువ పూడికతో నిండిపోవడంతో చింతల చెరువులోకి నీరు చేరడం లేదు. పూడిక తీసేందుకు నీటిపారుదల శాఖ అధికారులు చొరవ చూపలేదు. దీంతో మీరంతా మైసమ్మ చెరువు మత్తడి ద్వారా వృధాగా వెళుతోంది. దీంతో చింతల చెరువు ఆయకట్టు రైతులు వల్లపురెడ్డి రజనీకర్ రెడ్డి, జీడిపల్లి రజనీకర్ రెడ్డి, పప్పు సురేందర్ రెడ్డి, వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి, సంపత్, కిషన్ రెడ్డి తదితర రైతులు రెండు రోజుల నుంచి శ్రమించి పూడికను తీసివేశారు. కాలువలో మొలిచిన చెట్లను తొలగించారు. దీంతో చింతల చెరువులోకి నీరు చేరుతోంది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వృధాగా వెళుతున్న వరద నీటిని ఒడిసి పట్టుకుని భూగర్భ జలాలను కాపాడుకోవాలనే ఉద్దేశంతో వర్షం పడుతున్నా లెక్కచేయకుండా కట్టు కాలువలోని పిచ్చి మొక్కలను తొలగించినట్లు తెలిపారు.

## మహిళా రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలు

- దుబ్బాక మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్.

దుబ్బాక, ఆగస్టు29(తెలంగాణ పత్రిక):

వ్యవసాయ యాంత్రీకరణ ఉపమిషన్ పథకం 2025-26 లో భాగంగా దుబ్బాక మండలంలోని మహిళా రైతులకు సబ్సిడీపై మండలానికి 16 వ్యవసాయ యంత్ర పరికరాలు కేటాయించడం జరిగిందని శుక్రవారం మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటవేటర్లు 7, తైవాన్స్ ప్రేయర్లు7, పవర్ వీడర్ 7హెచ్పి, బ్రష్ కట్టర్లు 2 అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. తైవాన్ స్పేయర్ 15500, రోటవేటర్ 93000, పవర్ విడర్ 36000, బ్రష్ కట్టర్ 12000 రైతు చెల్లించవలసిఉంటుందన్నారు. పైన పేర్కొన్న యంత్ర పరికరాలు అవసరం ఉన్న రైతులు దరఖాస్తు ఫారం, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్ సి, పట్టాదారు పాసు బుక్ జిరాక్స్ లతో సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు.

## 50వేలు అందించిన కరీంనగర్ డైరీ సంస్థ చైర్మన్

దుబ్బాక, 29 ఆగస్టు(తెలంగాణ పత్రిక):



కరీంనగర్ డైరీ, సభ్యులకు ఆర్థిక భరోసా కల్పించడంలో భాగంగా హఠాత్తుగా మరణించిన సభ్యుల కుటుంబాలకు 50వేల రూపాయల రైతు భరోసా(బీమా) అందిస్తుంది. ఈ పథకం కింద దుబ్బాక మండలం రామక్కపేట గ్రామానికి చెందిన గుంటి నర్సింలు తండ్రి గుంటి లచ్చయ్య కుటుంబానికి కరీంనగర్ డైరీ ఈ సహాయాన్ని అందించింది. డిసెంబర్ 14న జరిగిన ప్రమాదంలో మరణించిన గుంటి నర్సింలు భార్య గుంటి మాధవికి, కరీంనగర్ డైరీ ఛైర్మన్ చలిమెడ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లాలోని హగ్రహారంలో 50వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డైరీ మేనేజర్ రాజు, ప్రెసిడెంట్ చింతల ప్రశాంత్, సూపర్వైజర్ బోట్ల ప్రవీణ్, కార్యదర్శి గుంటి కనకరాజు కూడా పాల్గొన్నారు. ఈ ఆర్థిక సహాయం కుటుంబానికి కొంత ఉపశమనం కల్పిస్తుందని డైరీ సభ్యులు పేర్కొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

- మండపాల వద్ద అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసుకోవాలి.

- దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్.



దుబ్బాక, ఆగస్టు29 (తెలంగాణ పత్రిక):

దుబ్బాక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం వినాయక మండపాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన పిఎస్ కమిటీ సమావేశంలో దుబ్బాక సిఐ పాలెపు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి, నవరాత్రి ఉత్సవాలను, ప్రశాంతమైన వాతావరణంలో, నిర్వహించుకోవాలని శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, జరగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మండపాల వద్ద ప్రతిరోజు, రాత్రి ఇద్దరు కాపలాగా ఉండాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని, విద్యుత్ సమస్యలు తలెత్తితే వెంటనే ఆ శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు. నిమజ్జనం రోజు పెద్ద చెరువు వద్ద పురపాలక సిబ్బందితో, ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని, గజ ఈతగాల్లను అందుబాటులో ఉంచుతూ, నిమజ్జనానికి క్రేన్ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎస్ఐ కీర్తి రాజు, మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ సేవా పురస్కారం అందుకున్న గండి రంజిత్ కుమార్ గౌడ్

-మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా సేవా పురస్కారం అందుకున్న కోరపల్లివాసి.



హుజరాబాద్ ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక)

సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ ఎనిమిదవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన గండి రంజిత్ కుమార్ గౌడ్ అవార్డును అందుకున్నారు. నిత్యం గీతా కార్మికుల సమస్య కోసం పోరాటం చేస్తూ గీత కార్మికుల హక్కుల సాధనకై కృషి చేస్తూ కార్మికులను బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళుతున్న రంజిత్ గౌడ్ కు ఈ అవార్డును అందజేయడం జరిగింది. వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారికి ఈ పురస్కారం అందజేయడం జరుగుతుంది.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్

GENERAL NEWS

# పటాన్చెరులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ త్వరలో ప్రారంభం



పటాన్చెరు ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక):



పటాన్చెరు ప్రజలకు, కార్మికులకు శుభవార్త. 300 కోట్లతో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు తుది దశకు చేరుకున్నాయి. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగనుందని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఒక లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో జి2 అంతస్తుల భవనంగా ఆసుపత్రి నిర్మాణం పూర్తయింది. 200 పడకల సామర్థ్యంతో అత్యవసర సేవలు, 24 విభాగాల్లో ఓపి సేవలు అందుబాటులోకి రానున్నాయి. పారిశ్రామిక ప్రాంత కాలుష్యం కారణంగా వచ్చే వ్యాధుల చికిత్స కోసం ప్రత్యేక వైద్య విభాగాలు, అత్యాధునిక శస్త్రచికిత్స సదుపాయాలు అందుబాటులో ఉంటాయి. కార్డియాక్, న్యూరో, డయాలసిస్, గైనకాలజీ వార్డులతో పాటు మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ, పథాలజీ ల్యాబ్‌లు, బ్లడ్ బ్యాంక్, క్యాత్ ల్యాబ్ సదుపాయాలు ఏర్పాటు చేశారు .TSMSIDC ఆధ్వర్యంలో, వైద్య విధాన పరిషత్ పర్యవేక్షణలో ఆసుపత్రి నిర్వహణ జరగనుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్,.ఆస్పత్రి సూపరిండెండెంట్ చంద్రశేఖర్, TSMSIDC డి ఈ రవీందర్ రెడ్డి, ఆస్పత్రి అభివృద్ధి సంఘం సభ్యులు కంకర సీనయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను సన్మానించిన నాయకులు



ముధోల్, 29ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని కమిటీని ఇటీ వలే ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీం తో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతన ప్రెస్ క్లబ్ అధ్య క్షులు షఫీ ఉల్లా ఖాన్, ప్రధాన కార్య దర్శి పీసర శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షులు కలేకర్ పోతాజీలనుశాలువాతో ఘనంగా సన్మానించి మిఠాయిలను తినిపించారు. ఈ సందర్భంగా నా యకులు మాట్లాడుతూ ప్రభుత్వా నికి,ప్రజలకు వారధిగా జర్నలిస్టు నిలుస్తారన్నారు. అనంతరం నూత నంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీపీ ఎజాజుద్దీన్ , మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, గౌతమ్, మైసాజీ ,సా యినాథ్ ,సమీతో పాటు తదితరులు ఉన్నారు

# నేడు అఖిలపక్ష సమావేశం

జన్నారం మండల ప్రతినిధి ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక )



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అన్ని పార్టీల నాయకులతో నేడు సమావేశం నిర్వహించనున్నామని ఎంపీడీవో ఉమర్ షరీఫ్ తెలిపారు. శుక్రవారం జన్నారంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జన్నారం మండలంలోని 29 గ్రామపంచాయతీ కార్యాలయాల బోర్డుల్లో ఓటర్ల జాబితాలను ప్రదర్శించామని అన్నారు. దీనిపై సలహాలు, సూచనలు తీసుకునేందుకు శనివారం ఉదయం 10 గంటలకు జన్నారం ఎంపీడీవో కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశామన్నారు. అన్ని పార్టీల నాయకులు సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

# పటాన్చెరు ప్రజలకు, కార్మికులకు శుభవార్త సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభానికి సర్వం సిద్ధం

తెలంగాణ పత్రిక ఆగస్ట్ 29 పటాన్చెరు నియోజకవర్గం

దశాబ్దాల కాలంగా కాలుష్యంతో సహజీవనం చేసి అంతు చిక్కని వ్యాధులు, అనారోగ్యాలతో ఇటు ఆర్థికంగా అటు ఆరోగ్యపరమైన సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రజలకు, కార్మికులకు సాంత్వన చేకూరుస్తూ 300 కోట్ల రూపాయలతో పటాన్చెరు పట్టణంలో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని.. అతి త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించేందుకు సన్నహాలు చేస్తున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం ఆస్పత్రి అధికారులతో కలిసి నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు. అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఆసియాలోనే అతి పెద్ద పారిశ్రామికవాడగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ పరిశ్రమంలో పనిచేస్తున్న కార్మికులకు ఆధునిక వసతులతో.. అత్యాధునిక వైద్య చికిత్సలతో.. లక్ష చదరపు అడుగుల్లో.. జి ప్లస్ టు అంతస్తుల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించడం జరిగిందని తెలిపారు. హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు. గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆసుపత్రిని ప్రారంభించేందుకు సలహాలు




చేస్తున్నామని తెలిపారు.
తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (TSMSIDC) ఆధ్వర్యంలో నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు.
తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ నియంత్రణలో 200 పడకలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వహణ కొనసాగుతుందని తెలిపారు.
జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆసుపత్రి నిర్వహణ కోసం ప్రత్యేకంగా నిధిని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. పారిశ్రామిక ప్రాంతంలో వెలువడే కాలుష్యం మూలంగా వచ్చే వ్యాధులను గుర్తించి అందుకు అవసరమైన వైద్య విభాగాలను, నిపుణులైన వైద్యులు ఆస్పత్రిలో అందుబాటులో ఉంటారని తెలిపారు. దీంతోపాటు ప్రధానంగా పారిశ్రామికవాడల్లో జరిగే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని అందుకు అవసరమైన అత్యాధునిక శస్త్ర చికిత్స విభాగాలు సైతం ఇందులో ఏర్పాటు కానున్నాయని పేర్కొన్నారు. ఆస్పత్రి నిర్మాణ వివరాలు..గ్రౌండ్ ఫ్లోర్ తో కలిపి మూడు అంతస్తుల్లో ఒక లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంతో



ఆసుపత్రి నిర్మాణం జరిగిందని తెలిపారు.
ఆస్పత్రిలో అందుబాటులో ఉండే వైద్యుల సేవలు..జనరల్ సర్జరీ జనరల్ మెడిసిన్ ఆర్థోపెడిక్ కార్డియాలజీజి ప్లాస్టిక్ సర్జరీ సిటీ సర్జరీ డెర్మటాలజీజి పల్మనాలజీజి నెఫ్రాలజీజి యూరాలజీజి పీడియాట్రిక్‌జి
అందుబాటులో ఉండే వార్డులు ఎన్ ఐ సి యు వార్డ్ డయాలసిస్ వర్డ్ కార్డియాక్ వార్డ్ ఎం ఐ సి యు వార్డ్ న్యూరో వార్డ్
కార్డియాక్ ఐసియు వార్డ్ ఎన్ఎస్ఐసీయూ వార్డ్ గైనకాలజీ వార్డు సర్జరీ వార్డ్ జనరల్ మెడిసిన్ వార్డు ల్యాబ్ సేవలు వివరాలు మైక్రో బయాలజీ ల్యాబ్ బయో కెమిస్ట్రీ ల్యాబ్ పథాలజీ ల్యాబ్ బ్లడ్ బ్యాంక్ క్యాత్ ల్యాబ్ ఆస్పత్రి నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్,.ఆస్పత్రి సూపరిండెండెంట్ చంద్రశేఖర్, TSMSIDC డి ఈ రవీందర్ రెడ్డి, ఆస్పత్రి అభివృద్ధి సంఘం సభ్యులు కంకర సీనయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క అధికారి విధులను పకడ్బందీగా నిర్వహించాలి

-ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
-సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 29 ( తెలంగాణ పత్రిక )

సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే ప్రతి ఒక్క అధికారి, ప్రభుత్వ సిబ్బంది తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా



ఉంచుకోవాలని, కార్యాలయాల్లో ప్రతి ఫైల్ పకడ్బందీగా రికార్డు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. కార్యాలయంలో నిరుపయోగంగా (పాడైన) ఉన్న పాత స్కానర్ ,ప్రింటర్ మొదలైన సామాగ్రి తొలగించాలని కలెక్టర్ సూచించారు.



ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఎక్కువ సమయం ఎదురు చూసేలా చూడవద్దని, వారి దరఖాస్తులను మానవతా దృక్పథంతో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్యాక్స్ కేంద్రాల ద్వారా రైతులకు యూరియా సరఫరాకు చర్యలు

- యూరియా పంపిణీలో చిన్న అవకతవకలు జరిగినా స్పాట్ లో సస్పెండ్
- కూసుమంచి క్యాంపు కార్యాలయంలో యూరియా సరఫరాపై సమీక్షించిన మంత్రి పొంగులేటి

(తెలంగాణ పత్రిక ఆగస్టు 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

పాలేరు నియోజకవర్గం పరిధిలో ఇక నుంచి ప్యాక్స్ కేంద్రాల ద్వారా మాత్రమే రైతులకు యూరియా సరఫరా జరగాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి యూరియా సరఫరాపై శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ఏప్రిల్ నెల నుంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన స్థాయిలో యూరియా సరఫరా చేయని కారణంగా కొంత యూరియా కొరత మన రాష్ట్రంలో ఉందని అన్నారు. రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్. ఉత్పత్తి సాంకేతిక సమస్యల వల్ల నిలిచిపోయిందని అన్నారు. ఖమ్మం జిల్లాకు రాబోయే 7 రోజులలో 1600 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ వస్తుందని అన్నారు.



పాలేరు నియోజకవర్గ పరిధిలో ప్యాక్స్ సోసైటిల ద్వారా మాత్రమే రైతులకు యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. యూరియా అక్రమ రవాణాను అరికట్టాలని అన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా క్రమ పద్ధతిలో రైతులకు యూరియా పంపిణీ చేసేందుకు కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. యూరియా పంపిణీలో ఎటువంటి తప్పులు జరగరాదని అన్నారు. గత సంవత్సరం కంటే ఎక్కువ యూరియా అమ్మినట్లు రిపోర్టు ఉన్నప్పటికీ క్షేత్ర స్థాయిలో సమస్య ఉండటం ఆశ్చర్యకరంగా ఉందని అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా యూరియా అమ్మకం యూనిట్లను పెంచాలని, సహకార శాఖ, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ సిబ్బందిని డిప్యూటేషన్ లో తీసుకోవాలని, పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని, రైతులకు నేరుగా యూరియా అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఇక నుంచి ప్రైవేటు రంగానికి యూరియా బ్యాగ్ ఇచ్చే ఆస్కారం లేదని, వ్యవసాయ సహకార సంఘాల నుంచి అదనపు సబ్ సెంటర్లు ఏర్పాటు చేసి యూరియా పంపిణీ చేయాలని, సెప్టెంబర్ సీజన్ ముగిసే వరకు యూరియా అమ్మకాలకు అనుమతిస్తూ టెంపరరీ లైసెన్సులు జారీ చేయాలని అన్నారు. యూరియా పంపిణీలో ఎవరైనా చిన్న అవకతవకలకు పాల్పడిన స్పాట్ లో సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ కు మంత్రి స్పష్టం చేశారు. ప్రతి సబ్ సెంటర్ వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. యూరియా పంపిణీ పర్యవేక్షణకు రెవెన్యూ డివిజన్ అధికారినీ నియమించాలని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపేట్ డ్రీమ్ వ్యాలీ రోడ్ లో డ్రైనేజీ సమస్యలు – ప్రజల ఆగ్రహం

మురుగు నీటిలోనే ప్రజల ప్రయాణం”
డెంగ్యూ, మలేరియా భయాందోళనలు –
దుర్వాసనతో ప్రజల జీవనం దుర్భరం
అధికారుల వైఖరిపై స్థానికుల మండిపాటు
– తక్షణ చర్యలుకోరిన ప్రజలు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 29:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మల్లంపేట్ డ్రీమ్ వ్యాలీ రోడ్ పరిసరాల్లో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అధ్వానంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితేనే కాకుండా, ఎండాకాలంలో కూడా డ్రైనేజీ లీకేజీలతో వీధులు చెరువుల్లా మారిపోతున్నాయి. వర్షపు నీరు, డ్రైనేజీ



కలిసిపోవడంతో రోడ్డు మొత్తం మురుగునీటితో నిండిపోతుంది. వాహనాలు నడపడం కష్టమై, ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు నెలకొంటున్నాయి. మురుగు నీటితో దుర్వాసన వ్యాపించి, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల బారిన పడే భయం ప్రజల్లో వ్యక్తమవుతుంది. పాదచారులు ఇబ్బందులు పడుతూ, పిల్లలు, వృద్ధులు సురక్షితంగా వెళ్లలేని స్థితి ఏర్పడింది.

**డ్రైనేజీ సమస్యపై ప్రజల ఆవేదన:**

“ప్రతి సారి మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నాం. కానీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం లేదు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మేము ప్రతిరోజూ మురుగు నీటిలో నడవాల్సి వస్తోంది” అని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి డ్రైనేజీ లైన్లు శాశ్వతంగా మరమ్మతులు చేయాలని, రోడ్లను బాగు చేసి నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# సంగారెడ్డి జిల్లాలో గ్రామ పంచాయతీలు నిర్వహణపై సమీక్ష సమావేశం

సంగారెడ్డి ఆగష్టు 29 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లాలో నిర్వహించబోయే గ్రామ పంచాయతీల సాధారణ ఎన్నికల సందర్భములో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు .ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ – గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతి ఓటు విలువైనదని పేర్కొంటూ , ఓటరు జాబితాలు సక్రమంగా సిద్ధం కావడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ఓటరు జాబితాలపై వచ్చిన ప్రతి అభ్యంతరాన్ని నిష్పాక్షికంగా పరిశీలించి, తక్షణమే పరిష్కరించుటకు చర్యలు తీసుకొనబడతాయని పేర్కొన్నారు . గ్రామ పంచాయతీల రెండవ విడత



ఎన్నికలు విజయవంతంగా, శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించుటకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుతంగా జరిగే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకరించాలని అన్నారు .ముఖ్యంగా Polling Stations ,Draft List Publication, అలాగే Gram Panchayats Draft Photo Electoral Rolls , Ward-wise Electoral Lists% అంశాలపై సమగ్రంగా చర్చించారు . ఒక కుటుంబంలోని అన్ని ఓట్లు ఒకే వార్డులో పొందుపరచే విధముగా సూచనలు జారీ చేశారు . ప్రచురితమైన ఓటరు జాబితాలలో ఎటువంటి లోపాలు, పొరపాట్లు, అభ్యంతరాలు ఉన్నచో సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు తేది 28.08.2025 నుండి 30.08.2025 వరకు తెలియజేయవలసినదిగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.మండల స్థాయిలో సమస్య పరిష్కారం కానిచో జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం, సంగారెడ్డి గారికి అప్పీలు చేయవచ్చును.ఆ అప్పీలు 31.08.2025 న విచారణకు తీసుకొని తుది నిర్ణయం ప్రకటించబడిందని తెలిపారు . ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పాషా. బి .ఆర్. ఎస్. తారా సింగ్ . బిజెపి. మాణిక్ రావు . సిపిఎం. అడివయ్యా . సిపిఐ. కృష్ణ. ఎంఐఎం. యాకూబ్ అలీ . టిడిపి. బదయ్య. బీఎస్పీ. డేవిడ్ పాల్గొన్నారు.

# భక్తిభావంతో ప్రథమ పూజలు అందుకున్న గాంధీనగర్ గణేష్ ఉత్సవ కమిటీ వినాయకుడు



(తెలంగాణ పత్రిక ఆగష్టు 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

గాంధీనగర్ సైదులు కరాటే స్కూల్ వారి సౌజన్యంతో గాంధీనగర్ గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో 16 అడుగుల విగ్రహాన్ని నిల్పోపెట్టారు . విఘ్నేశ్వరుడు భాద్రపద శుద్ధ చవితి రోజున ప్రథమ పూజలు అందుకున్నారు . అన్ని విఘ్నాలు తొలగిపోయి ఆ విఘ్నేశ్వరుడు ప్రజలందరికీ సుఖ సంతోషాలు , శాంతి సౌభాగ్యాలు ప్రసాదించాలని కోరారు . భక్తిభావం చాటుకున్నారు . ఈ కార్యక్రమంలో విగ్రహదాతలు కొయ్యడ ఓంకార్ గౌడ్ – చరిత్ర , బట్టు బాబు – కళావతి , 33వ డివిజన్ కార్పొరేటర్ తోట వీరభద్రం – ఉమారాణి , గోపతి సైదులు – సఫియా , కుమారులు విగ్నేష్ , గణేష్ తదితరులు పాల్గొన్నారు .

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం







– అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

– తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

(తెలంగాణ పత్రిక ఆగష్టు 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

కూసుమంచి : పేదల సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వ పాలన సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పర్యటించి పలు రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించి, పిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూస్, రెండు జతల సాక్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... గతంలో ఉన్న బీటీ రోడ్డు గత సంవత్సరం వచ్చిన వరదలో కొట్టుకొని పోయిందని, కోటి 22 లక్షలతో పాలేరు పిడబ్ల్యుడి రోడ్డు నుంచి హట్యాతండా వరకు బీటీ రోడ్డు మరమ్మతుల పునరుద్ధరణకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గతంలో వరదలకు దెబ్బతిన్న కాలువలు, రోడ్ల మరమ్మత్తు పనులు, అంతర్గత సీసీ రోడ్లు, పశు వైద్యశాల, త్రాగునీటి సరఫరా పనులు, లింక్ కెనాల్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. టెండర్ ప్రక్రియ త్వరగా ముగించి అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. మల్లాయిగూడెం నుంచి భగత్ వీడు వరకు రూ. 3 కోట్ల 30 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, గతంలో రూ. 45 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని, త్రాగునీటి సమస్యలు పరిష్కరించామని తెలిపారు. లింగారంతండాలో రూ. 20 లక్షల రూపాయలతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసిన తర్వాత లింగారాం తండా, గన్యా తండా వేరు వేరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ భవనానికి ప్రహరీ గోడ, అంగన్వాడీ భవనం త్వరలో మంజూరు చేస్తామని అన్నారు. జీళ్ల చెరువు గ్రామంలో రూ. 2 కోట్ల 25 లక్షలతో నిర్మించనున్న ఆర్ అండ్ బి రోడ్డు నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ వరకు ఉన్న ఘాట్ రోడ్డు, రూ. 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. జీళ్ల చెరువు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం డబుల్ లైన్ రోడ్డు, సైడ్ డ్రైనేజీతో అద్భుతంగా తీర్చిదిద్దే దిశగా డిజైన్ చేశామని, ఈ రోడ్డు త్వరగా పూర్తి చేసి ఆలయానికి వచ్చే భక్తులకు ఉపయోగంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత ప్రజల దీవెనలతో పేదల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, 7 లక్షల రేషన్ కార్డులు జారీ, రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ నిధుల జమ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు అందించామని, క్వింటా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు. పేదల సొంతింటి నిర్మాణాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 3500 పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, 4 విడతల్లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు విడుదల చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజులలో అర్హులైన పేదలందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. సంక్షేమ హాస్టల్స్ లో చదివే పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ చార్జెస్ పెంచడం జరిగిందని అన్నారు. అనంతరం కూసుమంచి మండలం జీళ్లచెరువు ఎం.పి.పి.ఎస్. పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో షూస్, రెండు జతల సాక్స్ లను మంత్రి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, డిప్యూటీ సిఈఓ నాగపద్మజ, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిప్పిడ్ లో అంతర్జాతీయ క్రీడాదినోత్సవం

-భారత హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు :గణేష్ శ్రేగర్

-పాల్గొన్న డాక్టర్ కీర్తనా యాదవ్,డాక్టర్ మీనాక్షి పద్మనాభన్,



సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్టు29తెలంగాణ పత్రిక :



భారత ఒలింపిక్స్లో స్వర్ణ పతకాలు సాధించి,భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటిన హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్చంద్ జయంతి పురస్కరించుకుని నిప్పిడ్ లో అంతర్జాతీయ క్రీడాదినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారి చారిటబుల్ ట్రస్ట్,ఉమెన్ డాక్టర్స్ క్రికెట్ లీగ్ వ్యవస్థాపకురాలు,ఉస్మానియా విశ్వ విద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కీర్తనా యాదవ్,డాక్టర్ మీనాక్షి పద్మనాభన్, నిప్పిడ్ డిప్యూటీ డైరెక్టర్ (ఇన్చార్జ్) గణేష్ శ్రేగర్,డాక్టర్ సునీతా దేవి,జి.శ్రీనివాసులు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ టి.ముగేష్, హాజరయ్యారు.ఈ సందర్భంగా నిప్పిడ్ తన ఉద్యోగుల కోసం ఇండోర్,అవుట్డోర్ క్రీడా ప్రారంభోత్సవ లో మాట్లాడుతూ క్రీడలనే తమ జీవితంగా మార్చుకుని,జాతీయ, అంతర్జాతీయ వేదికలపై భారత విజయ పతాకను ఎగురవేసేందుకు శ్రమిస్తున్న క్రీడాకారులకు, కోచ్ లకు,అందరికీ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలుతెలియజేశారు. అనంతరం క్రీడాకారులు తో కలిసి బెలూన్ ను గాలి వదిలి, రోప్,షటిల్ ఆడి అందర్నీ ఉత్తేజపరిచారు..ఈ సందర్భంగా నిప్పిడ్ విద్యార్థి,శిక్షణార్థుల కోసం స్పోర్ట్స్ క్విజ్ లోవిద్యార్థులు తమతక్త, క్రీడా,స్ఫూర్తిని ప్రదర్శిస్తూ,ఎంతో ఉత్సాహంగా క్రీడా కార్యక్రమాల్లో పాల్గొన్నారు..

# గుండంపల్లి లో గులాబీ పార్టీ కి గుడ్ బాయ్

-సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లో చేరిక

-బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ ఇంచార్జిల ఆధ్వర్యంలో

-పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఆగష్టు 29. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):–

మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల పరిధిలోని, గుండంపల్లి లో బిఆర్ఎస్ పార్టీ కి స్థానిక ఎన్నికల ముందు కోలుకోలేని బిగ్ షాక్. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జి ల ఆధ్వర్యంలో, నేడు గులాబీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ చేరిక. వీరికి మంత్రి సీతక్క కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించి శు భాకాంక్షలు తెలిపారు. పార్టీలో చేరిన వారు గట్టి బాబు ( నర్సయ్య ) మాజీ సర్పంచ్ తిమ్మాపూర్, గుండంపల్లి వార్డు మెంబర్ దానం నారాయణ, సీనియర్ కార్యకర్తలు రమేష్, జాటోత్ తేజ, భూక్య నాగులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాగానే నిస్వార్థంగా, ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను అందించిన ఘనత రేవంత్ సర్కార్ ది మాత్రమే. ఒక ప్రణాళిక ఏర్పాటు చేసుకొని మహిళలకు మొదటి ప్రాధాన్యత కల్పించి, వారి భవిష్యత్ కార్యాచరణ కోసం మహిళా సంఘాలను బలోపేతం చేశారు. వడ్డీ లేని రుణాలు ఇచ్చారు. వ్యవసాయ రంగంకు దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్న వడ్ల కు 500 బోనస్ వరి మద్దతు ధర, నిరుపేదలకు కొత్త రేషన్ కార్డులు, అర్హులు అందరికీ సన్న బియ్యం అందజేత. ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు, ఎన్నడూ లేనివిధంగా కొత్తగూడ లో దూసుకుపోతున్న పలు అభివృద్ధి పనులు. కెసిఆర్ ఇవ్వలేనిది ప్రతి గ్రామానికి ఆనాడైనా, ఈనాడైనా నిరుపేదలకు గూడు కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ, గ్రామాన ఇందిరమ్మ ఇల్లు మంజూరి సంగతి విదితమే. వ్యవసాయ రంగంతో పాటు నిరుపేద గృహాల వెలుగులను నింపుతున్న ప్రజా ప్రభుత్వం ఉచిత విద్యుత్ ను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ది మాత్రమే. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరుగుతుందని వారు అన్నారు. ములుగు నియోజక వర్గానికి సీతక్క ఎమ్మెల్యేగా, రాష్ట్ర కేబినెట్ మంత్రి గా ఉంటూ.. ప్రాంత అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి నిస్వార్థంగా సేవలను అందిస్తున్న మంత్రి సీతక్క ఉండడం మన అదృష్టం అందుకే కాంగ్రెస్ పార్టీలో సగర్వంగా చేరుతున్నామని గుండంపల్లి మాజీ సర్పంచ్ గట్టి బాబు (నర్సయ్య) అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి









డాక్టర్ అనసూయ సీతక్క, కాంగ్రెస్ పార్టీ ములుగు (అసెంబ్లీ ) జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పటేల్, రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి, జిల్లా సీనియర్ నాయకులు వీరనేని వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్ సింగ్ (గుండంపల్లి క్లస్టర్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, వల్లపు రంజిత్, వద్ది సోమయ్య, లక్కాకుల రాజు, గట్టి రమేష్, తోట మాధవ్, బానోతు బాలు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులకు ప్రతిభ పురస్కారాలు

-పతకాలు సాధించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్

(తెలంగాణ పత్రిక ఆగష్టు 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం– 2024 మరియు నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీసు సేవా పతకాలలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అందించిన అత్యుత్తమ సేవలకు గాను ఉత్తమ సేవ పతకం పొందిన వారిలో ఎం. అబ్దుల్ రహీమాన్ (ACP wyra) పి.సత్యనారాయణ (ఎస్సై IT Core) వున్నారు. అదేవిధంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మరో నలుగురు పోలీసు అధికారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సేవా పతకాలు దక్కాయి.. సేవాపతకం పొందిన వారిలో బి.వెంకటరమణారావు (ఏఎస్సై), జె.వెంకటేశ్వర్లు (ఏఎస్సై), ఎన్.వెంకట రెడ్డి (ఏఎస్సై), మహోన్నత సేవ పతకంలో సాధించిన Sk.సయ్యద్ హుస్సేన్ (హెడ్ కానిస్టేబుల్)వున్నారు.ఈ నేపథ్యంలో శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా అందజేసి అభినందించారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక



## పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎసిపి



దేవరుప్పుల, ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల పోలీస్ స్టేషన్ ను శుక్రవారం వర్ధన్నపేట ఏసిపి అంబటి నరసయ్య సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో కేసులకు సంబంధించిన తనిఖీ చేశారు. కేసుల పురోగతిపై ఆయన సిబ్బందితో సమీక్షించారు. విలేజి బుక్కులను పరిశీలించారు. వినాయక మండపాల పర్మిషన్లపై ఆరా తీశారు. మండల కేంద్రంలోని ప్రధాన సముదాయాల వద్ద, చౌరస్తా వద్ద సీసీ కెమెరాలు అమర్చగా వాటిని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో పాలకుర్తి సిఐ వంగాలి జానకి రామ్ రెడ్డి, ఎస్సై సృజన్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## హామీ ఇచ్చి.. అండగా నిలిచిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక):

పటాన్చెరు అగర్వాల్ రబ్బర్స్ పరిశ్రమలో విధి నిర్వాహణలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుడు సురేష్ సింగ్ యాదవ్ (34) కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అండగా నిలిచారు. బీహార్ రాష్ట్రానికి చెందిన సురేష్ యాదవ్ గత నెల రోజుల క్రితం పరిశ్రమలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తూ దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయాడు. మృతుడి కుటుంబానికి న్యాయం జరగాలని కోరుతూ బంధువులు, స్థానిక కార్మికులు ఎమ్మెల్యేను ఆశ్రయించగా వెంటనే స్పందించిన ఆయన పరిశ్రమ యాజమాన్యంతో చర్చలు జరిపి 65 లక్షల రూపాయల నష్టపరిహారం అందించేలా ఒప్పించారు. ఆ ఒప్పందానికి అనుగుణంగా గురువారం సాయంత్రం పటాన్చెరు క్యాంపు కార్యాలయంలో పరిశ్రమ ప్రతినిధులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, సంక్షేమ సంఘాల సమక్షంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా మృతుడి కుటుంబ సభ్యులకు 60 లక్షల రూపాయల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిశ్రమలు తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలను పాటించాలని, కార్మికుల భద్రతను మొదటి ప్రాధాన్యతగా భావించాలని సూచించారు. సేఫ్ టీ నిబంధనలను నిర్లక్ష్యం చేయడం వల్ల కార్మికులు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన, ఇకపై పరిశ్రమల యాజమాన్యాలు ఇలాంటి నిర్లక్ష్యం చేయరాదని హెచ్చరించారు. మృతుడి భార్యతో పాటు పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు నష్టపరిహారాన్ని వారి పేర్లపై ఫిక్స్డ్ డిపాజిట్ల రూపంలో జమ చేస్తామని తెలిపారు. కుటుంబ సభ్యులు ఈ సందర్భంలో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## వరంగల్ దేశాయిపేటకు కలెక్టర్ డాక్టర్ సత్య శారద, పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ విచ్చేశారు.

( తెలంగాణ పత్రిక ఆగస్టు 29 హనుమకొండ రిపోర్టర్ )



వరంగల్ నగరంలోని దేశాయి పేటలోని చిన్న వడ్డేపల్లి చెరువును వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డీసీపీలు రాయల ప్రభాకర్, షేక్ సలీమా, వరంగల్ సబ్ డివిజన్ ఎస్పి శుభం ప్రకాష్ తో కలిసి సందర్శించారు..ఈ సందర్శనలో భాగంగా రానున్న గణేష్ నిమజ్జనం కోసం చెరువు వద్ద జరగనున్న ఏర్పాట్లను వారు పర్యవేక్షించారు..

## నేరేడుచర్లలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడాకారుల సన్మానం

నేరేడుచర్ల, ఆగస్టు 29 : తెలంగాణ పత్రిక



లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్చంద్ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించిన ఇటీవల సీఎం కప్ సాధించిన,సౌత్ జోన్ మరియు రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలో పాల్గొన్న క్రీడాకారులు రాపోలు అభిషేక్, మాచర్ల వివేక్, నన్నెపంగా సాయి ,మల్లికంటి తేజస్వి రాష్ట్రస్థాయి చెస్ క్రీడాకారిణి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్ అధ్యక్షత నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో కూడా ప్రతిభ కనబరచాలని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి దేశ ప్రతిష్టను మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, పీఎం జె ఎఫ్ కట్ట. శ్రీనివాస్ రెడ్డి,, జడ్పీహెచ్ఎస్ పెంచికల్ దిన్న ప్రధానోపాధ్యాయులు %బా%. శ్రీనివాసరావు, క్లబ్ కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, సభ్యులు మూలగండ్ల వెంకటరెడ్డి, బాల వెంకటేశ్వర్లు, శావయ్య ,పిడి లు యాదగిరి, ఏసు పాదం, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

-ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కాకుండా పక్కదారి పడుతున్న ఇసుక

-కాంగ్రెస్ నాయకుల చొరవతో ఐదు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఆగస్టు 29)

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు వినియోగించాల్సిన ఇసుకను అక్రమంగా జమ్మికుంట మండలం కల్లుపల్లె గ్రామం నుండి మానేరు వాగు ఇసుకను హుజురాబాద్ నియోజకవర్గం లోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇసుక లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు వినియోగించాల్సిన ఇసుక అక్రమ మార్గంలో కమలాపూర్ మండలం మీదుగా అతి భారీ ధరలకు హనుమకొండ పట్టణ ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తుండగా కమలాపూర్ మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమకొండకు తరలిస్తున్నటువంటి ఐదు ఇసుక ట్రాక్టర్లను కమలాపూర్ వద్ద పట్టుకోగా మరొక ట్రాక్టర్ డ్రైవర్ అతివేగంతో తప్పించుకుని హన్మకొండ వైపు వెళ్లారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తెలిపారు. ఒకవైపు కలెక్టర్ ప్రభుత్వ అధికారులు మంత్రులు ఇందిరమ్మ ఇళ్లను వేగంగా నిర్మాణం చేపట్టాలని చెబుతుంటే మరోవైపు ఇసుక, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇవ్వకుండా అధిక ధరలకు హనుమకొండకు తరలిస్తుంటే నిర్మాణాలు కుంటుపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా స్థానికంగా ఉన్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుకను కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు సహకరించాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కోరారు పోలీస్ డిపార్ట్మెంట్ నిర్లక్ష్య మూలంగానే కమలాపూర్ మండలంలో ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక అందక అందకపోగా హనుమకొండ వరంగల్ వంటి నగరాలకు అధిక మొత్తంలో అధిక ధరకు అమ్మేందుకు ఆస్కారం కలుగుతుందని పోలీస్ డిపార్ట్మెంట్ అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను అడ్డుకొని కేసులు నమోదు చేసినట్లయితే స్థానిక ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వ%శీ% నిర్ణయించిన ధరలకే ఇసుక దొరికేది అని తద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంవేగవంతం అయ్యేదని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు అయితే ఈ విషయమై ఇసుక ట్రాక్టర్ల ఓనర్లను మరియు డ్రైవర్లను ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఇసుక సరఫరా చేయాలని కోరగా ట్రాక్టర్ల యజమానులు నిరాకరించి ఒక్కో ట్రాక్టర్ కు నెలకు ఐదు వేల రూపాయలు అధికారులకు ఇస్తున్నామని అందువల్ల తక్కువ ధరకు సరఫరా చేయలేమని తెగేసి చెప్తున్నారు దీనితో స్థానిక ప్రజలు రోడ్లపైకి వచ్చి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోగా ట్రాక్టర్ల యజమానులు కర్రలతో కొట్టడానికి వస్తు ఇంకా





ట్రాక్టర్లను అడ్డుకున్న ప్రజలపైకి ఎక్కించే ప్రయత్నం చేస్తున్నారు స్థానిక ప్రజలు పట్టుకున్న ట్రాక్టర్లను కూడా పోలీసులు వచ్చిన తర్వాత వదిలివేసిన సంఘటన శుక్రవారం రోజున కమలాపూర్ మండలంలో జరిగింది ట్రాక్టర్ తప్పించుకున్న తర్వాత ట్రాక్టర్ యజమాని స్థానిక ప్రజలను చంపుతానని బెదిరిస్తున్న సాక్షాలు కూడా ఉన్నాయి ఇంత జరుగుతున్న పరిస్థితిని చూసి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇసుక దొరకక లబోదిబోమని మొత్తుకుంటున్నారు దీనిపై స్థానిక పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు అని కమలాపూర్ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# జాతీయ క్రీడా దినోత్సవం ధ్యానచంద్ జయంతి ఉత్సవాలు

-తెలుగు భాషా దినోత్సవం, లేఖ రచన పోటీలు నిర్వహణ

కోదాడ : ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక)

కోదాడ పట్టణం పిఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కోదాడ మండల విద్యాధికారి పాఠశాల గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ పాల్గొని హాకీ క్రీడాకారుడు ధ్యానచంద్ చిత్రపటానికి పూలమాలవేసి మాట్లాడుతూ. హాకీ క్రీడాకారుడు ధ్యానచంద్ క్రీడా స్ఫూర్తిని తీసుకొని విద్యార్థులు రాణించాలని, శారీరక , మానసిక దృఢత్వానికి క్రీడలు ఉపయోగపడతాయని పాఠశాలలో క్రీడా స్ఫూర్తితో శిక్షణ పొంది జాతీయ, అంతర్జాతీయ



స్థాయి పోటీలలో పథకాలు సాధించాలని కోరారు. విద్యార్థులకు వాలీబాల్ కబడ్డీ క్రీడా పోటీలు నిర్వహించారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు ఏర్పాటుచేసిన అవ్వ తాతలకు ఉత్తరం రాద్దాం రండి అనే అంశంపై లేఖ రచన పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు తెలుగులో స్పష్టంగా చదవడం రాయడం పూర్తిస్థాయిలో సాధన చేయాలని



కథలు, వ్యాసరచన, డిబే టింగ్ లో తెలుగు భాష పై పట్టు సాధించాలని అభిప్రాయపడినారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు పి. హేమలత, పిడి యమ్. నరసయ్య, తెలుగు భాష ఉపాధ్యాయులు ఎం .వీర బ్రహ్మాచారి ఎం. చిన్నప్ప యం.జానకిరామ్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించండి

- సింగరేణి ఏరియా జిఎం సాలెం రాజుకు వినతిపత్రం అందజేసిన

-తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి,కాపు కృష్ణ

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక )

కొత్తగూడెం జిల్లా, సింగరేణి :-తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ ఆధ్వర్యంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మెమోరాండం కొత్తగూడెం ఏరియా జిఎం శాలెం రాజు కి ఇవ్వడం జరిగింది మెమరండంలో పొందపరిసిన అంశాలు 1) వాస్తవ లాభాలను ప్రకటించి లాభాలపై 35% వాటా ప్రకటించాలి 2) కార్మికులకు ఆదాయ పన్ను రద్దు చేయాలి. పేర్బ్ మీద పన్ను యజమాన్యమే చెల్లించాలి. 3) అనారోగ్య సమస్యలతో మెడికల్ బోర్డు కు వెళ్లే కార్మికులందరికీ అన్ఫిట్ చేయాలి 4) జూలై నెలలో ఫిట్ ఫర్ సేమ్ జాబ్ ఉత్తర్వులు ఇచ్చిన 50



మందికి తిరిగి మెడికల్ పిలిచి వారంద ని అన్ఫిట్ చేయాలి 5) వేలంపాటతో సంబంధం లేకుండా సింగరేణి నూతన బొగ్గు గనులను కేటాయించాలి 6) సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన 43 వేల కోట్ల రూపాయల బకాయిలను సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు మంత్రులు ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నాం. 7) మెడికల్, ట్రైనింగ్ అయిన డిపెండెంట్ లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలి. అంశాలపై కాపుకృష్ణ మాట్లాడుతూ ఈ మెమొరండను ,చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్,కి



పంపి వెంటనే సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని జిఎం గారిని కోరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య,సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ మాదాసు ఈశ్వరరావు, గిన్నారపు ఎంటెక్ మహేందర్, బ్రాంచ్ సెక్రటరీలు మారపాక తిరుపతి, కొమరవెల్లి అశోక్, ఫిట్ సెక్రెటరీ నమిల్ల వెంకటేశ్వర్లు, గాద సుజా శ్రీనివాసరావు, కె శివప్రసాద్, తదితరులు పాల్గొని మెమోరాండం ఇవ్వడం జరిగింది.

## కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు,కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు

-నాచుపల్లిలో ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు 'మోడీ గిఫ్ట్'గా ఉచిత సైకిళ్ల పంపిణీ

కొడిమ్యాల, ఆగస్ట్ 29: తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా 'మోడీ గిఫ్ట్'గా ప్రకటించిన ఈ సైకిళ్లను బీజేపీ మండల అధ్యక్షుడు బండ నర్సింహరెడ్డి, మండల విద్యాధికారి అయిత శ్రీనివాస్ సమక్షంలో విద్యార్థులకు అందజేశారు. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా బాధ్యులు వాసుదేవ రెడ్డి, కౌన్సిల్ మెంబర్ చల్ల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ,"పార్లమెంట్ పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాలలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల్లో ఉత్తీర్ణత శాతం పెంచడానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రోత్సాహకంగా ఈ సైకిళ్లను అందిస్తున్నారు,"అని తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి,తమ భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, గ్రామ యువజన సంఘాల సభ్యులు, బీజేపీ భూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com